




www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

FRIDAY 8 TH AUGUST 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 133 COST : 3\- KHAMMAM, TELANGANA

శుక్రవారం 8 ఆగస్టు 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 133 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## చేనేత కార్మికులకు అండగా ప్రభుత్వం

పీపుల్స్ ప్లాజాలో చేనేత వస్త్రప్రదర్శనను ప్రారంభించిన తుమ్మల



# బీసీ బిల్లును వెంటనే ఆమోదించండి

### 42శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఆర్డినెన్స్
### బిసిలపై చిత్తశుద్దిని నిరూపించుకోండి
### రాష్ట్రపతిని నేరుగా కలసి విన్నవిస్తాం
### బిజెపి, బిఆర్ఎస్‌ల కితాబు అవసరం లేదు
### మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి

న్యూఢిల్లీ,ఆగస్ట్7:

బీసీలపై ప్రేమ ఉంటే బీసీ బిల్లును కేంద్రం వెంటనే ఆమోదించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీలో మీడియాతోమాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్ 42శాతం ఇవ్వాలన్నది తమ కమిట్మెంటని అన్నారు. రిజర్వేషన్ సాధనకోసం తాము చేయాల్సింది చేశామని చెప్పారు. కులగణన, రిజర్వేషన్ల సాధనలో తమ చిత్త శుద్ధిని ఎవరు శంకించలేరన్నారు. రాష్ట్ర ప్రభుత్వంగా అన్ని విధాల ప్రక్రియ పూర్తి చేశామన్న రేవంత్.. ప్రస్తుతం బీసీల రిజర్వేషన్ అంశం కేంద్రం పరిధిలో ఉందన్నారు. కేంద్రం, బీజేపీ కోర్టులో రిజర్వేషన్ల అంశం ఉందన్నారు. వాళ్లకు నిజంగా బీసీలపై ప్రేమ ఉంటే బీసీ బిల్లును ఆమోదించాలన్నారు. కేంద్రంపై ఒత్తిడి పెంచడం కోసంబీసీలకు న్యాయమైనా వాటా కోసమే తమ పోరాటమని సీఎం రేవంత్ చెప్పారు.





### బీసీ రిజర్వేషన్ల కోసం తుదివరకు

# పోరాడుతాం

### కిషన్ రెడ్డి లాంటి వారి కుట్రలు సాగనివ్వం
### మీడియాతో మంత్రి పొన్నం ప్రభాకర్

న్యూఢిల్లీ,ఆగస్ట్7:

బీసీ రిజర్వేషన్ల కోసం తుదివరకు పోరాడతామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. గాంధేయ పద్ధతిలో పోరాడి అనుకున్నది సాధిస్తామన్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి లాంటి వారి కుట్రలను సాగనివ్వమన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో భాజపా చావుతప్పి కన్నులొట్టబోయిన చందంగా.. గెలిచిందని ఎద్దేవా చేశారు. ఉత్తరాదిలో చాలా రాష్ట్రాల్లోబీసీలు ఆ పార్టీని తిరస్కరించారని చెప్పారు. రిజర్వేషన్లు పెంచకుంటే వచ్చే ఎన్నికల్లో భాజపా ఓటమి ఖాయమని పేర్కొన్నారు.




# హైదరాబాద్‌లో వర్ష బీభత్సం

### భారీ వర్షంతో రోడ్లన్నీ జలమయం
### అప్రమత్తంగా ఉండాలని సిఎం రేవంత్ ఆదేశం

హైదరాబాద,ఆగస్ట్7:

హైదరాబాద్ నగరంలో పెనుగాలులతో కుండపోత వర్షం బీభత్సం సృష్టించింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిలింనగర్, గచ్చిబౌలి, కొండాపూర్, మియాపూర్, హిమాయత్‌నగర్, లక్డీకపూల్, నాంపల్లి సహా పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. పంజాగుట్ట, ఎస్ఆర్ నగర్, అమీర్‌పేట్, మాదపూర్, కొండాపూర్, బయోడైవర్సిటీ–, ఐకియా సెంటర్, ఏఎంబీ, ఇనార్బిల్ మాల్, కొండాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గం, హైటెకిసిటీలో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది.. వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వచ్చే 2 రోజులపాటు– రాష్ట్రంలో విస్తారమైన వర్షాలు పడే అవకాశం ఉంది. హైదరాబాద్‌తో పాటు– రాష్ట్రంలో భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. రానున్న రెండు రోజులు వర్షాలు ఉంటాయనే సమాచారం ఉన్నందున కలెక్టర్లు జిల్లాల్లోని



# బీహార్‌లో లక్షల ఓట్ల తొలగింపు

### జాబితా చూపడానికి అభ్యంతరం ఎందుకు
### మరోమారు ఇసి తీరుపై రాహుల్ విమర్శలు

న్యూఢిల్లీ,ఆగస్ట్7:

ఎన్నికల సంఘం తీరుపై మరోసారి కాంగ్రెస్ అగ్ర నేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ విమర్శలు గుప్పించారు. ఢిల్లీలో ఆయన మాట్లాడారు. ఈవీఎంలతో ఎన్నికల నిర్వహణపై అనుమానం కలుగుతుందన్నారు. .



# ట్రంప్ సుంకాల దెబ్బ

### ఏకంగా 3600 పెరిగిన పసిడి ధర



### నకిలీ జిఎస్టీ ఇన్‌వాయిస్‌లతో

# 750 కోట్ల లూటీ

### మూడు రాష్ట్రాల్లో ఇడి సోదాలు



# బీసీ బిల్లును వెంటనే ఆమోదించండి

జంతర్ మంతర్ వేదికగా తమ వాణిని బలంగా వినిపించామన్నారు. జంతర్ మంతర్ ధర్నాపై బీజేపీ, బీఆర్ఎస్ నేతల విమర్శలు విడ్డూరమన్నారు. తమ కమిట్ మెంట్ కు వాళ్ల సర్టిఫికేట్ అవసరం లేదని వ్యాఖ్యానించారు రేవంత్. ప్రజలను అబద్ధపు మాటలు చెప్పి మభ్యపెట్టబోమని... అది తమ నైజం కాదన్నారు. బీసీ లకు రాహుల్ ఇచ్చిన మాటను అమలుచేడమే తమ టార్గెట్ అని తెలిపారు. మోదీ చేతుల్లోనే బీసీ రిజర్వేషన్ నిర్ణయం ఉందన్నారు సీఎం రేవంత్. తమ ఆఖరి పోరాటాన్ని పూర్తిచేశాం.. ఇక బీజేపీ నిర్ణయం తీసుకోవాలన్నారు. రాష్ట్రపతికి రాజకీయాలకు సంబంధం లేదన్నారు రేవంత్. కేంద్రం బిల్లుకు ఆమోదించకపోతే.. స్థానిక సంస్థల ఎన్నికలపై ఎలా వెళ్లాలో ఆలోచిస్తామని చెప్పారు. గ్రామస్థాయి నుంచి ప్రజల అభీష్టం మేరకే పార్టీ నిర్ణయం తీసుకుంటాం మన్నారు. లోకల్ బాడీ ఎన్నికలను సెప్టెంబర్ 30 లోపు నిర్వహించాలని హైకోర్ట్ చెప్పిందన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ బిల్లు కోసం పోరాడుతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. బిల్లును రాష్ట్రపతి ఆమోదించేలా కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నామన్నారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ కోసం సాయంత్రం వరకు వేచి చూస్తాం. రాష్ట్రపతి స్వతంత్రంగా నిర్ణయం తీసుకుంటారని భావిస్తున్నాం. ఆమె సమయం ఇవ్వలేదంటే ప్రధాని ఒత్తిడి చేసినట్టు భావించాల్సి ఉంటుంది. 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ఉన్న మార్గాలన్నింటిని ప్రయత్నించాం. కుదరనప్పుడు ప్రత్యామ్నాయ మార్గాల్లో స్థానిక ఎన్నికలకు వెళ్లాల్సి ఉంటుందన్నారు. బీసీ రిజర్వేషన్ల అమలుకు మా వద్ద 3 మార్గాలు ఉన్నాయి. 50శాతం సీలింగ్‌పై గత ప్రభుత్వం తెచ్చిన చట్టాన్ని పక్కన పెట్టి జీవో ఇవ్వాలి. జీవో ఇస్తే.. ఎవరైనా కోర్టుకు వెళ్తే స్టే వస్తుంది. కాబట్టి జీవో ఇచ్చి ఎన్నికలకు వెళ్లే మొదటి మార్గం సాధ్యం కాదు. ఇప్పుడే స్థానిక ఎన్నికలు పెట్టకుండా ఆపడం రెండో మార్గం. స్థానిక ఎన్నికలు ఆపితే కేంద్రం నుంచి రావాల్సిన నిధులు ఆగుతాయి. కేంద్ర నిధులు రాకుంటే గ్రామాల్లో వ్యవస్థలు కుప్పకూలుతాయి. మూడో మార్గం పార్టీ పరంగా బీసీలకు 42శాతం సీట్లు- ఇవ్వడం. బీసీలకు 42శాతం సీట్లపై ఇతర పార్టీలపైనా ఒత్తిడి తెస్తాం అని సీఎం తెలిపారు. సమయం కూడా తక్కువగా ఉందని అందుకు అనుగుణంగా తమ కార్యాచరణ ఉంటుందని అన్నారు.

# చేనేత కార్మికులకు అండగా ప్రభుత్వం

హైదరాబాద్,ఆగస్ట్7: చేనేత కార్మికుల సంక్షేమం, అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని, అదేవిధంగా జియో ట్యాగింగ్ లో కూడా మనమే ముందున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. చేనేత అనేది కేవలం ఉపాధి మార్గం మాత్రమే కాదు అని, భారతీయ సంస్కృతికి ప్రతీక అని అన్నారు. ఇది తరతరాలుగా వారసత్వంగా అందిన హస్తకళ. ఈ కళను పరిరక్షించడం బాధ్యత మనందరి మీద ఉందన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నకు, వస్త్రానిచ్చే నేతన్నకు ప్రాతినిధ్యం వహించే అవకాశాన్ని కల్పించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ధన్యవాదాలు తెలియజేశారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నెక్లెస్ రోడ్డులోని పీపుల్స్ ప్లాజాలో ఏర్పాటు- చేసిన చేనేత ప్దర్శన కార్యక్రమంలో మంత్రి తుమ్మల పాల్గొన్నారు. కొండా లక్ష్మణ్ బాపుజీ చేనేత పురస్కారానికి ఎంపికైన చేనేత కళాకారులకు ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. తెలంగాణ రాష్ట్రం చేనేత రంగంలో దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపును సంపాదించిందని, గద్వాల, నారాయణపేట, పోచంపల్లి ఇక్కత్, సిద్దిపేట గొల్లభామ, వరంగల్ దర్రిస్, కరీంనగర్ బెడ్‌షీట్లు- వంటి ఉత్పత్తులు అంతర్జాతీయంగా పేరుగాంచాయని పేర్కొన్నారు.చేనేత ఉత్పత్తుల వినియోగాన్ని పెంచేందుకు ప్రభుత్వ శాఖలు టెస్కో ద్వారానే వస్త్రాలను కొనుగోలు చేయాలనే ఆదేశాలు ఇచ్చినట్టు- తెలిపారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ ద్వారా యువతకు నైపుణ్య శిక్షణ అందిస్తూ చేనేత కళను కొత్త తరం వరకు తీసుకెళ్లే ప్రయత్నం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా త్రిళింగ పట్టు- చీరలను,లోగోను మంత్రి ఆవిష్కరించారు. చేనేత కార్మికులకు ఏ సమస్య వచ్చిన మా ప్రభుత్వం అండగా ఉంటుందని ఈ సందర్భంగా మంత్రిగారు హామీ ఇచ్చారు. చేనేత దినోత్సవం సందర్భంగా పీపుల్స్ ప్లాజాలో ఏర్పాటు- చేసిన వస్త్ర ఎగ్జిబిషన్ లో 100 పైగా స్టాల్స్ ను మంత్రి ప్రారంభించి, వారు తయారుచేసిన చేనేత ఉత్పత్తులను పరిశీలించారు. ముఖ్యంగా జైలు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు- చేసిన స్టాల్లోని వస్త్రాలను మంత్రి ప్రత్యేకంగా పరిశీలించి అభినందించారు. అంతేకాకుండా కొండా లక్ష్మణ్ బాపూజీ చేనేత అవార్డులకు ఎన్నికైన వారు తయారుచేసిన ఉత్పత్తులను పరిశీలించిన ఆయన, వారిని అభినందించారు. ఈ సందర్భంగా జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ మాట్లాడుతూ.. అంతరించిన పోతున్న చేనేత కళలన్నింటికి పునర్వైభవం తెచ్చేలా ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ ప్రభుత్వం చేనేత కార్మికుల అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నదని అన్నారు. అందులో భాగంగా రెండు సంవత్సరాల కాల వ్యవధితో నేతన్న పొదుపు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని అన్నారు. మరణించిన చేనేత కుటుంబానికి అండగా ఉండేలా నేతన్నకు భద్రత పథకం ద్వారా మరణించిన కుటుంబ నామినికి 5 లక్షలు అందజేస్తున్నామన్నారు. మార్చి నెలలో ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా చేనేత రుణమాఫీ కోసం 33 కోట్లు- విడుదల చేశామన్నారు. చేనేత కార్మికులకు సంవత్సరానికి 18 వేలు, అనుబంధ కార్మికులకు 6 వేలు వచ్చేలా నేతన్న భరోసా పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఒఒఐ÷ు ని ప్రారంభించి, 120 మంది విద్యార్థులకు అడ్మిషన్లు ఇవ్వడం జరిగిందన్నారు.

### బీసీ రిజర్వేషన్ల కోసం తుదివరకు

# పోరాడుతాం

శాసనసభలో బీసీ బిల్లుపై తీర్మానం సందర్భంలో కిషన్‌రెడ్డి దానికి వ్యతిరేకంగా అభిప్రాయం చెప్పిఉంటే ఆరోజే చర్చ జరిగేది. కానీ ఆ బిల్లు చట్టం రూపంలో మారి గవర్నర్ ఆమోదంతో దిల్లీకి వచ్చిన తర్వాత మీరు ముస్లింల పేరుతో ఈ కార్యక్రమాన్ని అడ్డుకోవడం సరికాదన్నారు. వారికి రిజర్వేషన్లు ఇప్పుడే కొత్తగా ఇవ్వడం లేదన్నారు. మిమ్మల్ని బహిరంగ చర్చకు కూడా ఆహ్వానించ దల్చుకున్నా. మా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది. కామారెడ్డి డిక్లరేషన్ నుంచి జంతర్ మంతర్ ధర్నా వరకు మేం బాధ్యతగా ఉన్నాం అని పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఉత్తరాదిలో చాలా రాష్ట్రాల్లో బిసిలు బిజెపిని తిరస్కరించారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లాంటి వారి కుట్రలను సాగనివ్వమని అన్నారు. లోక్ సభ ఎన్నికల్లో బిజెపి చావుతప్పి కన్నులొట్ట అన్నట్లు-గా గెలిచిందని విమర్శించారు. బిసి రిజర్వేషన్ల కోసం తుదివరకు పోరాడుతామని సవాల్ విసిరారు. బిసి రిజర్వేషన్లు పెంచపోతే వచ్చే ఎన్నికల్లో బిజెపి ఓటమి ఖాయమని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. బీసీ కోటాను అడ్డుకునే కిషన్ రెడ్డికి ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. కేంద్రమంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి బీసీలపై మాట్లాడేమాటలు కరెక్ట్ కాదన్నారు. బీసీ కోటా ఇవ్వడం కుదరదని కిషన్ రెడ్డి లేఖ ఇవ్వాలన్నారు. బీసీ కోటాకు బీజేపీ నేతలు అడ్డుపడుతున్నారని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉందన్నారు. సమగ్ర కులగణ సర్వేను పకడ్బందీగా నిర్వహించామని చెప్పారు. అశాస్త్రీయమైన సర్వే చేసి, బీసీల సంఖ్యను తగ్గించారని కిషన్ రెడ్డి అన్నారు. ఆ తర్వాత దీనికి 10 శాతం ముస్లింలను చేర్చి.. బీసీలను మోసం చేస్తున్నారని అన్నారు . తెలంగాణ ప్రభుత్వం ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం వల్ల బీసీలకు కేవలం 32 శాతం మాత్రమే రిజర్వేషన్లు అందుతాయని కిషన్ రెడ్డి ఆరోపించారు. ఇది బీసీలను మోసం చేయడమేనని చెప్పారు. ముస్లింలను బీసీల్లో చేర్చడాన్ని బీజేపీ అంగీకరించదన్నారు. ముస్లింలకు రిజర్వేషన్లు తొలగిస్తే, బీసీ రిజర్వేషన్ల బాధ్యతను తాను తీసుకుంటానని అన్నారు కిషన్ రెడ్డి.

బీసీ రిజర్వేషన్లపై హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీనే వాటిని అమలు చేయాలని కిషన్‌రెడ్డి అన్నారు. అది కాకుండా బట్టకాల్చి బీజేపీపై వేస్తామంటే ఊరుకోబోమని మండిపడ్డారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ పెట్టుకున్న సభ.. గాంధీ కుటుంబాన్ని పొగడటానికే సరిపోయిందని ఎద్దేవా చేశారు. సీ రిజర్వేషన్లు ఇస్తామని తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ హామీ ఇచ్చింది..దాన్ని పూర్తిచేసుకోవాల్సిన బాధ్యత ఆ పార్టీదే. అందుకోసం న్యాయపరమైన, చట్టపరమైన అంశాలపై దృష్టిసారించి, చిత్తశుద్ధితో పనిచేయాలి తప్ప.. బట్టకాల్చి బీజేపీ మీద వేస్తానంటే చూస్తూ ఊరుకునేది లేదని ఆయన అన్నారు.

# రాజగోపాల్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీరియస్?

### సంజాయిషీ కోరనున్న క్రమశిక్షణా కమిటీ


హైదరాబాద్,ఆగస్ట్7: మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డివ్యాఖ్యలను పీసీసీ క్రమశిక్షణ కమిటీ తీవ్రంగా పరిగణిస్తోంది.మంత్రి పదవి రాకపోవడంతో ఇటీవల వరుసగా ఆయన అసహనం వెళ్లగక్కుతున్నారు. అలాగే సిఎం రేవంత్‌పైనా ఇష్టం వచ్చినట్లుగా మాటలు తూలుతున్నారు. తరచూ సిఎం వ్యాఖ్యలను ఖండిస్తున్నారు. ఈ క్రమంలో క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి రాజగోపాల్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడనున్నట్లు సమాచారం. తరచూ సీఎం రేవంత్‌పై వ్యాఖ్యలు చేస్తున్నారని, ఆయన వ్యాఖ్యల వల్ల ప్రభుత్వానికి, పార్టీకి నష్టం కలుగుతోందని క్రమశిక్షణ కమిటీ- భావిస్తోంది. ఎల్బీనగర్ నుంచి పోటీ- చేస్తే మంత్రి పదవి వచ్చేదని.. కానీ, నియోజకవర్గ ప్రజల కోసమే మునుగోడు నుంచి పోటీ- చేసినట్లు- కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. తనకు పదవి వస్తే అది ప్రజలకే ఉపయోగపడుతుందని.. అందరిలా పైరవీలు చేస్తూ దోచుకునేవాడిని కాదని వ్యాఖ్యానించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంత్రి పదవి కావాలా?మునుగోడు ప్రజలు కావాలా? అంటే మునుగోడు ప్రజలే కావాలని కోరుకుంటానన్నారు. పార్టీలో చేరినప్పుడు మంత్రి పదవి ఇస్తామన్నారు. పదవులను అడ్డుపెట్టు-కుని సంపాదించేవాడిని కాదు. నా స్వార్థం కోసం మంత్రి పదవిని అడగటం లేదు. మంత్రినైతే మంచి జరుగుతుందని మునుగోడు ప్రజలు భావిస్తున్నారు. భువనగిరి ఎంపీ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే మంత్రి పదవి ఇస్తామన్నారు. పదవి ఇస్తారా? ఇవ్వరా? అనేది పార్టీ అధిష్ఠానం ఇష్టం. ఇతర పార్టీల నుంచి వచ్చిన వాళ్లకు, నా జూనియర్లకు కూడా ఇచ్చారు. ఎవరి కాళ్లో మొక్కి పదవి తెచ్చుకోవాలను కోవట్లేదు. దిగజారి బతకడం నాకు తెలియదు. మళ్లీ త్యాగానికైనా సిద్ధం.. ఎంత దూరమైనా మునుగోడు ప్రజల కోసం వెళ్తా. నా నియోజకవర్గ ప్రజలు తలదించుకునే పని ఏనాడూ చేయనని అన్నారు. అంతకుముందు కూడా పలు సందర్భాల్లో సిఎం వ్యాఖ్యలను ఖండించారు. బోగస్ జర్నలిస్టులపై చేసిన వ్యాఖ్యలను కూడా తప్పుపట్టారు.



# తెలంగాణాలో పర్యాటక రంగం అభివృద్ధి

### షూటింగ్‌లకు అనుగుణంగా ఆకర్శించేలా చర్యలు
### జయేశ్ రంజర్ అధ్యక్షతన ప్రత్యేక భేటీలో నిర్ణయం

హైదరాబాద్,ఆగస్ట్7(: సినిమా షూటింగ్‌లకు తెలంగాణను అత్యంత స్నేహపూర్వక, తక్కువ పెట్టుబడులతో అత్యంత లాభదాయకమైన గమ్యస్థానంగా మార్చే అవకాశాలపై అధికారుల స్థాయిలో చర్చించారు. రాష్ట్రంలో పర్యాటక రంగాలను మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రోత్సహించడానికి
నిర్ణయించారు.ఈ మేరకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, యువజనాభివృద్ధి, పర్యాటక , సంస్కృతిక, శాఖ, ముఖ్యమంత్రి కార్యాలయంలోని పరిశ్రమలు, పెట్టుబడుల సెల్ సిఇఒ జయేష్ రంజన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో ప్రత్యేక సమావేశం జరిగింది. రాష్ట్రంలో పర్యాటక రంగాలను మరింత బలోపేతం చేయడంతో పాటు- ప్రోత్సహించడానికి నేడు స్టేక్ హోల్డర్ల సమావేశం నిర్వహించారు. ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికల ద్వారా తెలంగాణను ప్రధాన పర్యాటక కేంద్రంగా మార్చడంపై దృష్టి సారించేందుకు గాను ఈ సమావేశం తాజ్‌కృష్ణలో నిర్వహించారు. మీటింగ్స్, ఇన్సెంటివ్స్, కాన్ఫరెన్స్ లు, ఎగ్జిబిషన్‌లు ఈవెంట్ వేదికలు, ట్రావెల్, హాస్పిటాలిటీ-, ఏవియేషన్, ఈవెంట్ మేనేజ్‌మెంట్ రంగాల నుండి దాదాపు 40 మంది కీలక స్టేక్ హోల్డర్లు, పరిశ్రమ ల ప్రతినిధులు సమావేశమై రాష్ట్ర ర్యాటక ప్రొఫైల్ అభివృద్ధికి సమగ్ర రోడ్‌మ్యాప్‌పై చర్చించారు. పరిశ్రమ స్టేక్తో హోల్డర్లతో పాటు-, ఈ సమావేశంలో ప్రాంతీయ పాస్‌పోర్ట్ అధికారి శ్రీమతి స్నేహజ , వల్లూరు క్రాంతి, సమాచార, పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమీషనర్ ప్రియాంకలు కూడా పాల్గొన్నారు. ఈ అంశంపై సమగ్ర కార్యాచరణ ప్రణాళిక ఆగస్టు చివరి నాటికి లేదా ప్రపంచ పర్యాటక దినోత్సవం నాటికి ప్రకటించ జరుగుతుందని జయేష్ రంజన్ ఈ సందర్భంగా తెలిపారు. తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు గారితో కలిసి ఫిల్మ్ టూరిజం నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం హాస్పిటాలిటీ- మేనేజ్‌మెంట్ గచ్చిబౌలి కు సంబంధించి స్టేక్ హోల్డర్ల సమావేశాన్ని కూడా నిర్వహించారు. ఈ సమావేశంలో తెలుగు ఫిల్మ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్, ఫిల్మ్ స్టూడియోలు, సినిమాటోగ్రాఫర్స్ అసోసియేషన్, ఫారెస్ట్, ఎండోమెంట్స్ ,హెరిటేజ్ తెలంగాణ వంటి ప్రభుత్వ విభాగాల నుండి దాదాపు ఇరవై మంది ప్రతినిధులు పాల్గొన్నారు. భారతదేశం నుండి మాత్రమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా అమలులో ఉన్న ఉత్తమ పాలసీలపై చర్చించారు. సింగిల్ విండో వ్యవస్థలో
అన్ని సినిమా షూటింగ్ అవసరాల కోసం



# హైదరాబాద్‌లో వర్ష బీభత్సం

అన్ని విభాగాలతో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సీఎం ఆదేశించారు. హైదరాబాద్ లో పలు ప్రాంతాల్లో అర్ధరాత్రి వరకు భారీ వర్ష సూచన ఉన్నందున అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలన్నారు. జీహెచ్ఎంసీతో పాటు- పోలీస్, ట్రాఫిక్, హైడ్రా విభాగాల అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని.. లోతట్టు- ప్రాంతాల్లో తగిన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. సిటీ-లో ప్రజలు అత్యవసరమైతే తప్ప తమ ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని పేర్కొన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా, విద్యుత్ అంతరాయం లేకుండా అధికారులు తగిన చర్యలు చేపట్టాలని.. వర్షాలు, వరదలతో ఎటువంటి పరిస్థితి వచ్చినా ఎదుర్కొనేందుకు, ఎలాంటి సహాయమైనా అందించేందుకు అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

# ట్రంప్ సుంకాల దెబ్బ

న్యూఢిల్లీ,ఆగస్ట్7: ట్రంప్ సుంకాల దెబ్బకు బంగారం ధర మళ్లీ కొండెక్కి కూర్చుంది. దీంతో దేశ రాజధాని దిల్లీలో 10 గ్రాముల స్వచ్ఛమైన పసిడి ధర ఒకేరోజు రూ.3,600 మేర పెరిగి రూ.1.02,620 వద్ద రికార్డు స్థాయికి చేరింది. బుధవారం నాటికి దిల్లీలో 10 గ్రాముల బంగారం రూ.99,020గా ఉందని ఆలిండియా సరాఫా అసోసియేషన్ పేర్కొంది. సాయంత్రం 7 గంటల సమయానికి హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లోనూ 10 గ్రాములు రూ.1.03 లక్షలు పలుకుతోంది. అమెరికా అధ్యక్షుడు టారిఫ్ ప్రకటనల నేపథ్యంలో మదుపర్లు తమ పెట్టుబడులను బంగారం వైపు మళ్లిస్తున్నారు. దీంతో అంతర్జాతీయంగా పసిడికి డిమాండ్ పెరిగింది. ఆ ధరలను అనుసరించి దేశీయంగానూ పసిడి ధరకు రెక్కలొచ్చాయి. మరోవైపు వెండి ధర సైతం కిలోకు రూ.1500 మేర పెరిగి రూ.1.14 లక్షలకు చేరింది. అంతర్జాతీయ విపణి విషయానికొస్తే.. న్యూయార్క్ స్పాట్ గోల్డ్ మార్కెట్‌లో ఔన్సు 3,379 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. వెండి ఔన్సు 38.34 డాలర్ల వద్ద కొనసాగుతోంది. బంగారం ధర ఒక్కసారిగా పెరుగుదల వెనుక వాణిజ్య అనిశ్చితులే కారణమని విశ్లేషకులు పేర్కొంటున్నారు. భారత్‌పై అదనంగా అమెరికా 25 శాతం సుంకం విధించడంతో ఇరు దేశాల మధ్య వాణిజ్యం విషయంలో అనిశ్చితి నెలకొందని పేర్కొన్నారు. చిప్ దిగుమతులపైనా 100 శాతం సుంకాలు విధిస్తామని ట్రంప్ బెదిరింపులకు దిగుతుండడంతో మరోసారి వాణిజ్య యుద్ధ భయాలు నెలకొన్నాయి. ఇవి బంగారానికి డిమాండ్ పెంచుతున్నాయని పేర్కొన్నారు.

# బీహార్‌లో లక్షల ఓట్ల తొలగింపు

అంచనాలకు అందని ఫలితాలు వస్తున్నాయని తెలిపారు. ఇటీవల జరిగిన రాష్ట్రాల ఎన్నికల ఫలితాలపై అధ్యయనం చేశామని.. హర్యానా, మధ్యప్రదేశ్‌లోనూ అంచనాలకు భిన్నంగా ఫలితాలు వచ్చాయని పేర్కొన్నారు. ప్రభుత్వ వ్యతిరేకత ఉన్న చోట కూడా బీజేపీకి మాత్రమే అనుకూలంగా వస్తున్నాయని చెప్పారు. బీహార్‌లో లక్షల మంది ఓట్లను తొలగించారన్నారు. బీహార్‌లో ఓట్ల తొలగింపుపై ఈసీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అయినా ఓటర్ల జాబితా దేశ సంపద అని.. దానిని ఎందుకు చూపించట్లేదని నిలదీశారు. మహారాష్ట్రలో ఐదు నెలల్లోనే 40 లక్షల మంది ఓటర్లు నమోదయ్యారని.. ఐదేళ్లలో నమోదైన వారి కంటే.. ఐదు నెలల్లో నమోదైన ఓటర్లే ఎక్కువగా ఉన్నారని చెప్పారు. మహారాష్ట్రలో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల మధ్య సమయంలో కోటి మంది ఓటర్లు నమోదయ్యారన్నారు. ఆ సమయంలో ఓటర్ల జాబితా ఇచ్చేందుకు ఈసీ నిరాకరించిందని గుర్తుచేశారు. దేశ సంపదను చూపించేందుకు ఎన్నికల సంఘానికి వచ్చిన ఇబ్బందేంటని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. బీహార్‌లో ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సర్వేపై తీవ్ర ఆందోళనలు జరుగుతున్నాయి

### నకిలీ జీఎస్టీ ఇన్‌వాయిస్‌లతో
# 750 కోట్ల లూటీ

న్యూఢిల్లీ,ఆగస్ట్7: రూ.750 కోట్ల విలువైన 'నకిలీ' జీఎస్టి ఇన్వాయిస్‌ల జనరేషన్ కేసులో భాగంగా జార్ఖండ్, పశ్చిమబెంగాల్,మహారాష్ట్రల్లో గురువారం ఈడి సోదాలు నిర్వహించింది.
మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద మూడు రాష్ట్రాల్లో సుమారు 12కి పైగా ప్రాంతాల్లో దాడులు నిర్వహించినట్లు- అధికారిక వర్గాలు తెలిపాయి. జార్ఖండ్‌లో షెల్ సంస్థలు మరియు అనధికార ఆర్థిక మార్గాల్లో రూ.750 కోట్ల నకిలీ ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ జనరేషన్‌కు సంబంధించిన కేసు ఇది. ఈ కేసుకు సంబంధించిన కీలక సూత్రధారి శివకుమార్ దేవరాను ఈ ఏడాది మేలో అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఆయనపై చార్జిషీట్ దాఖలు చేసినట్లు- ఆ వర్గాలు తెలిపాయి. మనీలాండరింగ్‌లో అనేక మంది వ్యక్తులు మరియు సంస్థల ప్రమేయం ఉన్నట్లు- సూచించే విశ్వసనీయ ఆధారాలతో ప్రస్తుతం సోదాలు చేపడుతున్నట్లు- ఆ వర్గాలు వెల్లడించాయి.

# రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో అనూహ్య ఘటన

### కాంగ్రెస్ నేతలపై వాటర్ బాటిల్ విసిరిన కోవా లక్ష్మి

ఆసిఫాబాద్,ఆగస్ట్7:బీఆర్ఎస్ పార్టీ, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి సహనం కోల్పోయారు.. రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలపై విరుచుకుపడ్డారు.. చేతికి ఏది దొరికితే వాటిని విసిరేశారు. టేబుల్ పై ఉన్న వాటర్ బాటిళ్లను కాంగ్రెస్ నేత శ్యామ్ నాయక్ పై విసిరేస్తూ రచ్చ చేశారు. కొమరంభీం జిల్లా జన్కపూర్ లో గురువారం ఉదయం.. రేషన్ కార్డు పంపిణీ ప్రోగ్రాం నిర్వహించారు అధికారులు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే కోవా లక్ష్మి ప్రవర్తనతో అక్కడ ఉన్న అందరూ షాక్ అయ్యారు. పూర్తి వివరాల్లోకి వెళితే.. కొమరంభీం జిల్లా జన్కపూర్ లో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం రసాభాసగా మారింది. ఎమ్మెల్యే కోవా లక్ష్మి సహనం కోల్పోయి కాంగ్రెస్ నేతలు, ప్రజల మీద విరుచుకు పడ్డారు. కాంగ్రెస్ నాయకుడు శ్యామ్ నాయక్ పై వాటర్ బాటిల్స్ విసురుతూ రెచ్చిపోయారు కోవా లక్ష్మి. చేతికి ఏది దొరికితే అది విసురుతూ దాడి చేశారు ఎమ్మెల్యే. రేషన్ కార్డుల పంపిణి సందర్భంగా ఎమ్మెల్యేకు, కాంగ్రెస్ నాయకులకు మధ్య వివాదం నెలకొంది.రేషన్ కార్డుల పంపిణీ గవర్నమెంట్ ప్రోగ్రాం అని.. ఇక్కడ రాజకీయాలు మాట్లాడొద్దని అన్నందుకు కాంగ్రెస్ నాయకులు, అధికారులపై విరుచుకుపడ్డారు ఎమ్మెల్యే లక్ష్మి. రాజకీయాలు మాట్లాడద్దని వారిస్తున్నా వినకుండా ఎందుకు మాట్లాడొద్దంటూ తిరిగి కాంగ్రెస్ నాయకులపై దాడికి దిగారు కోవా లక్ష్మి. ఎమ్మెల్యే తీరు పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ప్రజలు.

## తెలంగాణ విద్యారంగం అభివృద్ధికి కృషి

### సిఎం రేవంత్‌తో అమిటీ వర్సిటీ ఛాన్సలర్

న్యూఢిల్లీ,ఆగస్ట్7: తెలంగాణ విద్యారంగం అభివృద్ధికి తమ వంతుగా సేవలు అందిస్తామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి అమిటీ- యూనివర్సిటీ ఛాన్సలర్ అతుల్ చౌహాన్ తెలిపారు. ఢిల్లీలోని సీఎం అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి .రేవంత్ రెడ్డిని అమిటీ- యూనివర్సిటీ-ఛాన్సలర్ అతుల్ చౌహాన్ గురువారం కలిశారు. తెలంగాణలో తమ యూనివర్సిటీ- ఏర్పాటుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదముద్ర వేసినందుకు ముఖ్యమంత్రికి ఛాన్సలర్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ-తో తాము ఒప్పందం చేసుకుంటామని... స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాల్లో భాగస్వాముల వుతామని చౌహాన్ సీఎంకు తెలియజేశారు. మెరుగైన వసతులు, నాణ్యమైన విద్యా బోధనతో ఇప్పటికే అమిటీ-కి మంచి పేరు ఉందని.... తెలంగాణలో మరింతగా రాణించేందుకు కృషి చేస్తామని సీఎంకు చౌహాన్ తెలిపారు. కార్యక్రమంలో అమిటీ-యూనివర్సిటీ- ప్రతినిధి రామచంద్రం పాల్గొన్నారు.

# సింగరేణి సీపీఆర్వో ఎస్ డి ఎం సుభానికి డాక్టర్ సి వి ఎన్ - పి ఆర్ ఎస్ ఐ జాతీయ స్థాయి ఉత్తమ పిఆర్ మేనేజర్ పురస్కారం

## సీఎండీ ఎన్. బలరామ్ అభినందనలు

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 7 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

సింగరేణి సంస్థలో ముఖ్య ప్రజా సంబంధాల అధికారి, జీఎం(కో ఆర్డినేషన్) ఎస్.డి.ఎం సుభాని ప్రతిష్టాత్మక డాక్టర్ సి. వి నరసింహారెడ్డి-పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా వారి జాతీయ స్థాయి ఉత్తమ పిఆర్ మేనేజర్-2025 పురస్కారం అందుకున్నారు.

హైదరాబాద్ లో బుధవారం సాయంత్రం ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ హాల్ లో జరిగిన నేషనల్ పబ్లిక్ రిలేషన్స్ ఎడ్యుకేషన్ డే ఉత్సవంలో ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ఘంటా చక్రపాణి ఈ అవార్డును ఎస్.డి.ఎం.సుభాని కి ప్రదానం చేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూరిజమ్ అండ్ హాస్పిటల్ మేనేజ్మెంట్ (నిథమ్) డైరెక్టర్ ప్రొఫెసర్ వెంకట రమణ, పిఆర్ఎస్ఐ జాతీయ అధ్యక్షులు డాక్టర్ అజిత్ పాఠక్, పబ్లిక్ రిలేషన్స్ వాయిస్ పత్రిక ఎడిటర్ వై బాబ్జి, పిఆర్ఎస్ఐ హైదరాబాద్ ఛాప్టర్ అధ్యక్షులు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి సంస్థలోని 12 ఏరియాలలో ప్రజా సంబంధాలను పటిష్టంగా నిర్వహిస్తూ, సంస్థ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తూ కార్మికులను చైతన్యపరచడంలో, సమాజంలో మంచి గుర్తింపు తీసుకురావడంలో ఎస్.డి.ఎం సుభాని సీపీఆర్వో హోదాలో తమదైన పాత్రను పోషించారని కొనియాడారు. ముఖ్యంగా కమ్యూనికేషన్ మాధ్యమాలైన కరపత్రాలు, పోస్టర్లు, సోషల్ మీడియా హ్యాండిల్స్, వారం వారం సింగరేణి స్రవంతి వంటి అనేక కార్యక్రమాలను సమర్థంగా నిర్వహిస్తూ ద్విముఖ కమ్యూనికేషన్ ను విజయవంతంగా నిర్వహిస్తున్నందుకు గుర్తింపుగా ఈ అవార్డును సింగరేణి సీపీఆర్వో ఎస్.డి.ఎం సుభానికి బహూకరిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. దేశంలో బొగ్గు పరిశ్రమల్లో సింగరేణి సంస్థ ప్రజా సంబంధాలు ఆదర్శప్రాయంగా ఉన్నాయని, ప్రజా సంబంధాల విభాగంలో గల అన్ని రకాల మాధ్యమాలను సింగరేణి పబ్లిక్ రిలేషన్స్ శాఖ సమర్థంగా వినియోగిస్తూ వస్తోందని నిర్వాహకులు కొనియాడారు.

సీఎండీ ఎన్. బలరామ్ అభినందనలు

ఎస్ డి ఎం సుభానికి జాతీయ స్థాయి లో ఉత్తమ పిఆర్ మేనేజర్ అవార్డు రావడం పట్ల సంస్థ సీఎండీ . బలరామ్ తన అభినందనలు తెలిపారు. ఇది సింగరేణి లో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఎప్పటికప్పుడు కార్మికులకే కాకుండా ప్రజలకు తెలియజేయడంలో సింగరేణి ప్రజా






సంబంధాల శాఖ చేస్తున్న కృషికి లభించిన గుర్తింపు అని ప్రశంసించారు. అంతర్జాతీయ స్థాయికి సింగరేణిని తీసుకెళ్లాలన్న లక్ష్యాలకు అనుగుణంగా కార్మికులను సన్నద్ధం చేయడంలో ప్రజా సంబంధాల విభాగం మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు.

# కోటేశ్వర్ చూపు సజీవం..!

- గుండెపోటుతో మృతి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు
- విషాదంలో కూడా నేత్రదానం చేసిన కుటుంబం
- సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్రాల సేకరణ

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

గోదావరిఖని ఫైవ్ ఇంక్లైన్ ఏరియాకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, చేతాల కోటేశ్వర్లు(53) బుధవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. మృతునికి భార్య ప్రతిభ, కుమారుడు రామ్ విఘ్నేష్ ఉన్నారు. బుధవారం సాయంత్రం జ్వరం, అలసటగా ఉందని ఇంట్లో పడుకున్న కోటేశ్వర్లు రాత్రి 7గంటలు దాటినా నిద్రలేవకపోవడంతో, భార్య కోటేశ్వర్లును నిద్రలేపడానికి ప్రయత్నించగా ఎలాంటి స్పందన లేదు. ఎంత పిలిచినా పలుకకపోవడంతో, హుటాహుటిన హాస్పిటల్ కు తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందాడని తెలిపారు. కోటేశ్వర్లు నేత్రాలను దానం చేస్తే ఇద్దరికి చూపు వస్తుందని సదాశయ ఫౌండేషన్ ప్రతినిధి దేవి లక్ష్మీనరసయ్య చెప్పగా, దగ్గరి మిత్రుల సూచనల మేరకు విషాదంలో కూడా స్పందించిన కుటుంబ సభ్యులు నేత్రదానంకు అంగీకారం తెలిపారు. సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు ఆధ్వర్యంలో ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో మృతిని కార్నియాలను సేకరించి హైదరాబాదుకు తరలించారు. నేత్రదాత



పార్థివ దేహాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు, రామగుండం నగరపాలక సంస్థ మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి, ఎండీ .ముస్తఫా, నారాయణదాసు మారుతి, పెంట రాజేష్ తోపాటు పలు పార్టీలకు చెందిన నాయకులు జే.వీ.రాజు, కోట రవి గౌడ్, ఐ.సత్యం, గాదం నందు, గట్ల రమేష్, తాండ్ర సత్యనారాయణ, శ్రీనివాస్ తదితరులు సందర్శించి నివాళులర్పించారు. దుఃఖంలో కూడా ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించేలా ముందుకు వచ్చిన కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, కార్యదర్శి భీష్మాచారి, ప్రచార కార్యదర్శి వాసు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఎల్లప్ప, కార్యదర్శి సారయ్య, కోశాధికారి రాజేందర్, రీజనల్ ఛైర్మెన్ కజాంపురం రాజేందర్, జోన్ ఛైర్మెన్ పి.మల్లికార్జున్ అభినందించారు.

# ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న డీఏలను చెల్లిస్తూ పి ఆర్ సి ని అమలు చేయాలి

## టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్

రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఆగస్ట్-07(అక్షరం న్యూస్)

ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న డీఏ లను చెల్లిస్తూ... పి ఆర్ సి ని అమలు చేయాలని టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ డిమాండ్ చేశారు గురువారంముస్తాబాద్మండల శాఖ ఆధ్వర్యంలో ముస్తాబాద్ మండలంలోని వివిధ పాఠశాలల్లో టిఆర్టిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, బోయన్న గారి నారాయణలు మాట్లాడుతూ....రాష్ట్ర ప్రభుత్వం గత కొన్ని సంవత్సరాలు గా పెండింగ్ లో ఉన్న వాటిని విడుదల చేస్తూ, పిఆర్సి ని ప్రకటించాలన్నారు.డి ఎ అనేది ద్రవ్యోల్బణం కారణంగా పెరిగే జీవన వ్యయాన్ని భర్తీ చేయడానికి ఉద్యోగులకు చెల్లించే ఒక రకమైన భత్యంఅనిఅన్నారు. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి పీఆర్సీ అమలు చేయాలి. కానీ,గత పి ఆర్ సీ వేతన సవరణ సంఘం అమలుకు గడువు ముగిసి రెండేళ్లు అయినా ప్రభుత్వం ఇంతవరకు పి ఆర్ సి నీ అమలు చేయకపోవడం పై తీవ్ర నిరాశ వ్యక్తం చేశారు పి ఎస్ రద్దుచేసి ఓ పి ఎస్ ను అమలు చేయాలని. రిటైర్డ్ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను చెల్లింపుఅన్ని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి ప్రాథమిక పాఠశాలలకు తరగతికి ఒక ఉపాధ్యాయున్ని నియమిస్తూ ప్రతి పాఠశాలకు ఒక ప్రధానోపాధ్యాయుడిని నియమించాలన్నారు.317 జీవన స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులు వారి సొంత జిల్లాలకు పంపాలన్నారు.5571 పి ఎస్ హెచ్ ఎం పోస్టులు మంజూరు చేయాలన్నారు.

జిల్లాలకు డీఈఓ పోస్టులను, రెవెన్యూ డివిజన్లకు డిప్యూటీ డిఈవో పోస్టులను, మండలానికి



ఎంఈఓ పోస్టులను మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయన్న గారి నారాయణ రాష్ట్ర కౌన్సిలర్ జిల్లెల్ల శ్రీనివాస్ గౌడ్, మండల గౌరవాధ్యక్షులు శ్యామ్ సుందర్ శర్మ, ముస్తాబాద్ మండల అధ్యక్షులు మహేశుని లక్ష్మీనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి ఓరగంటి భాస్కరాచారి తదితరులు పాల్గొన్నారు

# రామగుండంలో విమానాశ్రయం ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రులు కలిసిన ఎమ్మెల్యేలు

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లా అభివృద్ధి దిశగా కేంద్రంలో మరో ఆశాజనక ముందడుగు పడింది. జిల్లాలో విమానాశ్రయం నిర్మాణానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం గమనించాల్సిన అవసరాన్ని సజీవంగా వినిపించేందుకు రామగుండం శాసనసభ్యులు గౌరవ ఎం.ఎస్. రాజ్ ఠాగూర్ , పెద్దపల్లి శాసనసభ్యులు గౌరవ విజయ రమణ రావు కలిసి న్యూఢిల్లీలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ని కలిశారు.ఈ సందర్భంగా వారు కేంద్ర మంత్రికి వినతిపత్రం అందజేశారు. జిల్లాలో ఉన్న పరిశ్రమలు, రవాణా అవసరాలు, జనాభా పెరుగుదల, భవిష్యత్తు వాణిజ్య, పారిశ్రామిక వృద్ధి అవకాశాలపై వివరించి, విమానాశ్రయం అవసరాన్ని నొక్కిచెప్పారు.విమానాశ్రయం ఏర్పడితే పెద్దపల్లి జిల్లా మానవ వనరుల అభివృద్ధికి తోడ్పడటమే కాకుండా, పారిశ్రామిక పెట్టుబడులకు, పర్యాటక ప్రోత్సాహానికి బలమైన మద్దతుగా నిలుస్తుందని వారు అభిప్రాయపడ్డారు.కేంద్ర మంత్రి ఈ అంశాన్ని సానుకూలంగా పరిగణిస్తున్నట్టు తెలుపుతూ, అవసరమైన సాంకేతిక అధ్యయనాల అనంతరం నిర్ణయాత్మక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ నేపథ్యంలో, పెద్దపల్లి జిల్లా అభివృద్ధికి ఇది కీలక మలుపుగా మారబోతుందని శాసనసభ్యులు అభిప్రాయపడ్డారు.



# కనకం అంకూస్ స్మారక పురస్కారాల ప్రధానోత్సవం.

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

గోదావరిఖని మెయిన్ చౌరస్తా దగ్గరి సింగరేణి ఎస్సీ ఎస్టీ స్ఫూర్తి భవన్లో దప్పు నాట్యాచార్యులు జనరంజని కళా సంస్థ వ్యవస్థాపకులు అమరకళాకారులు కనకం అంకుస్ 18వ వర్ధంతి సభ గురువారం కనకం కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగింది.సభలో కళాకారులు ముందుగా కనకం అంకూస్ గారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించినారు రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.

కనకం అంకూస్ స్మారక పురస్కారాల ప్రదానోత్సవం జరిగింది.

రేణిగుంట్ల రాజమౌళి లెల్లెల వెంకటేశ్వరరావు తాటిపాముల నరసయ్య పాలపర్తి నాగరాజు కొట్టే సాంబరాజు పుల్లూరి సంతోష్ ను పురస్కారాలతో సన్మానించారు.

కళా సమాఖ్య సలహాదారులు కాశి పాక రాజమౌళి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కనకంఅంకూస్ కుమారుడు గోదావరి కళా సంఘాల సమాఖ్య అధ్యక్షులు కనకం రమణయ్య ప్రధాన కార్యదర్శి మాదశ్రీనివాస్ ఉపాధ్యక్షులు సోగాల వెంకటి ప్రచార కార్యదర్శి నాగుల శ్రీనివాస్ అట్లా జగ్గయ్య వీరేందర్ బీరుక లక్ష్మణ్ పరమాత్మ నూకల మొండి సలిగంటి సంపత్ మొదలగు వారు పాల్గొన్నారు.



# క్షయ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -07(అక్షరం న్యూస్ )

క్షయ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముస్తాబాద్ మండల వైద్యాధికారిణి డాక్టర్ బత్తుల అంజలి అన్నారు. గురువారం ముస్తాబాద్ మండలం చీకోడ్ గ్రామం లో వారి ఆధ్వర్యంలో టిబి ముక్తి భారత్ అభియాన్" క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగాటి.బి సూపర్వైజర్ (ఎస్ టి ఎస్) మహిపాల్, మాట్లాడుతూ షుగర్, క్యాన్సర్, బీపీ,

దీర్ఘకాలిక వ్యాధులు, పొగాకు తీసుకునే వారిలో క్షయ వ్యాధికి గురయ్యే అవకాశం ఎక్కువ గా ఉంటాయని తెలిపారు. ..రెండు వారాలు మించి దగ్గు,జ్వరం, ఆకలి లేకపోవడం, రాత్రిపూట చెమటలు పట్టడం, బరువు తగ్గడం లాంటి వి క్షయ లక్షణాలు అని, ఈ లక్షణాలు..వున్న వారు తేమడ పరీక్షలు చేయించుకోవాల్సిందిగా సూచించారు,చెపట్టిన టి.బి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం లో 135 మంది పైగా టిబి స్క్రీనింగ్ చేశామని, 21 మంది అనుమానితుల నుండి తేమడ నమూనాలను సేకరించి ల్యాబ్ కి పంపించమన్నారు. 14 మంది సింటమేటిక్ వాళ్ళని ఎక్సరే కి సిరిసిల్ల మెడికల్ కాలేజ్ రేడియాలజీ ల్యాబ్ కి రెఫర్ చేసామని తెలిపారు క్షయ వ్యాధి నిర్ధారణ అయిన వారికి 6 నెలల పాటు పూర్తి ఉచితంగా పరీక్షలు, మందులు ఇస్తామన్నారు అలాగే నిక్ష్యయ్ పోషన్ ద్వారా వ్యాధిగ్రస్తులకు నెలకి 1000/- రూ. పౌష్టికాహారం కోసం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లో డా. గీతాంజలి , టి.బి సూపర్వైజర్ (ఎస్ టి ఎస్) మహిపాల్, ఎం ఎల్ హెచ్ పి ఉదయ్, రజిత, ఏన్ ఎం లు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం



ఓదెల/పెద్దపల్లి ఆగస్టు 07(అక్షరం న్యూస్)

ఓదెల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఓదెలలోని చేనేత కార్మికులకు ఘన సన్మానం చేశారు అనంతరం పలువురు మాట్లాడుతూ భారత స్వతంత్ర ఉద్యమంలో ప్రధాన భూమిక పోషించిన స్వతంత్రీయ సమార్జనకు. ఒక సాధనగా నిలిచింది చేనేత అని ఈ అదేవిధంగా గాంధీజీ కూడా రాట్నంపై నూలు అలకడానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చారని అంతటి ప్రాధాన్యత కలిగిన చేనేత రంగానికి ఒకరోజు ఉండాలన్న ఉద్దేశంతో జాతీయ చేనేత దినోత్సవం ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అన్నారు. అదేవిధంగా జాతీయ చేనేత దినోత్సవం తొలిసారిగా 2015 ఆగస్టు 7న ప్రధాని నరేంద్ర మోడీ చెన్నైలో ప్రారంభించారని 1905 లో కలకత్తాలో స్వదేశీ ఉద్యమం ప్రారంభమైన నాటి జ్ఞాపకార్థం ఈ దినోత్సవం పాటించడం వెనక ఉద్దేశం అలాగే చేనేత ఉత్పత్తులు నాణ్యతను నిర్ధారించడానికి ఇండియా హ్యాండ్లూ%శీ% ముద్ర 2015లో ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు కార్యక్రమంలో ఓదెల పద్మశాలి సంఘం అధ్యక్షులు ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు మెరుగు సారంగం క్యాతం వెంకటేశ్వర్లు క్యాతం రాజేందర్ ప్రసాద్ క్యాతం శ్రీనివాస్ క్యాతం సదానందం డాక్టర్ రాజు ఆడెపు రవీందర్ వంగరి రమేష్ ఉరకొండ రామస్వామి బూర కనకయ్య బూర రవి బూర రామచందర్ మరియు పద్మశాలి కుల బంధువులు పాల్గొన్నారు

# పిల్లల్లో 'నులి' నివారణకు ఆల్బండజోల్ మాత్రలు వేయాలి

## మండల వైద్య అధికారిని బత్తుల గీతాంజలి

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -07(అక్షరం న్యూస్ )

నులి పురుగుల నివారణకోసం ఈ నెల 11 వ తేదీన ఒకటి నుంచి 19 ఏళ్ల వయసువారందరికీ అల్బండజోల్ మాత్రలు వేయాలని పోతుగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ గీతాంజలి తెలిపారు.

పోతుగల్ పీహెచ్ సీ ఆవరణలో పారామెడికల్ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, ఆశ కార్యకర్తలకు గురువారం నులిపురుగుల నివారణ సంబంధించి అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గీతాంజలి మాట్లాడుతూ అర్హులైన పిల్లలకు నోటి మాత్రలను అందించాలన్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతూ.. చికిత్స తీసుకుంటున్న వారికి మాత్రం నోటి మాత్రలు ఇవ్వకూడదని చెప్పారు. ఆరోగ్య స్థితిని బట్టి, మిగిలిపోయిన పిల్లలకు ఈ నెల 18 తేదీన అందించాలని సూచించారు. ఆరుబయట చేతులు కడుక్కోండా ఆహారం తీసుకోవడం వలన.. బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేయడం.. అపరిశుభ్ర పరిసరాలతో నులిపురుగులు సంక్రయిస్తాయన్నారు పరిసరాలు పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, బహిరంగ మలవిసర్జన నివారించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు, ఏ ఎన్ ఎం లు ఆశా లు పాల్గొన్నారు





# ప్రీ ప్రైమరీ విద్య బలోపేతానికి పటిష్ట చర్యలు





## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఆగస్ట్-07(అక్షరం న్యూస్)**

ప్రీ ప్రైమరీ విద్య బలోపేతానికి ప్రభుత్వం పటిష్ట చర్యలు
తీసుకుంటున్నదని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ముస్తాబాద్ మండల కేంద్రం లోని ఇందిరమ్మ కాలనీలో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ కేంద్ర భవనాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, కేకే మహేందర్ రెడ్డి తో కలిసి గురువారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలో డీఎంఎఫ్టీ నిధులు రూ. 20 కోట్లతో జిల్లాలోని ఆయా మండలాల్లో మొత్తం 170 అంగన్వాడీ కేంద్రాల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. అన్ని భవనాలు రానున్న ఆరు నెలల్లో అందుబాటులోకి వస్తాయని కలెక్టర్ వెల్లడించారు. ఇందులో భాగంగా ముస్తాబాద్ ఇందిరమ్మ కాలనీలో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ కేంద్ర భవనాన్ని ప్రారంభించామని వివరించారు.

అంగన్వాడీల కోసం నూతన భవనాలు నిర్మించి, మౌలిక వసతులు కల్పిస్తుందని పేర్కొన్నారు. పిల్లలు ఆడుతూ.. పాడుతూ విద్యను అభ్యసించే అవకాశం వస్తుందని వివరించారు. పక్కా భవనాలతో అంగన్వాడీ కేంద్రాల్లో అన్ని ఇబ్బందులు తొలగిపోతున్నాయని కలెక్టర్ తెలిపారు.

అన్నిటికి మూలం అంగన్వాడీ విద్యా కేకే మహేందర్ రెడ్డి

అన్నిటికి మూలం అంగన్వాడీ విద్య అని కే కే మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. సిరిసిల్ల నియోజకవర్గంలో మొత్తం 98 అంగన్వాడీ కేంద్రాలను నిర్మిస్తున్నామని వెల్లడించారు. ప్రీ ప్రైమరీ విద్య బలంగా ఉంటేనే మిగతా విద్యా అభ్యాసానికి ఇబ్బందులు రావని వివరించారు. నూతన అంగన్వాడీ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలో ఇంకా ఎక్కడైనా అంగన్వాడీ కేంద్రంలో అవసరం ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అసంపూర్తిగా నిలిచిన భవనాలను పూర్తి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థులు



జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో రాణించేలా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రత్యేక చొరవతో కార్పొరేట్ స్థాయి శిక్షణను
ఉచితంగా అందిస్తున్నారని కొనియాడారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తలారి రాణి నర్సింలు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ వెలుముల రాంరెడ్డి పట్టణ అధ్యక్షులు గజ్జలరాజు జిల్లా నాయకులు మండల నాయకులు వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకులు. అధికారులు పాల్గొన్నారు

# 3 నుంచి 7 లక్షల ప్యాకేజీతో టాస్క్ సెంటర్ ద్వారా ఉద్యోగాల కల్పన

**...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ఆగస్టు నెలలో 7 మంది అభ్యర్థులకు టాస్క్ ద్వారా ఎం.ఎన్.సి లలో ఉపాధి**

**రీజనల్ టాస్క్ సెంటర్ ను నిరుద్యోగులు వినియోగించుకొవాలి**

**టాస్క్ సెంటర్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు-07 అక్షరం న్యూస్**

టాస్క్ సెంటర్ లో వివిధ కోర్సులు చేసిన అభ్యర్థులకు 3 నుంచి 7 లక్షల ప్యాకేజీతో టాస్క్ సెంటర్ ఉద్యోగాలు కల్పిస్తున్నామని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.గురువారం పెద్దపల్లి పట్టణంలోని టాస్క్ సెంటర్ ను లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి పెద్దపల్లి టాస్క్ కేంద్రంలో శిక్షణ పొందిన విద్యార్థులకు మల్టీ నేషనల్ కంపెనీల నుంచి3 నుంచి 7 లక్షల ప్యాకేజీలతో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని అన్నారు. ఆగస్టు 2025 నెలలో టాస్క్ కేంద్రం నుండి నూతనంగా 7 గురు విద్యార్థులకు ఆఫర్ లెటర్స్ అందించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.పెద్దపల్లి రీజినల్ టాస్క్ సెంటర్ లో డిగ్రీ ఉత్తీర్ణత సాధించిన నిరుద్యోగ యువత యువకులకు వివిధ కోర్సులలో శిక్షణ ఉచితంగా అందించి ఉద్యోగ అవకాశాలు కూడా ఇప్పించడం జరుగుతుందని, ఆసక్తి గల అభ్యర్థులు రీజనల్ టాస్క్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట రీజినల్ టాస్క్ సెంటర్ ఇంచార్జి కౌసల్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# హర్ ఘర్ తిరంగా విజయవంతం చేయాలి

## బీజేపీ మండల అధ్యక్షులు సౌళ్ళ క్రాంతి

రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఆగస్ట్-07(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండలంలో హర్ ఘర్ తిరంగా (ఇంటింటా మువ్వన్నెల జెండా) కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ముస్తాబాద్ బీజేపీ మండల అధ్యక్షులు సౌళ్ళ క్రాంతి కుమార్ పిలుపునిచ్చారు.

దేశభక్తి మార్గంలో దేశ ప్రజలు నడవాలని, సంకల్పంతో దేశ ప్రధాని హర్ గర్ తీరంగా కార్యక్రమాన్ని ప్రారంభించారని ఈ నెల 15 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరు తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేయాలని అన్నారు

గురువారం ముస్తాబాద్ మండల కేంద్రంలో ఏఎంఆర్ ఫంక్షన్ హాల్ లో ఈ నెల 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బిజెపి ఆధ్వర్యంలో చేపట్టిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కోసం మండల పార్టీ నాయకులతో కార్యశాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బూతు స్థాయి అధ్యక్షులు తప్పనిసరిగా ఈ నెల 10వ తేదీ నుండి 14వ తేదీ వరకు ప్రతి గ్రామంలో హర్ ఘర్ తీరంగ్ పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. 15వ తేదీన గ్రామాలలోని ముఖ్య కూడలిలు ప్రతి ఇంటిపై జాతీయ పతాకం ఎగరవేసేలా చూడాలని సూచించారు. దేశ ప్రజల్లో దేశభక్తిని పెంపొందించేందుకు ప్రధాని నరేంద్ర మోడీ గత నాలుగు ఏళ్లుగా హర్ గర్ తీరంగా కార్యక్రమాన్ని చేపడుతున్నారని వెల్లడించారు. ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేలా మండల నాయకులు కృషి చేయాలని మండల అధ్యక్షులు సూచించారు. ఈ కార్యక్రమంలో లిహర్ గర్ తిరంగా జిల్లా కన్వీనర్ మల్లారపు సంతోష్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ మెరుగు అంజగౌడ్,ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపి,మండల ఉపాధ్యక్షులు గుండవేణి తిరుపతి,కోశాధికారి జిల్లెల్ల మల్లేశం,కార్యదర్శులు సర్దని నందం, ప్రశాంత్ రెడ్డీ లు, కుడుకల జనార్ధన్ మీసా శంకర్, కామేటి కారి పద్మ, బాధ నరేష్, చిగురు వెంకన్న,ధీటి సత్తయ్య, మీసా స్వామి, పీరల విజయ్, పిట్ల ఏల్లం బీజేపీ





# సాగు నీటి సరఫరా కాలువను పరిశీలించినజిల్లా గ్రంధాలయ చైర్మన్



**జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షరం న్యూస్ )ఆగస్టు 07:**

ఆశ్వరావుపల్లి రిజర్వాయర్ కుడి కాలువ ద్వారా లింగాలఘణపురం మండలం జీడికలు సాగు నీరు అందించే కాలువ నుండి మండలంలోని పత్యేషాపూర్ చెరువులోకి వెళ్లే కాలువను జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబుతో పాటు కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ నుండి ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో మండలంలోని ఆశ్వరావుపల్లి-చీరారెడ్డి తండా బీటీ రోడ్డు మిగిలిన పనులు, పతేషాపూర్ నుండి లక్ష్మితండా గుట్ట, దుబ్బతండా-లోక్యా తండా-సేవాలాల్ తండా వరకు బీటీ రోడ్ల నిర్మాణం కోసం రూ.9 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, గొట్టం భాస్కర్ రెడ్డి, హయ్యర్ అలీ, గాజుపాటి వీరోజీ, గొటం కరుణాకర్ రెడ్డి, శివరాత్రి వెంకటేష్, అక్కనపల్లి సత్యనారయణ, ఇంగే మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# పత్రిక విలేకరిని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 07 (అక్షరం) న్యూస్

రామగిరి మండలం నాగేపల్లి గ్రామానికి చెందిన ది క్రైమ్ న్యూస్ పత్రిక విలేకరి అనారోగ్యంతో కరీంనగర్ లోని కీయా ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా గురువారం రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆసుపత్రిలో మధు ని కలిసి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులను ధైర్య చెపి, తక్కువ సమయంలోనే పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ పరామర్శ కార్యక్రమంలో
నాగేపెల్లి గ్రామ మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య, మాజీ సర్పంచ్ఎరుకల ఓదెలు, జిల్లా కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గొర్రె నరేష్ యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చాంద్ బాయ్, కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు భద్రపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కడియంకు దమ్ము ధైర్యం ఉంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి.

**బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ కుమార్ గౌడ్**



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), ఆగస్టు 07**

దమ్ముంటే కడియం శ్రీహరి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ప్రజా క్షేత్రంలో వచ్చి గెలవాలని స్టేషన్ ఘనాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇంచార్జి వైకుమార్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అవాక్కులు చవాక్కులు మాట్లాడే స్థానిక కాంగ్రెస్ నాయకు లు కడియం శ్రీహరితో కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నానని అనిపించగలరా అని ప్రశ్నించారు. అధికార పార్టీలో ఉన్నామని కొందరు. అదికారులు అండదండలతో ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్నారని. అలాంటి వారు నీతులు మాట్లాడడం అంటే చెయ్యాలు. వేదాలు వల్లించినట్లు ఉందని ఎద్దేవ చేశారు. ఎమ్మెల్యే పదవిని త్యాగం చేసి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న మాజీ తాటికొండ రాజయ్యను విమర్శించే నైతిక హక్కు స్థానిక కాంగ్రెస్ నాయకులకు లేదని, మరో సారి విమర్శిస్తే ఖబడ్దార్ అని హెచ్చరించారు. కాంగ్రెస్ లో కౌరవుల వలె ఎక్కువ మంది ఉంటే ఏమి లాభమని, పాండవుల వలె సిసలైన నాయకులు బీఆర్ఎస్ లో ఉన్నారన్న విషయాన్ని కాంగ్రెస్ నాయకులు గుర్తించి అందుకనుగుణంగా మెదలా హితవు పలికారు. కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీవైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్, నాయకులు గూడ కిరణ్, రాజేందర్ నాయక్, ఎడ్ల బాలరాజు, దుబ్బాక హరీష్, ఇమ్మడిశెట్టి రఘురాం, ముక్క పరుశరాములు తదితరులు పాల్గొన్నారు

# మాజీ వార్డు సభ్యుని పరామర్శించిన మాజీ సర్పంచ్

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఆగస్టు 07 అక్షరం న్యూస్:**

రామగిరి మండలం నాగేపల్లి గ్రామానికి చెందిన మాజీ వార్డ్ సభ్యులు, ది క్రైమ్ న్యూస్ పత్రిక విలేఖరి పోలు మధుకర్ అనారోగ్యంతో కరీంనగర్ లోని కియా ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా గురువారం నాగేపల్లి తాజా మాజీ సర్పంచ్ కొండవేనా ఓదెలు యాదవ్, మాజీ ఎంపీటీసీ వేగోళపు భాను గౌడ్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గద్దల శంకర్ పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



## ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు.



**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 7/అక్షరం న్యూస్ :**
–కేసముద్రం మండల పద్మశాలి సంఘం భవనంలో జాతీయ చేనేత దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించడం జరిగింది.అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ మాట్లాడుతూ పద్మశాలీలు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని అన్ని రాజకీయ పార్టీలు కూడా రాబోయే ఎలక్షన్లలో పద్మశాలీలకు సముచిత స్థానం కల్పించాలని కోరారు.ప్రధాన కార్యదర్శి కాముని కుమారస్వామి, కోశాధికారి బొద్దుల సురేందర్, కుల భాందవులు సామల నరసయ్య, బొద్దుల జనార్ధన్, గుల్లే పల్లి రాజేష్ ,గుంటుక రాజేందర్,రాపాక కుమారస్వామి,ఆమంచి వెంకన్న,రుద్ర శ్రీకాంత్, అలాగే అనుమాండ్ల సమ్మయ్య, మిడతనపల్లి ప్రకాష్,చిట్యాల వీరన్న,మాధ కుమార్,రాజు, దాసరి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం ని మర్యాదపూర్వకంగా కలిసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు



**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 7/అక్షరం న్యూస్ :-**
న్యూ ఢిల్లీ లోని పార్లిమెంట్ హౌస్ నందు గురువారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని,టీపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ తో మర్యాద పూర్వకంగా కలిసిన కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు.వారితోపాటు ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్, సీనియర్ నాయకులు బండారు దయాకర్,నెల్లికుదురు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్, బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముసలయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొట్టం రాము,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు ఉన్నారు.

## తల్లిపాల వారోత్సవ సంబరాలు



**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 7/అక్షరం న్యూస్ :**
–అమీనాపురం లో తల్లిపాల వారోత్సవాలు,అక్షరాభ్యాసం, శ్రీమంతం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్ వైజ ర్ ప్రేమ జ్యోతి,కేసముద్రం సింగిల్ విండో వైస్ చైర్మన్ అంబటి మహేందర్ రెడ్డి,మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు పౌష్టిక ఆహారం తీసుకోవాలి,డాక్టర్ల సలహాలు సూచనలు పాటిస్తూ వారు శారీరక శ్రమ వాకింగ్ సొంత పనులు కొంతమేర చేస్తే నార్మల్ డెలివరీ అయ్యే అవకాశం ఉంటుంది కాబట్టి డాక్టర్ల సూచన మేరకు పాటించాలి. డెలివరీ అయిన గంటలోపు పుట్టిన పిల్లలకు తల్లిపాలు ఇవ్వాలి దాని వలన ఆ పాలలో ఉన్న విటమిన్లు ఆ పుట్టిన పాపకు అందడం వలన రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. పుట్టిన పాపకు తల్లి పడుకొని పాలను ఇవ్వకుండా కూర్చొని ఇవ్వాలని,పుట్టిన పిల్లలకు టైం ప్రకారం గా టీకాలు వేయించాలి.అంగన్వాడి సెంటర్లలో ప్రభుత్వం ఇస్తున్నటువంటి పౌష్టికాహారాన్ని తీసుకొని బాలల సంరక్షణ చేపట్టాలని సందర్భంగా కోరినారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డు ఆఫీసర్ ప్రభాకర్, అంగన్వాడీ టీచర్స్ బానోత్ జ్యోతి, సుజాత, తిమ్మంపేట సబ్ సెంటర్ ఎం ఎల్ హెచ్ పి ప్రత్యూష,ఆయాలు రాదా,వెంకటమ్మ, ఏఎన్ఎం యాకమ్మ,ఆశా వర్కర్ శీనమ్మ గర్భిణీ స్త్రీలు పిల్లలు పాల్గొన్నారు.

## కాలుష్య రహిత వాహనాల వినియోగంపై అందరూ దృష్టి సారించాలి

... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

లిలిస్త్రీ నిధి ద్వారా మహిళా సంఘ సభ్యురాలుకు ఎలక్ట్రిక్ ఆటో పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు–07 అక్షరం న్యూస్**
కాలుష్య రహిత వాహనాల వినియోగంపై మనమంతా దృష్టి సారించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు. గురువారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో స్త్రీ నిధి ద్వారా మహిళా సంఘ సభ్యురాలుకు ఎలక్ట్రిక్ ఆటో పంపిణి చేశారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,లి ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద స్త్రీ నిధి ద్వారా సెర్ప్ ఆధ్వర్యంలో లిపెద్దపల్లి మండలంలోని కనగర్తి గ్రామానికి చెందిన గంగభవాని గ్రామాఖ్య సంఘంలోని ధనలక్ష్మి స్వశక్తి సంఘ సభ్యురాలు ఏదెల్లి రజితలి భర్త: తిరుపతి కు 3 లక్షల రూపాయల రుణం మంజూరు చేసి ఎలక్టికల్ ఆటో కొనుగోలు చేయించడం జరిగిందని అన్నారు. పర్యావరణానికి దొహద పడేలా కాలుష్య రహిత వాహనాలను ఇక ముందు అందరూ కొనుగోలు చేసేలా చూడాలని, అలాగే స్వశక్తి సంఘాల సభ్యులను మైక్రో ఫైనాన్స్ సంస్థ ల భారిన పడకుండా స్త్రీ నిధి రుణాలను ఎక్కువ మొత్తం లో వినియోగించుకోవాలని సూచించారు.స్త్రీ నిధి లో బకాయి లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించి 100% రికవరీ ఉండేలా చూడాలని సంస్థ సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి కాళిందిని, అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి రవీందర్, స్త్రీ నిధి ప్రాంతీయ మేనేజర్ దుర్గాప్రసాద్, సెర్ప్, స్త్రీ నిధి సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

# స్థానికంగా డాక్టర్స్ 24 గం అందుబాటులో ఉండాలి

**అన్ని రకాల రక్త పరీక్షలు పిహెచ్సి లో నిర్వహించాలి –పాము, తెలు విష సర్పలా విరుగుడు వాక్సిన్ లు అందుబాటులో ఉండాలి**

**టైపాయిడ్,మలేరియా, డెంగ్యూ లాంటి విష జ్వరాలు వచ్చే సమయంలో అన్ని మందులు అందుబాటులో ఉంచాలి**

**కేసముద్రం పీహెచ్సి ముందు ప్రగతిశీల యువజన సంఘ( పి వై ఎల),ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ( ఏడు ఎస్ యు )ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేత –పి వై ఎల్ జిల్లా కార్యదర్శి బట్టు చైతన్య, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి బోనగిరి మధు**




**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 7/అక్షరం న్యూస్ :-**
వర్ష కాలం సీజన్ ప్రారంభం అయిందున కేసముద్రం మండల వ్యాప్తంగా సీజనల్ వ్యాధులను అరికట్టాలని అదేవిధంగా స్థానికంగా డాక్టర్లు 24 గం అందుబాటులో ఉండాలని కేసముద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్సి) ముందు పి వై ఎల్,పి డి ఎస్ యు,ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించీ ప్రభుత్వ వైద్య అధికారి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో పి వై ఎల్ జిల్లా కార్యదర్శి బట్టు చైతన్య, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి బోనగిరి మధు లు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ లు ఇచ్చిన పిలుపు భాగంగా నేడు కేసముద్రం పీహెచ్ సి ముందు ఆందోళన నిర్వహిస్తున్నామని,తెలంగాణ ప్రభుత్వం వైద్య రంగ సమస్యలు పరిష్కారం చేయడం లో పూర్తిగా విఫలం అయింది అని వర్షాకాలం సీజన్లో టైపాయిడ్,మలేరియా, డెంగీ లాంటి విషజ్వరాలు వస్తున్నాయి అని, వ్యవసాయ పనులు ప్రారంభం అయ్యాయి అని పాములు, తెలు వీస సర్పాల తో ప్రమాదం పొంచి ఉన్నది అని,వాక్సిన్ అందుబాటులో ఉంచాలని దోమతేరలు పంపిణి చేయాలనీ, గ్రామాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చెయ్యాలని లేని యడల జిల్లా వైద్య కార్యాలయం ముందు ఆందోళన చేస్తామని, వారు అన్నారు.ఈ కార్యక్రమం లో బి. రాజు,దూడయ్య, యకయ్య, బెజం యాకయ్య, బి రాము తదితరులు పాల్గొన్నారు.

## చేనేత రంగం బలోపేతానికి ప్రభుత్వ కృషి .... అదనపు కలెక్టర్ డి.వేణు



**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు –07 అక్షరం న్యూస్**
చేనేత రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అదనపు కలెక్టర్ బి.వేణు తెలిపారు.గురువారం జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన వేడుకలలో అదనపు కలెక్టర్ బి.వేణు పాల్గొన్నారు.కలెక్టరేట్ కాంప్లెక్స్ మెయిన్ గేట్ నుంచి సమావేశం మందిరం వరు చేనేత కార్మికులతో ర్యాలీ నిర్వహించారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డు గ్రహీతలైన చేనేత కార్మికులకు, సీనియర్ నేతన్నల ను అదనపు కలెక్టర్ డి.వేణు శాలువాలతో సత్కరించి మెమోంటోలు అందజేశారు.ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ బి.వేణు మాట్లాడుతూ,లి చేనేత రంగాన్ని బలోపేతం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని అన్నారు. ప్రభుత్వ రంగంలో వాడే వివిధ యూనిఫామ్, స్కూల్ పిల్లల బట్టలు, మహిళా సంఘాలకు అందించే చీరలను చేనేత కార్మికుల వద్ద ఆర్డర్ చేయడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను వినియోగించుకుంటూ చేనేత కార్మికులు ఆర్థికంగా ఎదగాలని అదనపు కలెక్టర్ సూచించారు.అనంతరం చేనేత రంగం పై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన పాఠశాల విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారుఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్, పిడి హౌసింగ్ రాజేశ్వర్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, నేత కార్మికులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో నోట్ బుక్స్, ప్యాడ్స్,వాటర్ బాటిల్స్ పంపిణీ.

**– ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవాటు చేసుకోవాలి**
**– జాన్ వెస్లీ, వల్లందాస్ సుధాకర్**



**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 7/అక్షరం న్యూస్ :**
–కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని కేసముద్రం విలేజ్ లోని చైతన్య నగర్ కాలనీ లో గల ప్రభుత్వ పాఠశాలలో గురువారం పిడిఎస్ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు బనిశెట్టి విజయ జన్మదినం సందర్భంగా 30 మంది విద్యార్థిని విద్యార్థులకు లాంగ్ నోట్ బుక్స్, ప్యాడ్స్,డ్రాయింగ్ పెన్సిల్స్,పెన్నులు,పెన్సిల్,వాటర్ బాటిల్స్,పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాస్టర్స్ లీడర్స్ కమిటీ,నాయకులు జాన్ వెస్లీ, పాస్టర్ సుధాకర్,లు పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవ గుణాన్ని అలవాటు చేసుకోవాలని పెళ్లి రోజులు, పుట్టిన రోజులు, వృధా ఖర్చు పెట్టకుండా నిరుపేదలకు సహాయ సేవ కార్యక్రమాలు చేపట్టాలని యువతకు వారు పిలుపునిచ్చారు.హెచ్ ఎం టి రమేష్,మాట్లాడుతూ బనిశెట్టి విజయ పుట్టినరోజు, విద్యార్థుల మధ్య జరుపుకోవడం వారికి కావాల్సిన సహాయం అందించడం తో ఆనందం వ్యక్తం చేశారు.పిడిఎస్ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు బనిశెట్టి విజయ వెంకటేష్ లు మాట్లాడుతూ పిల్లలు సెల్ ఫోన్ కు దూరంగా ఉండాలని ఉదయమే లేసి చదువుకోవాలని రన్నింగ్ వ్యాయామాలు చేయాలని సేవ గుణాన్ని అలవాటు చేసుకోవాలని కష్టపడి పట్టుదలతో చదువుకోవాలని తల్లిదండ్రులకు సమాజానికి దేశానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. రాబోయే రోజుల్లో,ఆ దేవుడి దయ,ప్రజల దీవెనలు,మాకు ఉంటే,ప్రపంచమంతా సేవ కార్యక్రమం చేపట్టతామని వారన్నారు.ఈ కార్యక్రమానికి ఎం కపిల్,జే జోష్న, వల్లందాస్ కల్పన,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## యువ న్యాయవాదులకు ఆన్ లైన్ శిక్షణ



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా) ఆగష్టు 7,అక్షరం న్యూస్.**
సుల్తానాబాద్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ మార్గదర్శకత్వంలో టి.పి.సి.సి. లీగల్ సెల్ వైస్ చైర్మన్ కమలాకర్ ఆధ్వరంలో ఏర్పాటు చేసిన అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పరీక్ష కు హాజరుకానున్న యువ న్యాయవాదులకు ఉచిత ఆన్ లైన్ శిక్షణకు సంబంధించిన పోస్టర్, కరపత్రాలను గురువారం బార్ అసోసియేషన్ కార్యాలయంలో టిపిసిసి లీగల్ సెల్ కన్వీనర్ యం.వరలక్ష్మి న్యాయవాదులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వరలక్ష్మి మాట్లాడుతూ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పరీక్ష హాజరు కానున్న యువ న్యాయ వాదులకు టీపీసీసీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో రెండు నెలలు ఉచిత ఆన్ లైన్ శిక్షణ అందిస్తోందని, ఈ సదవకాశాన్ని యువ న్యాయ వాదులు వినియోగించు కోవాలని కోరారు. ఆసక్తి గల న్యాయవాదులు ప్రోగ్రాం కోఆర్డినేటర్ అభిలాష్ ఆశ్రిత్ మొబైల్ నెంబర్ 9133035555 కు తెలంగాణ బార్ కౌన్సిల్ గుర్తింపు కార్డుతో పంపించి ఆగస్టు 10 లోపు రిజిస్ట్రేషన్ చేయించుకోగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అధ్యక్షులు మేకల. తిరుపతి రెడ్డి, జనరల్ సెక్రెటరీ భూమయ్య, వైస్ ప్రెసిడెంట్ అవునూరి సత్యనారాయణ, కమిటీ సభ్యులు, రుద్రారపు నర్సయ్య, జోగుల రమేష్, పెగడ శ్యామసుందర్, ఆవుల శివకృష్ణ, రవికిరణ్, కరుణాకర్, స్నేహ తో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

# పద్మశాలీలు రాజకీయంగా రాణించాలి

## ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు.



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా) ఆగష్టు 7,అక్షరం న్యూస్.**
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పద్మశాలీలు పోటీ చేసి రాజకీయంగా రాణించాలని జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు వేముల రాంమూర్తి అన్నారు. పద్మశాలీల ఆత్మ గౌరవ దినోత్సవమైన జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు గుండా మురళి ఆధ్వర్యంలో పూసాల రోడ్ లో చేనేత కార్మికులను సన్మానించి,స్వీట్లు పంపిణీ చేసి చేనేత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు వేముల రామ్మూర్తి, ప్రధాన కార్యదర్శి అయిల రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు సాయిరి మహేందర్ లు మాట్లాడుతూ ఓదెల దేవస్థాన చైర్మన్ గా చీకట్ల మొండయ్య, డైరెక్టర్ గా సామల యమున లకు నియామకానికి అవకాశం కల్పించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కు మండల పద్మశాలీ సంఘం పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. చేనేత కార్మికులకు ఆదుకోవాలని , ప్రభుత్వ పరంగా అమలయ్యే సంక్షేమ పథకాలను చేనేత కార్మికులకు అందించాలని కోరారు.జిల్లా పద్మశాలి సంఘం చేనేత కార్మికులకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం చేనేత కార్మికులను, మహిళలను నేత వస్త్రాలతో ఘనంగా సత్కరించారు. సుల్తానాబాద్ మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ డైరెక్టర్ సామల యమున –హరికృష్ణ దంపతులను సత్కరించారు . ఈ కార్యక్రమంలో మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు గుండా మురళి, ప్రధాన కార్యదర్శి తుమ్మ రాములు, పోపా జిల్లా కార్యదర్శి సామల రాజేంద్ర ప్రసాద్, జిల్లా ప్రచార కార్యదర్శి గాదాసు రవి, జిల్లా సంఘం నాయకులు పెగడ పరశురాములు, ఆడెపు చంద్రమౌళి, చిప్ప భాస్కర్, భూర్ల ధనుంజయ్, ఎజిపి దూడం ఆంజనేయులు, లయన్స్ క్లబ్ ప్రతినిధి మాటేటి శ్రీనివాస్, రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయుడు దూడం రమేష్, వర్తక సంఘం నాయకులు వెంగళ లింగమూర్తి, సుంక చంద్రయ్య, కామని వెంకట రమణ, ఎలిగేటీ రమేష్, పెగడ శ్యాం సుందర్, గోలి శ్రీనివాస్, మేరుగు వెంకటేష్, సుంక మహేష్, ఎల్లే రాజు, దూడం లింగమూర్తి, వెంగళ భిక్షపతి, వల్స చందు , కామని సురేష్ లతో పాటు పెద్ద సంఖ్యలో నేత కార్మికులు, మహిళలు పాల్గొన్నారు.

# చెట్టుకు బొట్టు పెట్టి.. హారతిచ్చి.. రాఖీ కట్టిన మహిళలు..!

**- పెద్దపల్లి జిల్లాలోని ఎన్టీపీసీలో వినూత్నంగా వృక్షాబంధన్**


**- చెట్లకు రాఖీలు కట్టిన శ్రీ సీతారామ సేవా సమితి మహిళలు**



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రక్షాబంధన్ అంటే అన్నా-చెల్లెల మధ్య అనుబంధానికి ఓ రూపం. అన్నదమ్ములకు రాఖీ కట్టి.. కలకాలం రక్షణగా ఉండాలని, అన్నదమ్ముల నుంచి రక్షణ కోరుకుంటారు ఆడపడుచులు. కానీ.. పెద్దపల్లి జిల్లా ఎన్టీపీసీ అన్నపూర్ణ కాలనీలో మాత్రం ప్రకృతి ప్రేమికులు వృక్షాబంధన్ నిర్వహించారు. శ్రీ సీతారామ సేవా సమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ ఆధ్వర్యంలో గురువారం చెట్లకు రాఖీలు కట్టి పర్యావరణాన్ని పరిరక్షణకు పిలుపునిచారు. చెట్ల పరిరక్షణకు వినూత్న సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా గోలివాడ చంద్రకళ మాట్లాడుతూ... గత ఐదేళ్లుగా పర్యావరణ పరిరక్షణ కోసం ప్రజల్లో అవగాహన కల్పించాలని ప్రతి రక్షా బంధన్ వేడుకల్లో వృక్షా బంధన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మనకు ప్రాణ వాయువును ఇచ్చే చెట్లు, వృక్షాలను పరిరక్షించుకుంటూ.. పర్యావరణాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణకు తోడ్పడే చెట్లను మనిషి అభివృద్ధి పేరిట నరికివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ప్రకృతి ప్రకోపానికి గురవుతున్నారన్నారు. చెట్లు లేకపోతే జరిగే నష్టాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంది సుజాత, బిల్లా శ్రీదేవి, కొండు రమాదేవి, కటుకూరి శాంతి, స్వప్న, విజయ, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## సాయి సుదీక్ష కు 43 వ నెల చెక్‌ను అందజేసినా సేవా స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 41వ డివిజన్ గాంధీనగర్ కు చెందిన గద్దల అనిల్ కుమార్ కుమార్తె సాయి సుదీక్షకు 42 నెలల నుండి ప్రతినెల మొదటి వారంలో 2000 రూపాయల ప్యాకెట్ మనీ అందజేస్తున్న విషయం తెలిసిందే అందులో బాగంగా గురువారం రోజున సేవా స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ గోదావరిఖని గాంధీ నగర్ లోని విద్యార్థిని ఇంటి వద్దకు వెళ్లి సాయి సుదీక్ష తండ్రి గద్దల అనిల్ కుమార్ కు 2000 రూపాయల చెక్ ను అందజేశారు. అనంతరం మల్లేష్ మాట్లాడుతూ గత 42నెలల నుండి సేవా స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులందరి సహకారంతో సాయి సుదీక్ష కు ప్రతినెల మొదటి వారంలో 2000 రూపాయలు అందజేయడం జరుగుతున్నదని, విద్యార్థిని సాయి సుదీక్ష చదువు పూర్తి అయ్యేంతవరకు ఫౌండేషన్ సభ్యులందరి సహకారంతో ప్యాకెట్ మనీ అందిస్తామని మల్లేష్ అన్నారు. నేను చేస్తున్న సేవా కార్యక్రమాలకు సహకారం అందిస్తున్న ప్రతి ఒక్క ఫౌండేషన్ సభ్యులందరికీ పేరుపేరునా విద్యార్థిని సాయి సుదీక్ష తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని సేవా స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ అన్నారు.

# రామగుండంలో విమానాశ్రయంఏర్పాటు చేయాలి

**....కేంద్ర పౌర విమానాయ శాఖ మంత్రి ఎర్రం రామ్మోహన్ నాయుడుకు విజ్ఞప్తి**

**.... ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్**



**పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 7 అక్షరం న్యూస్**

ఎంతోకాలంగా ఎదురుచూస్తున్నటువంటి పెద్దపల్లి జిల్లా రామగుండంలోని అంతర్గం మండలంలో విమానాశ్రయ నిర్మాణానికి తగిన అనుమతులు ఇవ్వాలని గురువారం రోజున న్యూఢిల్లీలో కేంద్ర పౌర విమానాయ శాఖ మంత్రి ఎర్రం రామ్మోహన్ నాయుడు ఎమ్మెల్యేలు శ్రీ. చింతకుంట విజయరమణ రావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ కలిసి విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ మేరకు వారు కేంద్ర మంత్రికి వినతిపత్రం సమర్పించారు. విమానాశ్రయం ఏర్పాటుకు ఇక్కడ ఎంతో అనువైన ప్రాంతంగా ఉంది. దాదాపు 500 ఎకరాల భూములు అందుబాటులో ఉన్నాయని, దీనికి సమీపంలో ఒక ప్రైవేట్ విమానాశ్రయం కూడా ఉన్నందున పౌర విమానాయా శాఖ విమానాశ్రయం ఏర్పాటుకు అనువైన ప్రాంతంగా ఇది దోహదపడుతుందన్నారు. పెద్దపల్లి జిల్లా రామగుండం ప్రాంతం పారిశ్రామికంగా ఎంతో ఎత్తుకు ఎదిగిందని, మాంచెస్టర్ ఆఫ్ ఇండియా గా పేరుగాంచిందని, అందువల్ల ఇక్కడ విమానాశ్రయం ప్రాధాన్యత ఎంతో ఉందన్నారు. రామగుండంలో సింగరేణి బొగ్గు గనులతో పాటు ఎన్టిపిసి, ఎరువుల కర్మాగారం వంటి ఎన్నో పరిశ్రమలు ఉండడంతో అధిక జనాభాతో పాటు ఉద్యోగులు, కార్మికులు, వివిధ వర్గాల వారి నివాసాల వల్ల వ్యాపార అభివృద్ధి, పారిశ్రామిక అభివృద్ధి చెందుతుందని లేఖలో పేర్కొన్నారు. ఇక్కడ విమానాశ్రయం ఏర్పడితే దేశంలోని పలు ప్రాంతాలకు కనెక్టివిటీ పెరిగి ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని చెప్పారు. పెట్టుబడులకు అవకాశాలు పెరుగుతాయని, ఆర్థిక అభివృద్ధి పెరుగుతుందన్నారు. రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని, విమాన ప్రయాణం వల్ల సమయభావం, దూరం తగ్గుతాయి అన్నారు. విమానాశ్రయం ఏర్పాటు వల్ల పరిశ్రమలకు మెరుగైన లాజిస్టిక్స్ మరియు చలనశీలతను కల్పిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక అభివృద్ధిలో రామగుండం నియోజకవర్గం ప్రాధాన్యతను, తద్వారా అవసరాలను గుర్తించి విమానాశ్రయం ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని ఎమ్మెల్యేలు కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఇందుకు కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు.

# రాబోయే 6 నెలలో 1000 మంది యువతకు నాణ్యమైన ఉపాధి కల్పించేలా చర్యలు

**....జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష టాస్క్ సెంటర్ ద్వారా అందించే కోర్సులో గురించి విస్తృత ప్రచారం కల్పించాలి**

**యువతకు ఉపాధి కల్పన పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు-07 అక్షరం న్యూస్**

రాబోయే 6 నెలల కాలంలో పెద్దపల్లి జిల్లాకు 1000 మంది యువతకు నాణ్యమైన ఉపాధి కల్పించేలా కార్యాచరణ అమలు చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష యువతకు ఉపాధి కల్పన పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి రాబోయే 6 నెలల కాలంలో మన పెద్దపల్లి జిల్లాలో 1000 మంది యువతకు నాణ్యమైన ఉపాధి కల్పించడమే లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. పరిశ్రమల శాఖ, బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, వివిధ శాఖల పరిధిలో సమన్వయంతో వివిధ కార్యక్రమాలను అమలు చేసి ఉపాధి కల్పించాలని అన్నారు. యువతకు నాణ్యమైన ఉపాధి అవకాశాలు సృష్టించేందుకు అవసరమైన నైపుణ్య శిక్షణ కోసం నిధులు, లాజిస్టిక్స్ ఇతర సౌకర్యాల కల్పనకు జిల్లా కలెక్టరేట్ నుంచి సంపూర్ణ సహకారం అందించడం జరుగుతుందని అన్నారు. పెద్దపల్లి టాస్క్ సెంటర్ లో వివిధ కోర్సులు నేర్చుకున్న యువతకు 7 లక్షల ప్యాకేజీ తో ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. టాస్క్ కేంద్రం లో చేపట్టిన వివిధ కోర్సుల గురించి ప్రజలకు సమాచారం లేనందున, వీటిలో నమోదు చేసుకునే యువత స్పందన తక్కువగా ఉందని అన్నారు. టాస్క్ సెంటర్ లో అందించే వివిధ కోర్సులు, వాటి రిజిస్ట్రేషన్, ఉపాధి అవకాశాల పై విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. యువతకు వివిధ నైపుణ్యాలలో శిక్షణ అందించి నాణ్యమైన ఉపాధి అవకాశాలు చూపించే వివిధ శిక్షణ సంస్థలకు సంపూర్ణ సహకారం కూడా పెద్దపల్లి జిల్లా యంత్రాంగం తరపున అందిస్తామని, మన జిల్లా కు మాత్రమే పరిమితం కాకుండా హైదరాబాదులో ఉన్న శిక్షణ సంస్థలను కూడా పరిశీలించి అక్కడ మన జిల్లా యువతకు శిక్షణ ఇప్పించి ఉద్యోగ అవకాశాల కల్పన సాధ్యసాధ్యాల పై నివేదిక అందించాలని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ శాఖ పరిధిలోని ఎరువులు, విత్తనాల షాపు ఏర్పాటుకు అవకాశం ఉన్నచోట కల్పించాలని అన్నారు. డ్రోన్ వంటి ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ సాగు ఉత్పత్తి పెంపు అవకాశాలు పరిశీలించాలని, దీనిలో యువతకు ఉపాధి అవకాశాల కల్పనపై స్టడీ చేయాలని అన్నారు. న్యాక్ ఆధ్వర్యంలో శశి ప్రీతం అకాడమీ ద్వారా అందించే సినిమాటోగ్రఫీ, సౌండింగ్, వీడియో ఎడిటింగ్, డబ్బింగ్ వంటి వివిధ కోర్సులలో ఆసక్తిగల యువతకు శిక్షణ అందించి ఉపాధి కల్పించే అవకాశం పరిశీలించి నివేదిక తయారు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్, జిల్లా వ్యవసాయ అధికారి, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## ఎన్టిపిసి, రామగుండంలలో క్యూబా సంఘీభావ నిధి సేకరణ

**సామ్రాజ్యవాద అమెరికా క్యూబాపై విధించిన ఆంక్షలు తొలగించాలి! -క్యూబా ప్రజలను ఆదుకోవడానికి విరాళాలు ఇవ్వండి!లి : ఎన్ బిక్షపతి సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు**

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



అమెరికా నిర్బంధానికి వ్యతిరేకంగా పోరాడుతున్న క్యూబా ప్రజలకు అండగా ఉండి, కార్మిక వర్గ అంతర్జాతీయతను చాటడంలో భాగంగా సిఐటియు రాష్ట్ర కమిటీ 2025 ఆగస్టు 2 నుండి 10 వరకు క్యూబా సంఘీభావ నిధిని కార్మిక వర్గంలో వసూలు చేయాలని పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో భాగంగా సిఐటియు ఎన్ టి పి సి రామగుండం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో గురువారం రామగుండం, ఎన్టిపిసి వివిధ ఏరియాలలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులలో క్యూబా సంఘీభావ నిధిని సేకరించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ బిక్షపతి, జిల్లా కోశాధికారి ఎం రామాచారి, ఏరియా కన్వీనర్ జి లక్ష్మారెడ్డి గారలు మాట్లాడుతూ, అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ నాయకత్వంలో అమెరికన్ సామ్రాజ్యవాదం ప్రపంచ దేశాలపై అధిక సుంకాల పేరుతో దాడి చేస్తున్నది. అమెరికా విధించిన ఆంక్షలకు వ్యతిరేకంగా కేవలం 60 మైళ్ళ దూరంలోనే ఉన్న సోషలిస్టు దేశమైన క్యూబా గత 60 ఏళ్లుగా పోరాడుతుంది. ఐనా పోరాడుతూనే ఉచిత విద్యా, ఉచిత ఆరోగ్యం గ్యారెంటీ చేస్తూనే ఉంది. సామ్రాజ్యవాద అమెరికా విధిస్తున్న దిగ్బంధనం వల్ల ముడి సరుకులు అందక విద్యుత్ ఉత్పత్తి, సరఫరా లో అంతరాయం, పరిశ్రమలు ఉత్పత్తి చేయలేని పరిస్థితిలో ఉన్నాయి. అత్యవసర మందులు ఉత్పత్తి చేయలేకపోతున్నది. ఫలితంగా ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఆహారం, ఇంధనం ముడి సరుకులు తదితర అనేకం క్యూబాకు అందకుండా ఆర్థిక దిగ్బంధనాన్ని విధిస్తున్నది. ఇలాంటి కఠిన పరిస్థితులలో ఉన్న క్యూబా కార్మికులు, ప్రజలను ఆదుకోవడానికి సిఐటియుగా తన కార్మిక వర్గ అంతర్జాతీయతత్వము చాటుకోవడంలో భాగంగా క్యూబా సహాయ నిధిని సేకరించి ఆదుకోవాలని చూస్తుంది. అందుకే క్యూబా సహాయ నిధికి విరాళాలు ఇచ్చిన మున్సిపల్ కార్మికులందరికీ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ నిధి సేకరణ ఈనెల 10వ తారీకు వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ బిక్షపతి, జిల్లా కోశాధికారి రామాచారి, ఎన్టిపిసి రామగుండం ఏరియా కమిటీ కన్వీనర్ గీట్ల లక్ష్మారెడ్డి, సిఐటియు నాయకులు అక్కపాక శంకర్, రాణి లక్ష్మయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై సమీక్ష



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 07 అక్షరం న్యూస్ :**

79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు సంబంధిత అధికారులతో గురువారం జీ.యం కార్యాలయం నందు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఆగస్టు 15న నిర్వహించే 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జి.ఎం కార్యాలయాల ఆవరణ లో ఘనంగా నిర్వహించనునట్లు వారు తెలిపారు. మొదట జాతీయ జండా ఆవిష్కరణ, సెక్యూరిటీ సిబ్బందిచే గౌరవ వందనం అనంతరం ఏరియా నుండి ఎంపికైన ఉత్తమ ఉద్యోగులకు సన్మాన కార్యక్రమము, తదుపరి పాఠశాల విధార్థిని విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు తెలిపారు. వేడుకలకు వచ్చే వారికి కావలసిన ఏర్పాట్లు చేయాలని ఏరియా అధికారులకు సూచించారు. అలాగే ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతమయ్యేలా చూడాలని వారు కోరారు.కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖర బాబు, ఎస్వోటుజియంలు బండి సత్య నారాయణ, యం.రామ్మోహన్, ప్రాజెక్ట్ అధికారులు సి.హెచ్. వెంకటరమణ, జె.రాజశేఖర్, ప్రవీణ్ వి ఫాంటింగ్, విభాగాధిపతులు బానుప్రసాద రావు, డి.జనార్ధన రెడ్డి, రాజేంద్ర కుమార్, బి.వి.సత్యనారాయణ, కాశీ విశ్వేశ్వర రావు, బి.సుదర్శనం, కళ్యాణ్ చక్రవర్తి, ఉదయ్ భాస్కర్, చంద్రశేఖర్ లతో పాటు వివిధ విభాగాల అధిపతులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీ నిధి నిధుల దుర్వినియోగానికి పాల్పడితే చట్ట పరమైన చర్యలు

**: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష హెచ్చరిక ...స్త్రీ నిధి, బ్యాంకు రుణల చెల్లింపు పై సమీక్షా**

**పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 7 అక్షరం న్యూస్**



జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్త్రీ నిధి లో నిధుల దుర్వినియోగం పైన సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు.ఇందులో దుర్వినియోగం చేసిన వివో ఏ లు, ఓ బీ లు, సంబంధిత సి సి, స్త్రీ నిధి సిబ్బంది పాల్గొన్నారు.ఇట్టి దుర్వినియోగం చేసిన వి ఓ ఏ, ఓ బి లను, దుర్వినియోగం చేసిన మొత్తాలను 15 రోజుల లో తిరిగి చెల్లించాలని లేనిచో రెవెన్యూ రికవరీ చట్టం ఆస్తులు జప్తు చేస్తామని,చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇక నుండి ప్రతీ గ్రామ సంఘాలలో, మహిళా స్వశక్తి సంఘాలు స్త్రీ నిధి లో ఖచ్చితంగా పారదర్శకంగా ఉండాలనీ, పర్యవేక్షణ చేయాలని, రికార్డులు మెయింటైన్ చేయాలని సమస్త సిబ్బంది నీ ఆదేశించారు..ఇందులో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీ కాళిందినీ , అదనపు డి ఆర్ డి ఓ . రవీందర్ , స్త్రీ నిధి రీజనల్ మేనేజర్ దుర్గ ప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు



**... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి లో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ సీజ్**

**పెద్దపల్లి , ప్రతినిధి ఆగస్టు-07 అక్షరం న్యూస్**

అక్రమ ఇసుక రవాణా చేసే వారి పట్ల అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామ శివారులో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను పట్టుకొని సీజ్ చేయడం జరిగిందని అన్నారు. పక్కా సమాచారంతో ట్రాక్టర్ సీజ్ చేసిన పోలీసు సిబ్బంది, రెవెన్యూ అధికారులను కలెక్టర్ అభినందించారు. జిల్లాలో అక్రమ ఇసుక రవాణా కు పాల్పడే వారి పట్ల అత్యంత కఠినంగా వ్యవహరిస్తామని, నిబంధనలకు లోబడి అనుమతి ఉన్న వారు మాత్రమే ఇసుక రవాణా చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

## ఎన్టిపిసి కృష్ణా నగర్‌లో తడి చెత్త పొడి చెత్త పై అవగాహన కల్పించిన మున్సిపల్ అధికారులు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా గురువారం రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహించారు. ఎన్ టి పి సి కృష్ణా నగర్ లో ఇంటింటా తిరుగుతూ తడి చెత్త పొడి పొడి చెత్త వేరు చేయడం పై అవగాహన కల్పించారు . ఫైవ్ ఇంక్లైన్ వద్ద నాలా లో పూడిక తొలగించారు . కొత్త భవనాలకు ఆస్తి పన్ను మధింపు చేశారు . ఈ కార్యక్రమాల్లో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , ఆర్ ఓ ఆంజనేయులు , ఆర్ ఐ శంకర్ రావు , సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్ , నాగ భూషణం, మెప్మా , మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులు దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కరించాలి

– ఐఎన్టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఆగస్టు 07 అక్షరం న్యూస్:**
ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర మినిమం వెజ్ బోర్డ్ చైర్మన్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు గురువారం అర్జీ-3 ఏరియాలోని అన్ని మైన్ మరియు డిపార్ట్మెంట్ లలో సింగరేణి కార్మికులు దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కరించాలని యాజమాన్యానికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం కోట రవీందర్ రెడ్డి మాట్లాడుతూ సింగరేణిలో కార్మికులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారు. ముఖ్యంగా ఈ క్రింది సమస్యల సాధనకై ఐఎన్టియుసి గతం నుండి పోరాటం చేస్తున్నది.మెడికల్ అటెండెన్స్ రూల్స్ ను మార్చాలి.జులై 31న జరిగిన మెడికల్ బోర్డు లో కార్మిక లోకానికి తీవ్ర అన్యాయం జరిగిందని ఐఎన్టియుసి భావిస్తున్నది అందువలన ఆ బోర్డును రద్దుచేసి తిరిగి నిర్వహించాలని కోరుతున్నాం.అండర్ గ్రౌండ్లో అన్ఫిట్ అయిన మైనింగ్ స్టాఫ్, ట్రేడ్ మెన్ మరియు ఈపి ఆపరేటర్లకు సర్ఫేస్లో సూటబుల్ జాబ్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం.ఎన్నో ఏళ్ల నాటి సొంతింటి కలను నిజం చేయడానికి తగు చర్యలు తీసుకోవాలని,కార్మికుడి సంవత్సర జీవితంలో మూడు నెలలు ఇన్కమ్ టాక్స్ కట్టడానికే సరిపోతున్నది అందువలన కనీసం అధికారుల లాగా పేర్క్ పై ఇన్కమ్ టాక్స్ మాఫీ చేయాలని,సింగరేణిలో రానున్న కొద్ది సంవత్సరాల్లో అనేక భూగర్భగనులు మూతపడే అవకాశం ఉన్నందున తక్షణం నూతన గనుల ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని, సేఫ్టీ ట్రైపాడ్ సమావేశాలు గత 18 నెలల నుండి జరగకపోవడం వలన రక్షణ విషయంలో వెనుకబడినట్లుగా భావిస్తున్నాం. ఈ మధ్యకాలంలో జరుగుతున్న ప్రమాదలే దీనికి నిదర్శనం. ఈ ప్రమాదాల నివారణకై వెంటనే సేఫ్టీ ట్రైపాడ్ మీటింగ్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాం.ఏరియాలో చాలా కోటర్లు శిథిలావస్థకు చేరినందున వెంటనే నూతన కోటర్ల నిర్మాణానికి



చర్యలు తీసుకోవాలని,నూతన బదిలీ విధానం కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నందున ఈ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని,మెరుగైన క్యాడర్ స్కీమ్ విధానాన్ని ప్రవేశపెట్టి నూతన ప్రమోషన్ పాలసీని తీసుకురావాలని,ఏరియా ఆసుపత్రులలో నాణ్యమైన మందులు అందుబాటులో ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం రిఫరల్ సిస్టంను మార్చలని మైన్ యాక్సిడెంట్ అయినప్పుడు యాక్సిడెంట్కు గురైన కార్మికుడిని ముందుగా డిస్పెన్సరీకి తీసుకువెళ్లడం తర్వాత ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లడం తర్వాత రిఫరల్ చేయడంతో చాలా సమయం వృధా అయి విలువైన ప్రాణాలను కోల్పోతున్నందున ప్రమాదం జరిగిన వెంటనే ఏరియా ఆసుపత్రి నుండే డైరెక్టుగా రిఫరల్ చేసేలా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.35 శాతం లాభాల వాటాను వెంటనే ప్రకటించాలని,ఎన్నో ఏళ్లుగా కార్మికులు ఎదుర్కొంటున్న మారుపేరుల సమస్యను వెంటనే తీర్చాలని, వివిధ కారణాల వలన ఉద్యోగాలను కోల్పోయిన డిస్మిస్డ్ కార్మికులకు మరొక అవకాశం ఇవ్వాలని కోరారు.విజిలెన్స్ విభాగంలో దాదాపు 3700 కేసులు పెండింగ్లో ఉన్నందున కార్మికులు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నందున లోక్ అదాలత్ ను ఏర్పాటు చేసి ఈ కేసులను ఒకేసారి పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవాలని,మహిళా కార్మికుల ప్రత్యేక అవసరాల దృశ్య అన్ని గనులు మరియు విభాగాల్లో ప్రత్యేక టాయిలెట్స్ మరియు రెస్టు రూమ్లు ఇతర సదుపాయాలను ఏర్పాటు చేయాలని వరు కోరారు..పై సమస్యల పరిష్కారానికి తగు చర్యలను వెంటనే తీసుకొని సింగరేణి కార్మిక లోకానికి న్యాయం చేయాలని కోరుతున్నాం.ఈ కార్యక్రమంలో పిట్ సెక్రటరీ రామిడ్ల మనోహర్, కె న్ చారి, సెంట్రల్ కమిటీ నాయకులు అల్లంకి రామారావు,ఉయ్యాల కుమారస్వామి,బ్రాంచ్ కమిటీ,రెసిడెంటల్ కమిటీ,పిట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బాల సదనం లోని పిల్లల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి ప్రాంతంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు-07 అక్షరం న్యూస్**
బాల సదనం పిల్లల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు. గురువారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి పెద్దపల్లి ప్రాంతంలో విస్తృతంగా పర్యటించారు. లిపెద్దపల్లి మండలం చందంపల్లి బస్తి దావాఖానా, బాల సదనం, రంగంపల్లి లోని సఖి సెంటర్, ఓదెల మండలంలోని కొలునూరు పి.హెచ్.సి. నిలి కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,లి బస్తీ దావాఖానాలో ఔట్ పేషెంట్ సేవలు బాగా రగాలని అన్నారు. డెంగ్యూ, మల్లేరియా ఇలాంటి వ్యాధి లక్షణాలు గలవారికి తప్పనిసరిగా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. లిబాల సదనంలోనిలి పిల్లల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రతి పిల్లవాడు పాఠశాలలకు వెళ్లేలా చూడాలని, పిల్లల విద్యా ప్రమాణాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, చదువులో ముందు ఉండేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. లిసఖి కేంద్రంలి ను ఆశ్రయించిన గృహహింస, ఫోక్సో కేసు, వివిధ సమస్యల్లో ఉన్న బాధితులను రెగ్యులర్ గా ఫాలో అప్ చేయాలని అన్నారు. పోలీసు అధికారులతో సహకరించుకుంటూ ప్రతి కేసు సత్వరంగా పరిష్కారం అయ్యేలా చూడాలని అన్నారు. అనంతరం ఓదెల మండలం కొలనూరు లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెరగాలని, గర్భిణీ మహిళలకు ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ 100 శాతం చేయాలని, పి.హెచ్.సి లో పైకప్పు మరమ్మత్తు పనులు చేపట్టాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్, పీ.హెచ్.సి. డాక్టర్లు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## పలు రైళ్ల హోల్టింగ్ పునరుద్ధరణ చేయాలని రైల్వే శాఖ సహాయ మంత్రి ని కలిసిన ఎంపీ.



మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 7/అక్షరం న్యూస్
కేసముద్రం మండలం పలు రైళ్ల హల్టింగ్ మరియు గతంలో హోల్టింగ్ ఉన్న రైళ్లను పునరుద్ధరణ చేయాలని కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి రణ్వీత్ సింగ్ ని కలిసిన మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్. గురువారం ఢిల్లీలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ ని మర్యాద పూర్వకంగా కలిసిన కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు,వారు ఎంపీ బలరాం నాయక్ ని కలిసి కేసముద్రం మండలం పలు రైళ్ల హల్టింగ్ మరియు గతంలో హోల్టింగ్ ఉన్న రైళ్లను పునరుద్ధరణ విషయం గురించి చర్చించారు. అనంతరం ఎంపీ బలరాం నాయక్ తో నాగేశ్వరావు కలిసి కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి రణ్వీత్ సింగ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.గతంలో కేసముద్రం రైల్వేస్టేషన్లో హోల్టింగ్ కలిగి ఉండే బీదర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్,పద్మావతి ఎక్స్ప్రెస్ (అప్),కరీంనగర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్,సాయినగర్ షిర్డీ అప్,సాయినగర్ షిర్డీ వీక్లీ ఎక్స్ప్రెస్,మణుగూరు ఎక్స్ప్రెస్, మచిలీపట్నం ఎక్స్ప్రెస్ లను పునరుద్ధరించాలని కోరారు.అదే విధంగా ముఖ్యంగా ఆ ప్రాంత ప్రజల అవసరాలకు అనుగుణంగా నాగర్ సోల్ ఎక్స్ ప్రెస్,ఇంటర్సిటీ ఎక్స్ ప్రెస్ ఈ రెండు రైళ్లు కేసముద్రంలో హోల్టింగ్ ఇప్పిస్తే హైదరాబాద్ కు వెళ్లే ప్రయాణీలకు సౌకర్యంగా ఉంటుంది అని అన్నారు.రద్దు చేసిన ప్యాసింజర్ రైళ్లను పునరుద్ధరణ చేయాలని రైల్వే శాఖ సహాయ మంత్రినీ కోరారు.


## ఐ.టి.ఐ.అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ను సందర్శించిన విద్యార్థులు



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా) ఆగస్టు 7, అక్షరం న్యూస్.**
పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఐ.టి.ఐ. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు సందర్శించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు వాహనాల తయారీ, వాటి ఉపయోగాలను పరికరాలను అమర్చే విధానాలను ప్రత్యక్షంగా త్రీడీ పెయింటింగ్ విధానాన్ని వీక్షించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ విద్యార్థులు ఐటిఐ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను సందర్శించడం వలన విద్యార్థులు వివిధ కెరీర్ ఎంపికలను అన్వేషించవచ్చునీ వారికి ఏది బాగా సరిపోతుందో తెలుసుకోవచ్చని,పరిశ్రమలో ఉపయోగించే కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలుసుకోవడం ద్వారా, విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవచ్చని అన్నారు. కొన్నిసార్లు, పరిశ్రమ సందర్శనల ద్వారా, విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కూడా లభిస్తాయని. ఐటిఐ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ విద్యార్థులకు సందర్శనలు వారి చదువు, కెరీర్ కోసం ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు.విద్యార్థులు మాట్లాడుతూ ఈ సెంటర్ ను సందర్శించే వరకు ఐటిఐ లో ఇంత గొప్ప అవకాశం,టెక్నాలజీ ఉందని తెలుసుకున్నామన్నారు.ఈ గొప్ప అవకాశాన్ని కల్పించిన పాఠశాల ప్రిన్సిపాల్ మాటేటి కృష్ణప్రియ,కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి, ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఏటీసీ సెంటర్ కోఆర్డినేటర్లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఐపీఎస్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## బస్టాండ్కు మరమ్మత్తులు చేపియ్యండి

– ఆర్జి- 3 జిఎం కు వినతిపత్రం అందజేసిన మాజీ ఎంపీటీసీ



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 07 అక్షరం న్యూస్:**
రామగిరి మండలం పన్నూరు గ్రామపంచాయతీ పరిధిలోని పన్నూర్ సెంటర్ వద్ద సింగరేణి సంస్థ నిర్మించిన బస్టాండ్ రోడ్డు వెడల్పు పనుల కారణంగా కిందికి దిగిపోవడం వల్ల వర్షాకాలంలో బస్టాండ్ మొత్తం నీటితో నిండిపోతుండడం,దీనివల్ల ప్రయాణికులు రాకపోకల్లో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే బస్టాండ్ కు మరమ్మతులు చూపించాలని గురువారం ఆర్జి- 3 జిఎం నరేంద్ర రావు కి వినతి పత్రం అందజేసిన పన్నూర్ తాజా మాజీ ఎంపీటీసీ చిందం మహేష్. ఈ సందర్భంగా జీఎం నరేంద్ర సుధాకార్ రావు మరమ్మత్తుల పనులు త్వరలోనే ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు.

## రామగుండంలో ప్రయాణికుల సౌకర్యార్థం రైళ్ల నిలుపుదల చేయాలని పెద్దపల్లి ఎంపీ కి విజ్ఞప్తి



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
రామగుండం రైల్వేస్టేషన్లో పలు ఎక్స్ప్రెస్ రైలు నిలుపుదల చేయాలని డివిజనల్ రైల్వే యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీ మెంబర్ రామగుండం కు చెందిన అనువాస శ్రీనివాస్ జీన్స్ పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశి కి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా అజిని ప్యాసింజర్ ట్రైన్ నెం. 17035 (బల్లార్షా %-% కాజీపేట) రైలు సికింద్రాబాద్ వరకు పొడిగించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఉదయం 4:20 నిమిషాలకు కాజీపేట రైల్వే స్టేషన్ చేరుకునే ఈ రైలు కనీసం 30 నిమిషాల వరకు సికింద్రాబాద్ వెళ్లే మార్గంలో కొనసాగిస్తే ప్రయాణికులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు.60 సంవత్సరాలు దాటి ఉన్న వృద్ధులకు రైలు టికెట్లపై ఇచ్చే రాయితీలు తిరిగి తీసివేయడంపై సీనియర్ సిటిజన్లకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని అధికారులు దృష్టికి తీసుకెళ్లారు.అలాగే గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో 150 కిలోమీటర్ల వరకు ఇంజిన్ పాసులు ఇవ్వబడిన సంగతి గుర్తు చేసుకుంటూ, ప్రస్తుత ప్రభుత్వం కూడా వర్కింగ్ %ఏ% పింషన్ పాసుదారులకు కనీసం 30 కిలోమీటర్ల వరకు పాస్ మంజూరు చేయాలని కోరారు.250 కిలోమీటర్ల వరకు ఇజ్జత్ పాసును మంజూరు చేయాలన్న విషయంపై కూడా అధికారులకు వినతిపత్రం అందించారు.రామగుండం నుంచి మంచిర్యాల వరకు రైలు మార్గ నిర్మాణం త్వరితగతిన చేపట్టాలని, అలాగే అధికారుల మధ్య చర్చలతో సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ అధ్యక్షులుగా మేకల మారుతి యాదవ్

– ఈనెల 11వ తేదీన జిల్లా ఉప గవర్నర్ చే ప్రమాణ స్వీకారం



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 07 అక్షరం న్యూస్:**
లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ 2025- 2026 నూతన కార్యవర్గాన్ని లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ రేకులపల్లి శశాంక,జోనల్ చైర్మన్ సాదుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మేకల మారుతి యాదవ్ ను లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అలాగే ప్రధాన కార్యదర్శిగా అబ్బు కేశవ రెడ్డి, కోశాధికారిగా కొప్పుల శ్రీపాద రావు, చీఫ్ కో ఆర్డినేటర్ గా మొల్మూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా కదారి కళాధర్ రెడ్డి, దుబ్బాక సత్య రెడ్డి, క్లబ్ అడ్మినిస్ట్రేటర్ గా డా.శరణ్య యాదవ్, ఎడ్యుకేషనల్ సర్వీస్ ఇంచార్జిగా జి.సత్యనారాయణ, మెంబర్షిప్ ఇంచార్జిగా కాటం సత్యం, మీడియా ఇంచార్జ్ గా పీవీ రావు, సోషల్ సర్వీస్ ఇంచార్జిగా టీవీ సురేష్ బాబు, క్లబ్ డైరెక్టర్ లుగా మిరియాల రాజి రెడ్డి,గంట వెంకటరమణ రెడ్డి,పున్నం మధుకర్ రెడ్డి,ఎల్లంకి రామారావు,బెల్లం శ్రీనివాస్, దొడ్ల శ్రీనివాస్, ఇ. లక్ష్మీ నారాయణ, జి. శ్రావణ్ కుమార్, గుండా శ్రీనివాస్, ఎలువక ఓదెలు,పరామకుషం శ్రీనివాస్ చారి లను ఎన్నుకోవడం జరిగింది. లయన్స్ క్లబ్ పెద ప్రజలకు సహాయం చేయ డంలో ముందు ఉంటుందని, సేవ చేయడం అనేది గొప్ప అవకాశం అని, సేవ కార్యక్రమాలు చే యాల నుకొనే వారు లయన్స్ క్లబ్ లో చేరితే మంచి గుర్తింపుతోపాటు, సమాజంలో గౌరవం ఏర్పడు తుందని తెలిపారు.నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలుపుతూ వీరికి ఆగస్ట్ 11న డిస్ట్రిక్ట్ ఉప గవర్నర్ గారిచే ప్రమాణ స్వీకారం చేపించడం జరుగుతుందని తెలిపారు, 2025-2026 లో పెద్ద పల్లి జిల్లాలోనే క్లబ్కి మీఅందరి సమిస్టికృషితో మంచిపేరు తీసుకురావాలని కోరుతున్నామని తెలిపారు.

## మధ్యాహ్న భోజన కార్మికులపై పోలీసుల దాడి నశించాలి

–జల్లే జయరాజు సిఐటియు మండల కార్యదర్శి

**మహబూబాబాద్/కేసముద్రం/ఆగస్టు 7/అక్షరం న్యూస్:-**
స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని గురువారం సిఐటియు ప్రజా సంఘాల కార్యాలయంలో ఎండి సలీమా అధ్యక్షతన మధ్యాహ్న భోజన కార్మికుల సమావేశం నిర్వహించడం అయినది.ఈ సమావేశాన్ని ఉద్దేశించి సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు మాట్లాడుతూ బుధవారం రోజున తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో హైదరాబాదులోని,స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనరేట్ ఎదుట శాంతియుతంగా ధర్నా నిర్వహిస్తున్న సందర్భంగా పోలీసులు మధ్యన భోజన కార్మికులను అడ్డుకున్న సందర్భంలో తొక్కిసలాటలో మహిళలకు గాయాల పాలై ఇబ్బందులకు గురైనరని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మేము అధికారంలోకి వస్తే మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు పదివేల రూపాయలు ఇస్తామని చెప్పి 18 నెలలు కావస్తున్న ఇప్పటివరకు ఇచ్చిన హామీలు అమలు చేయక పోవడం వల్ల మధ్యాహ్న భోజన కార్మికులు చలో హైదరాబాద్ బాట పట్టారని అన్నారు.

గత తొమ్మిది నెలలుగా కోడిగుడ్ల బిల్లులు రాక తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మికులకు నెలకు రూ.3000/రూపాయలు ప్రతి నెల నెల కూడా రావట్లేదని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీల్లో ఇచ్చిన ప్రకారంగా మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం నెలకు పదివేల రూపాయలు ఇవ్వాలని. కోడిగుడ్లు, గ్యాస్ సిలిండర్లు ప్రభుత్వమే సప్లై చేయాలని పెండింగ్లో ఉన్న




సమస్యలు తక్షణమే పరిష్కరించి ఒంట గదులు లేని చోట్ల వంట గదులు నిర్మించాలని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో స్కావెంజర్లుగా( స్వీపర్లుగా)పనులు చేస్తున్న వారికి ఫిక్స్ వేతనం నెలకు పదివేల రూపాయలు ఇవ్వాలని ,నెలనెలా వేతనాలు చెల్లించాలని, పెండింగ్ లో ఉన్న వేతనాలు తక్షణమే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఈ సందర్భంగా కేసముద్రం మండల మధ్యాహ్న భోజన కార్మికుల కన్వీనర్ కమిటీని ఎన్నుకోవడం అయినది. కన్వీనర్ గా వల్లందాస్ ప్రమీల,కో కన్వీనర్ గా ఎండి సలీమాను ఎన్నుకోవడమైనది. కమిటీ సభ్యులుగా కీర్తి సరిత, మెంతుల ఉపేంద్ర,నీలమ్మ, యాదమ్మ,స్వాతి, లక్ష్మి ని ఎన్నుకోవడం అయినది.

# రామగుండంలో బిజేపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు పర్యటన..! నూతన ఉత్సాహంలో బిజెపి శ్రేణులు

## వేద పండితుల మధ్య పూర్ణకుంభ స్వాగతం తట్ట చమ్మస్ బహుకరించిన బిజేపి రామగుండం ఇంచార్జీ కందుల సంధ్యారాణి..!

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎంపికైన రామచంద్రరావు రామగుండం పారిశ్రామిక ప్రాంతాన్ని సందర్శించడంతో బిజెపి శ్రేణుల్లో ఉత్సాహం నెలకొన్నది. ఆయనకు అడుగడుగునా రామగుండంలో బిజెపి నాయకులు స్వాగతం పలికే బ్రహ్మరథం పట్టారు. గతంలో బిజెపి అధ్యక్షులుగా ఉన్న నాయకులు అధ్యక్ష పదవి ఇచ్చే పట్టిన వెంటనే ఈ ప్రాంతానికి వచ్చిన సందర్భాలు తక్కువ.జిల్లాల పర్యటనలో భాగంగా స్థానిక శ్రీమయు గ్రాండ్ హొటల్లో బుధవారం రాత్రి ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి బిజేపి రాష్ట్ర అధ్యక్షులు లిఎన్ రామచందర్ రావు ముఖ్య అతిధులుగా హాజరైనారు.రాష్ట్ర అధ్యక్షులుగా పదవి బాధ్యతలు చేపట్టి మొట్టమొదటిసారిగా రామగుండం ప్రాంతానికి విచ్చేసిన అధ్యక్షుల వారికి రామగుండం ఇంచార్జీ కందుల సంధ్యారాణి పూర్ణకుంభ స్వాగతం పలికారు.సింగరేణి కార్మికుల గుర్తుగా కందుల సంధ్యారాణి బీఎంఎస్ నాయకుల ఆధ్వర్యంలో తట్టాచెమ్మస్ ను బహూకరించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ .రామగుండం పారిశ్రామిక ప్రాంతం లోని పలు పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికుల సమ స్యలు తెలుసుకునేందుకు మరోసారి రామగుండం లో పర్యటిస్తానని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు అన్నారు.

కుల వృత్తులను కాపాడేందుకు కేంద్రం ప్రయత్నిస్తున్నదని, కుల వృత్తుల వారిగా సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు.కేంద్ర పథకాలను అర్హులైన కుల వృత్తులు చేస్తున్న ప్రజలకు చేరేలా బీజేపీ శ్రేణులు కృషి చేయాలన్నారు.కుల వృత్తులన్నీ వెనుకబడిన కులాలకు చెందినవేనని, బీసీలకు మేలు చేసేందుకు మోదీ సర్కారు పని చేస్తోందని తెలిపారు.గత బీఆర్ఎస్ ప్రభు త్వం హయాంలో గొర్రెల పంపిణీ పేరుతో రూ.కోట్లు దుర్వినియోగం అయిందని ఆరోపిం చారు.ఈ సందర్భంగా సింగరేణి కార్మికుల గురించి మాట్లాడుతూ సింగరేణిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని అన్నారు..సింగరేణి కార్మికుల సమస్య లతోపాటు సంస్థ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై కోల్బెల్టు ప్రాంతంలో ప్రత్యేకంగా పర్యటిస్తానన్నారు. అన్ని వర్గాలకు అండగా ఉండే కేంద్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరికి న్యాయం చేసే విధంగా పనిచేస్తుందని వెల్లడించారు.ప్రజల సమ స్యలను గుర్తించి పనిచేస్తున్న మోదీ ప్రభుత్వంలోనే ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయ న్నారు...ఈ సందర్భంగా పలు కుల సంఘాలు, పార్టీ నాయకులు ఆయనను సన్మానించారు..ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చ జాతీయ కార్యదర్శి ఎస్ కుమార్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి, మాజీ ఎంపీ బొర్లకుంట వెంకటేష్, గోమాస శ్రీనివాస్,మాజీ జిల్లా అధ్యక్షులు చందు పట్ల సునీల్ రెడ్డి, బల్మూరి పనిత,మేరుగు హన్మంతుగౌడ్,నల్ల మనోహర్ రెడ్డి,చల్లా నారాయణ రెడ్డి,బిఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య, క్యాతం వెంకట రమణ,గాండ్ల ధర్మపురి,తోట కుమారస్వామి,పిడుగు కృష్ణ మరియు మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్, గుండబోయిన భూమయ్య,బోడకుంట సుభాష్,మేర్గు నరేష్,ఐత పవన్,ఆకుల శశి, ఊరగొండ అపర్ణ మరియు నాయకులు కోడూరి రమేష్,ముసుకుల భాస్కర్ రెడ్డి,మూకురి రాజు,జక్కుల నరహరి,అందె రాజకుమార్ చారి,జక్కుల పద్మ,కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.





## ఎయిడెడ్ పాఠశాల ఉపాధ్యాయుడు పాపి రెడ్డికి డాక్టరేట్ ప్రధానం

**పెద్దపల్లి టౌన్ ఆగష్టు 07 అక్షరం న్యూస్**



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ట్రినిటీ ఇంగ్లీష్ మీడియం ఎయిడెడ్ పాఠశాల హెచ్ఎం పాపిరెడ్డికి ద్రవిడ యూనివర్సిటీ నుండి ఫిజిక్స్ విభాగంలో పీహెచ్ డి ప్రధానం చేశారు ఆన్ ఇన్వెస్టిగేషన్ అండ్ ఇన్ఫ్లుయెన్స్ ఆఫ్ రేడియేషన్ ఆన్ సమ్ పాలిమర్స్ అండ్ కో పాలిమర్స్ అనే అంశంపై ద్రవిడ యూనివర్సిటీలో డాక్టర్ బి.సంజీవరావు గైడ్ ఆధ్వర్యంలో చేసిన పరిశోధన ఫలితంగా ఈ నెల 5న పీహెచ్ డి ప్రధానం చేశారు సుదీర్ఘకాలంగా ఫిజిక్స్ స్కూల్ అసిస్టెంట్ గా ఎయిడెడ్ టీచర్ గాను డిప్టేషన్ పై ప్రభుత్వ ఉపాధ్యాయుడిగాను పనిచేస్తున్న ఎం పాపిరెడ్డి ప్రస్తుతం డిప్టేషన్ పై ఎంపీపీ ఎస్ చందపల్లిలో ఫిజిక్స్ స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తున్నారు ఎందరో విద్యార్థులకు మార్గదర్శకులైన పాపిరెడ్డికి పీహెచ్డీ రావడం పై ట్రినిటీ విద్యాసంస్థల వ్యవస్థాపకులు మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అభినందించగా ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు చందపల్లి పాఠశాల హెచ్ఎం ఉపాధ్యాయ బృందం ట్రినిటీ విద్యాసంస్థల అధ్యాపకులు ప్రిన్సిపాల్ లు హర్షం వ్యక్తం చేశారు కాగా ఈ పరిశోధన అంశానికి సంబంధించిన ఆరు ఆర్టికల్స్ అంతర్జాతీయ జర్నల్లో ప్రచురితమైనాయి

## వానాకాలంలో బోడకాకర కూర తింటే ఎన్ని ప్రయోజనాలో తెలుసా..?



బోడ కాకరకాయ చూడటానికి గుండ్రంగా, ఆకుపచ్చగా, దానిపైన సుతిమెత్తని పిలకలతో ఉంటుంది. ఈ బోడ కాకరకాయలతో కూర వండితే వచ్చే రుచి గురించి ఎంత చెప్పినా తక్కువే. అయితే బోడ కాకరకాయ కూరతో రుచి మాత్రమే కాదు, అనేక ఆరోగ్య ప్రయోజనాలు ( ఉన్నాయి. ముఖ్యంగా వానాకాలంలో బోడకాకర కాయ కూర తినడంవల్ల ఆరోగ్యపరమైన లాభాలు చాలా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..బోడ కాకరకాయను ఆరోగ్యపరంగా ఉత్తమమైన కూరగాయల్లో ఒకటిగా చెప్పవచ్చు. ఎందుకంటే చికెన్, మటన్ లాంటి మాంసాహారాల్లో కూడా లభించని పోషకాలు బోడకాకరకాయలో లభిస్తాయి. మరీ ముఖ్యంగా వర్షకాలంలో ఈ పోషకాల మోతాదు ఎక్కువ. అందుకే వర్షాకాలంలో బోడ కాకర తినడంవల్ల వైరల్ ఇన్ఫెక్షన్లు దరిచేరవట. బోడకాకరలో విటమిన్స్, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. అందుకే ప్రతి ఒక్కరూ తమ డైట్లో బోడకాకరను చేర్చుకోవాలని నిపుణులు చెబుతుంటారు.బోడ కాకరలో ఆరోగ్యానికి అవసరమైన విటమిన్స్, అమైనో ఆమ్లాలు, ఫ్లేవనాయిడ్స్, పోటాషియం, ఫాస్ఫరస్ లాంటివి ఉంటాయి. అందుకే వర్షకాలంలో తప్పకుండా బోడకాకరను తినాలని అంటారు. డయాబెటిస్ ఉన్నవారు కూడా వర్షాకాలంలో బోడ కాకరకాయ తినడంవల్ల రక్తంలోని చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. బోడకాకరలో గ్లైసెమిక్ తక్కువగా ఉండటంవల్ల మధుమేహులకు మేలు చేస్తుంది.బోడకాకరలో విటమిన్ సీ కూడా పుష్కలంగా ఉంటుంది. అదేవిధంగా ఆల్కలాయిడ్స్, ఫ్లేవనాయిడ్స్, ఫాస్ఫరస్ లాంటి వాటిని ఎక్కువ మోతాదులో కలిగి ఉంటుంది. అందుకే బోడ కాకరను తరచూ తినడంవల్ల క్యాన్సర్ లాంటి సమస్యలు దరి చేరకుండా ఉంటాయి. అంతేగాక బోడకాకర రక్తపోటు ప్రమాదాన్ని కూడా తగ్గిసుంది. గుండె సమస్యలను కూడా దరిచేరనివ్వదు.బోడ కాకరలో విటమిన్ సీతోపాటు కాల్షియం కూడా పుష్కలంగా ఉంటుంది. దాంతో ఇది ఎముకల బలోపేతానికి బాగా పనిచేస్తుంది. బోడకాకరను వర్షాకాలంలో తినడంవల్ల వైరల్ ఇన్ఫెక్షన్లు, జలుబు, దగ్గు, వైరల్ ఫీవర్స్ లాంటి వాటి నుంచి రక్షణ కలుగుతుంది. బోడ కాకరలో ఎక్కువ మోతాదులో పొటాషియం ఉండటంవల్ల రక్తపోటును నియంత్రిస్తుంది. అందుకే బీపీ రోగులకు ఇది మంచి ఔషధమని చెప్పవచ్చు.బరువు తగ్గాలనుకునే వారికి కూడా బోడ కాకర చాలా మంచిది. ఈ బోడకాకరను ప్రతిరోజూ తినడంవల్ల బరువు నియంత్రణలో ఉంటుంది. ఎందుకంటే బోడ కాకరలో అధిక మొత్తంలో ఫైబర్ ఉంటుంది. దాంతో దీన్ని తరచూ తీసుకోవడంవల్ల త్వరగా కడుపునిండిన భావన కలిగి ఆకలిని నియంత్రిస్తుంది. ఫలితంగా జీర్ణక్రియ కూడా మెరుగుపడుతుంది.

## రోజుకు ఎన్నిసార్లు భోజనం చేస్తే ఆరోగ్యానికి మంచిది..?



మనం ఆరోగ్యంగా ఉండాలంటే ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవడం ఎంత ముఖ్యమో.. వేళకు తినడం కూడా అంతే ముఖ్యం. శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే విటమిన్లు మినరల్స్ (%వీఱఅవతీఓశ్రీం%), ఫైబర్ (%ఫీఱఏవతీ%) లాంటి వాటిని రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం చాలా అవసరం. ఇక రోజుకు ఎన్నిసార్లు తినాలనేది సాధారణ అంశం. దీనికి ఒక ప్రామాణికం అంటూ ఏమీ ఉండదు. నిజానికి రోజుకు ఎన్నిసార్లు తినాలనేది వ్యక్తుల శారీరక స్థితినిబట్టి వేర్వేరుగా ఉంటుంది.సాధారణంగా అయితే ఒక ఆరోగ్యవంతమైన వ్యక్తి ప్రతిరోజు ఉదయం, మధ్యాహ్నం, రాత్రి మూడు పూటలా ఆహారం తీసుకోవడం సముచితమని వైద్యులు చెబుతున్నారు. అయితే సాధారణ బరువు కంటే తక్కువ ఉన్నవారు, ఏదైనా శారీరక అనారోగ్య సమస్యతో బాధపడుతున్నవారు రోజుకు నాలుగుసార్లు తినడం మంచిదని అంటున్నారు. డయాబెటిక్ పేషెంట్లు కూడా రోజులో ఎక్కువసార్లు కొద్దికొద్దిగా తినడం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. ఎందుకంటే వారు ఎక్కువసేపు ఆకలితో ఉంటే సమస్య మరింత పెరుగుతుందని అంటున్నారు.అదేవిధంగా ఊబకాయంతో బాధపడేవారు లేదా సాధారణం కంటే ఎక్కువ బరువు ఉన్నవారు రోజుకు రెండు లేదా మూడుసార్లు తిన్నా తేలికపాటి ఆహారం తీసుకోవడం మంచిదని వైద్యులు సలహా ఇస్తున్నారు. ఇక ఎవరైనా సరే ఆహారంలో అన్ని పోషకాలు సమపాళ్లలో ఉండేలా చూసుకోవాలని వైద్యులు చెబుతున్నారు. ఉదయం అల్పాహారంలో ప్రొటీన్లు, విటమిన్లు సమృద్ధిగా ఉండే ఆహారం తీసుకోవాలని సూచిస్తున్నారు. మధ్యాహ్నం తక్కువ కేలరీల ఆహారం, సాయంత్రం త్వరగా జీర్ణమయ్యే ఆహారాలను తీసుకోవాలని అంటున్నారు.అయితే వ్యక్తులు వారి శారీరక స్థితిని బట్టి రోజుకు ఎన్నిసార్లు తినాలో నిర్ణయించుకోవాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అయితే ఎన్నిసార్లు తీసుకున్నప్పటికీ ప్రతిరోజు నిర్ణీత సమయాన్ని పాటించడం మేలని అంటున్నారు. ప్రతిరోజూ నిర్ణీత సమయంలో తినడంవల్ల జీర్ణవ్యవస్థ సరిగ్గా పని చేస్తుందని చెబుతున్నారు.

## జీడిపప్పును రోజూ అసలు ఎంత మోతాదులో తినాలి..?



ఎ జీడిపప్పును చాలా మంది ఎంతో ఇష్టంగా తింటారు. దీన్ని అనేక మసాలా వంటల్లోనే కాక తియ్యని వంటకాల్లోనూ వేస్తుంటారు. జీడిపప్పు వల్ల వంటకాలకు చక్కని రుచి వస్తుంది. అయితే జీడిపప్పును తింటే ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయన్న విషయం చాలా మందికి తెలుసు. కానీ ఈ పప్పును తింటే బరువు పెరుగుతామని భయపడుతుంటారు. జీడిపప్పును వాస్తవానికి ఎక్కువగా తినాల్సిన పనిలేదు. దీన్ని రోజూ గుప్పెడు మోతాదులో లేదా 30 గ్రాముల మేర తింటే చాలు, ఎన్నో లాభాలు కలుగుతాయి. గుప్పెడు జీడిపప్పును తింటే సుమారుగా 160 క్యాలరీల శక్తి లభిస్తుంది. 12 నుంచి 13 గ్రాముల మేర ఆరోగ్యకరమైన కొవ్వులు, 5 గ్రాముల మేర ప్రోటీన్లు లభిస్తాయి. అలాగే 9 గ్రాముల పిండి పదార్థాలు కూడా అందుతాయి. జీడిపప్పులో విటమిన్లు కె, బి6, బి1, బి3, బి9 వంటి అనేక రకాల విటమిన్లు లభిస్తాయి. ఈ పప్పులో విటమిన్ ఇ ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్ గా పనిచేస్తుంది.

గుండె ఆరోగ్యానికి..జీడిపప్పులో అనేక రకాల మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. ముఖ్యంగా కాపర్, మెగ్నిషియం, జింక్, ఐరన్, ఫాస్ఫరస్, మాంగనీస్, సెలీనియం అధికంగా ఉంటాయి. జీడిపప్పులో మోనో అన్శాచురేటెడ్, పాలీ అన్శాచురేటెడ్ కొవ్వులు అధికంగా ఉంటాయి. ఇవి మన శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ను తగ్గిస్తాయి. మంచి కొలెస్ట్రాల్ పెరిగేలా చేస్తాయి. దీంతో రక్త సరఫరా మెరుగు పడుతుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ ముప్పు నుంచి సురక్షితంగా ఉండవచ్చు. జీడిపప్పులో మెగ్నిషియం, ఫాస్ఫరస్, కాపర్ అధికంగా ఉంటాయి. ఇవి ఎముకల సాంద్రతను పెంచుతాయి. ఆస్టియోపోరోసిస్ రాకుండా రక్షిస్తాయి. ఎముకలను దృఢంగా, ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి.రోగ నిరోధక వ్యవస్థకు..జీడిపప్పులో జింక్ అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థకు చెందిన కణాలు నిర్మాణం అయ్యేలా చేస్తుంది. దీంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. ఫలితంగా శరీరం ఇన్ఫెక్షన్లు, వ్యాధులకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. జీడిపప్పులో ప్రోటీన్లు, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఈ పప్పు క్యాలరీలను అధికంగా ఇస్తుంది కానీ ఇది తక్కువ గ్లైసీమిక్ ఇండెక్స్ విలువను కలిగి ఉంటుంది. అందువల్ల జీడిపప్పును తింటే షుగర్ లెవల్స్ పెరగవు. పైగా ఇందులో ఉండే మెగ్నిషియం వల్ల శరీరం ఇన్సులిన్ను మరింత మెరుగ్గా వాడుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. బరువు తగ్గాలనుకునేవారికి కూడా జీడిపప్పు మేలు చేస్తుంది. ఇందులో ఉండే ప్రోటీన్ల కారణంగా వీటిని తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. దీంతో ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. ఫలితంగా ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది.మెదడు ఆరోగ్యానికి..జీడిపప్పులో కాపర్, ఐరన్, జింక్ అధికంగా ఉండడం వల్ల ఇవి మెదడును ఆరోగ్యంగా ఉంచుతాయి. నాడీ మండల వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. మెదడు చురుగ్గా పనిచేస్తుంది. యాక్టివ్గా ఉంటారు. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయి. చిన్నారులకు రోజూ ఈ పప్పును తినిపిస్తే వారి మెదడు వికసిస్తుంది. ప్రతిభావంతులుగా మారుతారు. చదువుల్లో రాణిస్తారు. జీడిపప్పులో యాంటీ ఆక్సిడెంట్లు కూడా అధికంగానే ఉంటాయి. ముఖ్యంగా ఫినోలిక్ లిపిడ్స్, టోకోఫెరాల్స్, ఫైటో స్టెరాల్స్ అధికంగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో ఫ్రీ ర్యాడికల్స్ వల్ల కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులు తగ్గిపోతాయి. గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల నుంచి సురక్షితంగా ఉండవచ్చు. ఇలా జీడిపప్పును రోజూ తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

# విద్య ద్వారానే మార్పు సాధ్యం





## ఉచిత ఆన్లైన్ తరగతులు సద్వినియోగం చేసుకోవాలి

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**రాజన్న సిరిసిల్ల/ ముస్తాబాద్,/ ఆగస్టు- 07 (అక్షరం న్యూస్)**

ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థులకు రూ. లక్షల విలువైన కార్పొరేట్ స్థాయి శిక్షణ ఉచితంగా అందిస్తున్నామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ముస్తాబాద్ మండల కేంద్రం లోని సోషల్ వెల్ఫేర్ స్కూల్, కళాశాలల్లో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన అన్ అకాడమీ ఆన్లైన్ క్లాస్ లను శుక్రవారం కేకే మహేందర్ రెడ్డితో కలిసి కలెక్టర్ గురువారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ,లి విద్య ద్వారానే మార్పుసాధ్యమని స్పష్టం చేశారు. ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థుల కోసం ప్రభుత్వం రూ. లక్షలు విలువ చేసే ఆన్లైన్ శిక్షణ తరగతులు ఉచితంగా ఇస్తుందని వెల్లడించారు. విద్యార్థి పాఠాలు చక్కగా విని నోట్స్ రాసుకోవాలని సూచించారు. రోజు వాటిని మరోసారి చదువుకోవాలని పేర్కొన్నారు. పాఠాల్లో ఏమైనా సందేహాలు వస్తే నివృత్తి చేసుకోవాలని సూచించారు. శిక్షణలో భాగంగా వచ్చే టెస్ట్ సిరీస్ ను ప్రాక్టీస్ చేయాలని కలెక్టర్ తెలిపారు. దీంతో ఐఐటీ, జే ఈ ఈ, నీట్ తదితర జాతీయ స్థాయి పరీక్షల్లో రాణించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

దేశంలోని నిపుణులైన టీచర్లచే పిల్లలకు బోధన జరుగుతుందని, ఢీల్లీ లో విద్యార్థులకు అందే శిక్షణ నేడు సాంకేతికతను వినియోగించుకుని మన జిల్లాలోని విద్యార్థులకు కూడా అందిస్తున్నామని తెలిపారు.

ప్రతి రోజు కనీసం 2 గంటల పాటు ఆన్ లైన్ కోచింగ్ తీసుకోవాలని తెలిపారు. విద్యార్థి జీవితంలో 10,11,12వ తరగతులు 3 సంవత్సరాలు చాలా కీలక సమయమని, ముఖ్యమైన పాఠ్యాంశాలలో బేసిక్స్ ఇంటర్ లో ప్రారంభం అవుతాయని వివరించారు. విద్యార్థులకు ఏదైనా ఇబ్బందులు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకుని వస్తే సత్వరమే పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.



విద్యారంగానికి పెద్ద పీట

, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలకు పెద్దపీట వేస్తూ పేదల విద్యకై నిరంతరం కృషి చేస్తూ పెద్ద ఎత్తున పేదలకు నిధులు ఖర్చు చేస్తుందని రాజన్న సిరిసిల్ల జిల్లా నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి తెలిపారు.. జిల్లాలో పిల్లలకు ఆన్ లైన్ తరగతుల ద్వారా ప్రవేశ పరీక్షలకు ఉచితంగా శిక్షణ అందించేందుకు కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపుతున్నారని పేర్కొన్నారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కు అభినందనలు తెలిపారు.

కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం మొబైల్ కోర్టు శాశ్వత న్యాయమూర్తి నియామకానికి చర్యలు చేపట్టాలి...

### ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు కు బార్ అసోసియేషన్ వినతి



**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ ఆగష్టు 7 /అక్షరం న్యూస్ :**

గడిచిన రెండు సంవత్సరాలుగా ఇంచార్జి పాలనలో నడుస్తున్న భద్రాచలం సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ (మొబైల్ కోర్టుకు)శాశ్వత న్యాయమూర్తి నియామకానికి చర్యలు తీసుకోవాలని ఏజెన్సీలో ని 28 మండలాలకు సత్వర సివిల్ న్యాయం అందించాలని భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోట దేవదానం ఆధ్వర్యంలో న్యాయవాదులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.గత సంవత్సర కాలంగా భర్తీకాని సహాయ ప్రభుత్వ న్యాయవాది పోస్టును భర్తీ చేయాలని,ఎల్టీఆర్ కేసుల పరిష్కారానికి ఏర్పడిన ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ (గి సం)భద్రాచలం అధికారి పోస్టు ఖాళీగా ఉండటం వల్ల ఏజెన్సీ ప్రాంతానికి కీలకమైన ఎల్టీఆర్ కేసుల పరిష్కారం మూలకు చేరిందని అటువంటి పోస్టును వెంటనే భర్తీ చేయాల్సిన అవసరం ఉందన్నారు.భద్రాచలం మొబైల్ కోర్టు దవాలా ఆర్థిక పరిధి 1924 ఏజెన్సీ చట్టాల ప్రకారం గత 100 సంవత్సరాలుగా 5 వేలుగా ఉండగా మైదాన ప్రాంతాల జూనియర్ సివిల్ జడ్జి పరిధిలో సమానంగా 10 లక్షల రూపాయలు కు పెంచాలని సమస్యల పై తో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే వెంకటరావు ను అభ్యర్ధించగా సానుకూలంగా స్పందించి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు టిడిపి ఉభయ తెలుగు రాష్ట్రాల లీగల్ సెల్ మెంబర్ కొడాలి శ్రీనివాసన్,ఆదివాసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చీమల నరసింహారావు, న్యాయవాదులు ఉలవల సురేష్, బూరం.రామకృష్ణ,కొర్స నరేష్ పాల్గొన్నారు.సమస్యలు పరిష్కరించని పక్షంలో సమీప భవిష్యత్తులో జరిగే జనరల్ బాడీ సమావేశం ఆమోదం పొంది భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని బార్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు.

## హుజురాబాద్ లో కార్డన్ సెర్చ్...

**57 ద్విచక్ర వాహనాలు, 7 అటోలు, 8 ట్రాక్టర్లు , 2 బుల్డోజర్లు, 1కారు సీజ్..**





**కరీంనగర్ / హుజురాబాద్ / ఆగస్టు07 / అక్షరం న్యూస్- :**

కరీంనగర్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఆదేశాల మేరకు గురువారం రోజు తెల్లవారుజామున హుజురాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో హుజురాబాద్ టౌన్ ఏరియాలో గల మామిళ్ల వాడ లో కమ్యూనిటీ కాంటాక్ట్ అనే ప్రోగ్రాం ద్వారా ప్రజలతో పోలీస్ కాంటాక్ట్, భద్రత కలిగించే విషయంగా మామిండ్ల వాడలోని అనుమానితులను అనుమానిత ప్రదేశాలను చెక్ చేశారు . గంజాయి మత్తు పదార్థాలు సైబర్ క్రైమ్ వాటిపై అవగాహన కల్పించారు. ఇట్టి చెకింగ్ లో పోలీసు వారు 57 ద్విచక్ర వాహనాలను, 7 అటోలను, 8 ట్రాక్టర్లను , రెండు బులోరాలను ఒక కారును సీజ్ చేశారు. అనంతరం వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిసిపి వెంకటరమణ ,ఏసిపి హుజురాబాద్ మాధవి, హుజరాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, రూరల్ సిఐ జమ్మికుంట టౌన్ ,జమ్మికుంట రూరల్ సిఐ , సబ్ డివిజన్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసులు, స్పెషల్ పార్టీ పోలీసులు సబ్ డివిజన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఐటీడీఏ పీవో బి రాహుల్ కు రాఖీ కట్టి జ్ఞాపికను అందించిన ప్రజాపిత బ్రహ్మకుమారిస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం మాతలు

**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /ఆగస్ట్ 7 /అక్షరం న్యూస్ :**

ప్రతి మనిషిలో పరమాత్ముని యందు సంపూర్ణ నిష్ఠతో ఉండి దైనందిన కార్యక్రమాలు చేసుకుంటూ పోతే మనసులో వ్యక్తిత్వంలో రమణీయత పెరిగి భగవంతుని యొక్క ఆశీస్సుల వలన పరిపుష్టమైన జీవితాన్ని గడపవచ్చని ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం మాతలు కృష్ణవేణి, భావన అన్నారు. గురువారం నాడు ఐటీడీఏ పీవో ఛాంబర్ లో ప్రాజెక్టు అధికారి బి రాహుల్ కు రాఖీ కట్టి జ్ఞాపికను అందించి, ఐటీడీఏ సమావేశ మందిరంలో భద్రాచలం ప్రజాపిత బ్రహ్మకుమారిస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం మాతలు ఏర్పాటుచేసిన కార్యక్రమములో ఐటీడీఏ అధికారులు,ఉద్యోగుల ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రతి మనిషి తమలోని ఏదైనా ఒక ఆవగుణం పరమాత్మునికి గిఫ్టుగా అర్పించి రోజుకు ఐదు సార్లు శాంతి అభ్యాసం చేయాలని అన్నారు. ప్రతి మనిషి పరమాత్మునికి సంబంధించిన దివ్య గుణములు పరమాత్ముని యందు సంపూర్ణ నిష్ట, ఆత్మలో దృఢత, ఆలోచనలలో పై పక్వత, మనసులో సంతుష్టత, బుద్ధిలో దివ్యత, సంస్కారములు శ్రేష్టత, దృష్టిలో పవిత్రత, మాటలలో మధురత, కర్మలలో ప్రావీణ్యత, సేవలలో నమ్రత, వ్యవహారములో సరళత, స్నేహములో ఆత్మీయత, ఆహారములో సాత్వికత, జీవితములో సత్యత, వ్యక్తిత్వంలో రమణీయత, నిద్రలో నిశ్చింతతతో ఉండి ఆ పరమాత్ముని యొక్క దీవెనలు పొందినప్పుడే మనిషి ఎటువంటి ప్రలోభాలకు పోకుండా జీవించవచ్చని అన్నారు. అనంతరం ఉద్యోగులందరికీ రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహి ంచి రాఖీలు కట్టారు. ఈ కార్యక్రమంలో ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం భద్రాచలం బృందం సభ్యులు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



## సబ్ కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు 2025

**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /ఆగష్టు 7 /అక్షరం న్యూస్ :**

ఆదివాసి గిరిజన గ్రామాలలోని గిరిజన గర్భిణీ స్త్రీలకు తల్లిపాల ప్రాధాన్యతపై తెలియజేసి పుట్టిన బిడ్డకు పుట్టిన గంటలోపే తల్లిపాలు పట్టించేలా అవగాహన కల్పించాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ అన్నారు.గురువారంనాడు భద్రాచలం సబ్ కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు 2025 కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశానికి భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు మరియు సబ్ కలెక్టర్ మ్రీణాలి శ్రేష్టతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ ఈనెల 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు ప్రపంచవ్యాప్తంగా తల్లిపాల వారోత్సవాలు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ప్రతి మండలంలో గర్భిణీ స్త్రీలకు తల్లిపాల విశిష్టతపై మరియు గర్భిణీ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నారని ఆయన అన్నారు. తల్లిపాలు ఎంతో శ్రేష్టమైనవని పుట్టిన ప్రతి బిడ్డకు మొదటి గంటలోపు తప్పనిసరిగా తల్లిపాలు పట్టాలని,అలాగే బిడ్డకు మొదటి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలే బిడ్డకు సంపూర్ణ ఆహారమని మండలాలలో ఉండే ఐసిడిఎస్ సిడిపివోలు అంగన్వాడి టీచర్లు ఆయాలు గిరిజన గ్రామాలలో ఇంటింటికి తిరిగి మహిళలకు అవగాహన కల్పించి చిన్న పిల్లల విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలియజేయాలని అన్నారు. అనంతరం భద్రాచలం శాసనసభ్యులు మాట్లాడుతూ జిల్లా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే వారోత్సవాలలో జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల సిబ్బంది, ఆశాలు, స్వయం సహాయక సంఘాలు, ఎన్జీవోలు, డి ఆర్ డి ఏ, లైన్ డిపార్ట్మెంట్లు, సిబ్బంది భాగస్వామ్యంతో గిరిజన గ్రామాలలో తల్లిపాల వారోత్సవాలు ఆగస్టు ఒకటి నుండి జరుగుతున్నాయని అన్నారు. గర్భిణీ మహిళలు ప్రసవం అయిన తర్వాత బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రిపాలు ఆ శిశువుకు తాగించాలని, బిడ్డకు ఆ పాలు దివ్య ఔషధంగా పనిచేస్తుందని, పుట్టిన పాప ఆరు నెలలు వయసు వచ్చేవరకు తల్లిపాలు మాత్రమే అందించాలని, ఇలా బిడ్డకు పాలు ఇవ్వడం వలన ఆ తల్లులకు రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశం ఉండదని అన్నారు. అనంతరం 15 మంది గర్భిణీ స్త్రీలకు బాలామృతం అందించి ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మహిళలకు సీమంతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఓ స్వర్ణలత లేనిన, సిడిపిఓ జ్యోతి, సూపర్వైజర్లు అనసూర్య, చంద్రకళ వివిధ గ్రామాల నుండి వచ్చిన గర్భిణీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.






## హిందూవాహిని ఓదెల శాఖ ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి వేడుకలు

**ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 07(అక్షరం న్యూస్)**

ఓదెల జూనియర్ కాలేజ్ లో మరియు జిల్లా పరిషత్ పాఠశాలలో హిందూ వాహిని ఆధ్వర్యంలో రాఖీ పండగ ముందస్తు వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులు విద్యార్థులకు రాఖీ లు కట్టి సోదరా భావం తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా ఒకరినొకరు రాఖీ బంధన్ కట్టి రాఖీ పండుగ ను ఘనంగా ముందస్తుగా నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా పలు వురు మాట్లాడుతూ రక్షాబంధన్ సంస్కృతి అక్షరాల రక్షణ బాధ్యత లేదా సంరక్షణ బంధం అనే వ్యక్తి కరణ ఇప్పుడు ప్రధానంగా ఆచారానికి వర్తింపబడుతుందని 20 శతాబ్దం కాలంలో వరకు ఈ వ్యక్తి కరణ సాధారణంగా అదే రోజు జరిగే ఇలాంటి ఆచారానికి హిందూ గ్రంథాల్లో ప్రాధాన్యతతో ఉంటుందని అందుకే హిందూ సాంప్రదాయం ప్రకారం రక్షాబంధన్ అన్నదమ్ముల అనుబంధాన్ని అక్క చెల్లెండ్ల అనురాగాన్ని పెంపొందిస్తుందని అన్నారు కార్యక్రమం లో హిందూవాహిని అధ్యక్షులు శతల్ల కుమార్ ఉప అధ్యక్షులు రామగిరి క్రిష్ణ సభ్యులు తీర్తల కుమారస్వామి, వంగరి చెందు, క్యాతం సాయి, శ్రీపతి శ్రీనివాస్, వంగరి వర్షిత్ మరియు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు...



# పోరాట యోధుడు అయోధ్యకు అంతిమ వీడ్కోలు

-జనసంద్రమైన రామానుజవరం
- కదిలిన పల్లెలు, బరువువెక్కిన గుండెలు
- నివాళ్లర్పించిన సిపిఐ నేతలు
-కంటతడిపెట్టిన చాడా, కూనంనేని, సాబీర్ పాషా
- చిత్రపటానికి పాలాభిషేకం
- వేలాదిమందితో అంతిమయాత్ర









**భద్రాద్రి కొత్తగూడెం / మణుగూరు / ఆగస్టు 7 / అక్షరం న్యూస్ - :**
కమ్యూనిస్టు పోరాట యోధుడు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య అంతిమ వీడ్కోలు గురువారం అశృనయాల నడుమ సాగింది. సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల్ఎ కూనంనేని సాంబశివ రావు, జిల్లా కార్యదర్శి ఎస్కేసాబీర్ పాషాలు అయోధ్య భౌతికకాయంపై ఎర్రజెండాను కప్పి పూల మాలలు వేసి జోహార్లు అర్పించారు. సూర్యపేటలో బుధవారం వేకువ జామున ప్రమాదానికి గురై తుదిశ్వాస విడిచిన ఆయనను ముందుగాఖమ్మం జిల్లా సిపిఐ కార్యాలయానికి, ఆతర్వాత కొత్తగూడెం జిల్లా సిపిఐ కార్యాలయానికి, అటు నుండి నేరుగా మణుగూరు సిపిఐ కార్యాలయానికి తరలించిన విషయం విధితమే. ఆయన మృత దేహాన్ని సందర్శనార్థం ఉంచి అక్కడ్నుంచి రాత్రి 10 గం.లకు అయోధ్య స్వగ్రామమైన రామానుజవరంకు చేర్చారు. గురువారం అశృనయాల నుడమ బరువెక్కిన గుండెలు, కన్నీటిధారలతో అంత్యక్రియలు జరిగాయి.

జనసంద్రమైన రామానుజవరం ///- అయోధ్య స్వగ్రామమైన రామానుజవరం జనసంద్రమైంది. తనఅభిమాన నాయకున్ని చివరి చూపు చూసేందుకు వేలాదిగా జనం తరలివచ్చారు. ఆయోధ్య మృతదేహంపై ఎర్రజెండా, పూల మాలలు వేసి ప్రియనేతకు కన్నీటి నివాళ్లు అర్పించారు. రాష్ట్రంతోపాటు జిల్లా నలుమూలల నుండే కాకుండా ఆయనకు సుపరిచితులు సైతం అయోధ్యను కడసారి చూసేందుకు బారులుతీరారు. అయనతో పాటు ఇంతకాలం కమ్యూనిస్టు ఉద్యమంలో కొనసాగిన వారు, సమకాలీకులు జోహార్ అయ్యో అంటూ నినాదాలు చేస్తూ కన్నీటి పర్యంత మయ్యారు. ప్రధానంగా పినపాక
నియోజవర్గవ్యాప్తంగా పల్లెలు అయోధ్య వద్దకు కదిలాయి. తాము ఇప్పుడు ఆయా గ్రామాల్లో ఉంటున్నామంటే సిపిఐ పోరాటాల ఫలితమే అని గుర్తు చేసుకుంటూ పార్థీవ దేహాన్ని చూసి బోరున విలపించారు.

పలువురి నివాళ్లు
/- సిపిఐ నేత అయోధ్యకు సిపిఐ జాతీయకార్యవర్గ సభ్యులు చాడా వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, ఆంధ్రప్రదేష్ సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మునీర్ తో పాటు భద్రాచలం ఎంఎల్ఎ డా. తెల్లం వెంకట్రావు, పినపాక మాజీ ఎంఎల్ఎస్ఐ రేగా కాంతారావు, సిపిఎం రాష్ట్ర నాయకులు అన్నవరపు కనకయ్య, జిల్లా
కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, కాంగ్రెస్, బిఆర్ఎస్, టిడిపి, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, సిపిఐ అనుబంధ మహిళా సంఘం, ఏఐటియూసి అనుబంధ సంఘాలైనహామాలీ, బొగ్గుముఠా సంఘం, సింగరేణి లారీ యూనియన్ నాయకులు, గిరిజన సంఘాలతో పాటు
పలువురు ఘన నివాళ్లర్పించారు. కంటతడి పెట్టిన నేతలు ///- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య మృతదేహాన్ని చూసి సిపిఐ
నేతలతో పాటు పలువురు కంటతడిపెట్టారు. ప్రధానంగా సిపిఐ నేతలు చాడా వెంకటరెడ్డి, కూనంనేని సాంబశివరావు, సాబీర్ పాషాలు వారితో ఉన్న అనుబంధాన్ని నెమరువేసుకుంటూ ఒక్క సారిగా భావోద్వేగానికి గురై కంటతడి పెట్టారు. అదే విధంగా ఆయనతో గతంలో కలిసి పనిచేసి వివిధ పార్టీల్లో ఉన్న నాయకులు సైతం అయోధ్యతో ఉన్న సంత్సంబంధాలను గుర్తు చేసుకున్నారు. ఏదైనా ప్రజా సమస్యపై పోరాటాన్ని మొదలుపెడితే ఆ సమస్య పరిష్కారం అయ్యేంత వరకు వదిలి పెట్టేవారు కాదని, ఆ సమస్య కోసం ఎందాకైన తెగించి పోరాటం చేసేవారని, ఆయన లేని లోటు ఎవ్వరూ తీర్చలేరని, కమ్యూనిస్టు పార్టీమంచి పోరాట యోధున్ని, ఉధ్యమ కెరటాన్ని కోల్పోయిందన్నారు.

వేలాది మందితో అంతిమయాత్ర .
//- సిపిఐ నేత బొల్లోజు అయోధ్య అంతిమ యాత్ర వేలాది మందితో సాగింది. సుమారు నాలుగు కిలోమీటర్ల దారిపోవడునా జనం కన్నీటి నిరాజనాలు అర్పించారు. ఈ సందర్భంగా అంతిమయాత్రలో అయోధ్య చిత్రపటానికి యువత పాలాభిషేకం చేశారు. డప్పు
వాయిధ్యాలు, ఎర్రజెండాలు, విప్లవగీతాలు, జన జోహార్లతో అంతిమయాత్ర రహదారి మార్మోగింది. ఏటూరునాగారం-మణుగూరు ప్రధాన రహదారిపై కిలోమీటర్ల మేర వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. సుమారు 40 ఏళ్లపాటు అనేక నిర్బంధాలను ఎదుర్కొని, అనేక ఆటుపోట్ల నడుమ ఈ ప్రాంతంలో బలమైన ఉధ్యమాని నిర్మించిన సిపిఐ నిబంధత గల నేత బొల్లోజు అయోధ్య లేడని నిజాన్ని ఇక్కడి జనం నమ్మలేకుండా ఉన్నారు. మొన్నరాత్రే ఆయనతో చాలా విషయాలు చర్చించామంటూకొందరు, రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ విధివిధాలకు కట్టుబడి పనిచేయాలంటూ దిశా నిర్ధేశం చేశారని సహచరులు చెప్పుకుంటూ కంటపడిపెట్టారు. గతంలో పలుమార్లు ప్రమాదానికి గురై మృత్యుజయుడైన అయోధ్య సూర్యాపేట ప్రధాన రహదారిపై చోటు చేసుకున్న ప్రమాదంలో విగత జీవిగా మారారు. అయోధ్య మరణ ఈ ప్రాంత ఉధ్యమానికి తీరనిలోటని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని, అదే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అంటూ నేతలు పిలుపునిచ్చారు.

## మోడీ ప్రభుత్వ హయాంలో చేనేత వస్త్రాల అమ్మకాలు నాలుగు రెట్లు పెరుగుదల

**-ఖాదీ చేనేత వస్తువులను ఆదరించండి**
**-బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి**

**చొప్పదండి /కరీంనగర్,ఆగస్టు 07 (అక్షరం న్యూస్)**
స్వదేశీ ఉద్యమ స్పూర్తితో ప్రతి ఒక్కరూ ఖాదీ చేనేత వస్త్రాలనువీలైనంత వాడుతూ చేనేత కళాకారులను ప్రోత్సహించాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు, చొప్పదండి మండల ఎంపిటిసి ఫోరం మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. చొప్పదండి మండలం రాగంపేట గ్రామంలో చేనేత కార్మిక సంఘం సామాజిక భవనంలో జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా సంఘం అధ్యక్షులు ఉడత రాజేశం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ బిజెపి కేంద్ర ప్రభుత్వం 2015 ఆగస్టు ఏడవ తారీఖును జాతీయ జాతీయ చేనేత దినోత్సవంగా ప్రకటించిందని స్వతంత్రం వచ్చిన తర్వాత 68 ఏళ్ల పాటు ఏ ప్రభుత్వం చేనేత కార్మికులను గుర్తించిన పాపాన పోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భారతీయ జనతా పార్టీ చిత్తశుద్ధితో నేత వస్త్రాల అమ్మకాలు పెంచడానికి వివిధ చర్యలు తీసుకున్న ఫలితంమోడీ అధికారంలోకి వచ్చిన 11 ఏళ్లలో ఖాదీ చేనేత వస్త్రాల అమ్మకం 447% పెరిగిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. 1905 వ సంవత్సరం ఆగస్టు ఏడవ తేదీన బాలగంగాధర తిలక్, లాలా లాజపతి రాయ్,బిపిన్ చంద్ర పాల్ స్వదేశీ ఉద్యమాన్ని ప్రారంభించారని అదే ఆగస్టు 7వ తేదీని చేనేత దినోత్సవం గా మోడీ ప్రకటించారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎలిగేటి రాజు,



అడిగొప్పుల సాయికిరణ్, అలిశెట్టి రంజిత్ కుమార్, ఉడుత రమేష్, ఎలిగేటి మల్లేశం, శ్రీనివాస్ , లక్ష్మీ నరసయ్య, దామోదర్, లక్ష్మీరాజం, తిరుపతి, కనకయ్య, అలిశెట్టి కనకయ్య అడిగోప్పల శంకరయ్య, కళ్లెం రవీందర్ రెడ్డి, దండే వెంకటేష్, బుస భీమయ్య, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ ఓబిసి ధర్నాలో ఓదెల కాంగ్రెస్ నాయకులు

**42 శాతం రిజర్వేషన్ సాధించేవరకు ఉద్యమిస్తాం**



**ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 07(అక్షరం న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీల 42 శాతం రిజర్వేషన్ల సాధనకై న్యూఢిల్లీలో బుధవారం జంతర్ మంతర్ వద్ద తలపెట్టిన ధర్నా కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజి చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో పాల్గొన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మద్దతుగా నిలిచారు. బిజెపి, టీఆర్ఎస్ పార్టీలు ఓబీసీలపై చిత్తశుద్ధి లేని రాజకీయాలు నడుపుతున్నారని ఈ పార్టీలు ఓబీసీలకు మద్దతుగా నిలవకపోతే తగిన మూల్యం చెల్లించుకుంటారని తెలిపారు
ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన పిలుపుమేరకు ఓబీసీ ధర్నా ఢిల్లీలో విజయవంతం అవడం 42 శాతం రిజర్వేషన్లు సాధించే మార్గం సుగనమైందని అన్నారు
అనంతరం జయశంకర్ సర్ జయంతి సందర్భంగా వారి ఫొటోకు ఘనంగా నివాళి అర్పించారు...
పలువురు మంత్రులను కలిసి తెలంగాణ ఉద్యమకారులకు నాయ్యం చేయాలని కోరారు...
ఈ కార్యక్రమంలో కందుల సదాశివ , జంగం కొమురయ్య , సమ ఢిల్లీ శంకర్ , తోట చందు , సమ్మయ్య , తదూరి శ్రీమాన్ , అల్లం సతీష్ , కొండి సతీష్ తదితరులు పాల్గొన్నారు...

## పత్తి పంటలో సేంద్రియ పద్ధతులు పాటించాలి

**ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 07(అక్షరం న్యూస్ (**
ఓదెల మండలం అబ్బిడిపల్లి గ్రామంలో గురువారం రోజున డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ బీసీఎల్ భారత సుస్థిర పత్తి యాజమాన్య పథకం ప్రాజెక్టు లో భాగంగా పత్తి మహిళ రైతులకు సహజ వనరుల నిర్వహణ, సేంద్రియ వ్యవసాయం, పురుగు మందుల పై అవగాహన, సేంద్రియ ఎరువులు, కాషాయాల వినియోగం పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఫీల్డ్ ఫెసిలిటర్ నరేష్ రైతులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సభ్యుల మహిళ రైతులు కొమలత ,దివ్య, అనసుర్య, స్వప్న, విజయ తదితరులు పాల్గోన్నారు



## పలు పాఠశాలలో ముందస్తు రక్ష బంధన్ వేడుకలు





**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -07(అక్షరం న్యూస్ )**



ముస్తాబాద్ మండలం లోని ప్ర భుత్వ, ప్రయివేట్ ఉన్నత పాఠశాలలో ముందస్తూ గా రక్షా బంధన్ జరుపుకున్నారు విద్యార్దులు ఒకరికొకరు రక్షలు కట్టుకొని మిఠాయిలు పంచుకున్నారు..పిల్లలను ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ%ొ% విద్యార్దులకు రక్షా బంధన్ ప్రాముఖ్యతను వివరించారు.నువ్వు నాకు రక్షా నేను నీకు రక్షా మనమంతా కలిసి మన దేశానికి ధర్మానికి రక్షగా వుండాలని, తద్వారా మనమంతా సుఖ సంతోషాలతో వుంటామని తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ మన భారతీయ సంస్కృతులను, సంప్రదాయాలను కాపాడు కోవాలని, స్త్రీలను గౌరవించాలన్నారు. సమాజంలో అన్నా చెల్లెల అనుబంధం చాలా గొప్పదని కొనియాడారు.వెలకట్టలేని బంధాలు, అనుబంధాలను గుర్తుచేసేది రక్షాబంధన్ అన్నారు ఈ కార్యక్రమం లోపాఠశాల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెరిగే విధంగా చూడాలి -జిల్లా పాలనాధికారి కోయ శ్రీ హర్ష






**ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 07(అక్షరం న్యూస్)**
గురువారం ఓదెల మండలం కొలనూరు లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెరగాలని, గర్భిణీ మహిళలకు ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ 100 శాతం చేయాలని, పి.హెచ్.సి లో పైకప్పు మరమ్మత్తు పనులు చేపట్టాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్, పీ.హెచ్.సి. డాక్టర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి డ్రాయింగ్ పోటీల్లో తృతీయ స్థానం పొందిన జడ్పీఎచ్ బాలుర పాఠశాల విద్యార్థి

**-కలెక్టర్ చేతుల మీదుగా బహుమతి స్వీకరణ**

**చొప్పదండి /కరీంనగర్ ఆగస్టు 07 (అక్షరం న్యూస్)**
జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నిర్వహించిన జిల్లా స్థాయి డ్రాయింగ్ పోటీలలో తృతీయ స్థానం సాధించిన చొప్పదండి జడ్పిహెచ్ఎస్ బాలుర పాఠశాలకు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థి తరుణ్ కలెక్టర్ పమెలా సత్పతి చేతుల మీదుగా బహుమతిని తీసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.



# అయోధ్య లేని లోటు పేద వర్గాలకు నష్టం

**-సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకట్ రెడ్డి**
**- అంకితభావం,**
**కార్యదీక్ష కలిగిన నేత అయోధ్య - కూనంనేని**
**- ఆశయాలను ముందుకు తీసుకెళతాం సాబీర్ పాషా**





**భద్రాద్రి కొత్తగూడెం / మణుగూరు / ఆగస్టు 7/ అక్షరం న్యూస్ -**

: పేదలు, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం ఎర్రజెండా ఎత్తిన బొల్లోజు అయోధ్య లేనిలోటుపేదవర్గాలు, కార్మికులకు ప్రజలకు తీరని నష్టమని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకట్రెడ్డి అన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయోధ్య సంతాప సభ మణుగూరు మండల పరిధిలోని రామానుజవరం గ్రామంలో గురువారం జరిగింది. ఈ సందర్భంగా చాడా మాట్లాడుతూ.. తాను సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా ఉన్న రోజుల్లో చేపట్టిన ప్రజాపోరుయాత్ర చేసిన సమయంలో ఈ ప్రాంత సమస్యలపై ఆయోధ్య చక్కగ ఆవివరించారని చెప్పారు. పోడురైతులు పడుతున్న పలు సమస్యలను నేరుగా చూపించారని, సమస్యల పట్ల ఆయనకున్న అవగాహన,వాటిని పరిష్కరించటానికి ఆయన చేసిన కృషి పట్టుదల ఎంతో క్రమశిక్షణతో కూడుకొన్నదన్నారు. అదే క్రమశిక్షణ, నిభద్దతతో పేదల,కార్మికుల, కర్షకుల, అన్ని వర్గాల ప్రజల సమస్యలను తీర్చటంలో ముందుండి పోరాడిన నాయకుడు అయోధ్య అని, ఆయన మరణం ఈ ప్రాంత ఉద్యమానికి, ప్రజలకు తీరని లోటన్నారు. ఎక్కడైతే సమస్యలు ఉన్నాయో అక్కడ అయోధ్య ఉండేవారని, నిస్వార్థంగా పనిచేసేవారని, ప్రజల పక్షపాతిగా చివరి వరకు ఉన్నారని, అలాంటి నేత రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం సిపిఐ శ్రేణులను తీవ్రవిశాదంలో ముంచిందని చెప్పారు. ఆయన కుటుంబానికి సిపిఐ ఎల్లప్పుడూ అండదండగా ఉంటుందని చెప్పారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ కార్యదీక్ష,క్రమ శిక్షణ, నిబద్ధత గలగిన నేత అయోధ్య అన్నారు. 40 ఏళ్లపాటు ఈ ప్రాంతంలో ఉధ్యమాన్ని నిర్మిస్తూ ఎన్నోఆటుపోట్లను సైతం తట్టుకున్నారని, ఆఖరికి నక్సలైట్లతో ప్రాణహానీ ఉందని తెలిసినప్పటికీ జాగ్రత్తలు తీసుకుటూనే పార్టీ నిర్మాణం లో కీలక పాత్ర పోషించారని చెప్పారు. ఒక దశలో అప్పటి ఈ ప్రాంత నక్సలైట్ పార్టీ అయోధ్యను అడువుల్లోనికి తీసుకెళ్లి చంపుతామని, బెదిరించారని, సిపిఐ వల్ల ఈప్రాంతంలో అనేక గ్రామాలు వెలుస్తుండటంతో జనసంచారం పెరిగి అడవులు తగ్గిపోతున్నాయని, తద్వారా నక్సలైటు ఉధ్యమానికి చోటువచ్చే ప్రమాదం ఉందని, ఇక్కడి నుండి వెళ్లిపోవాలంటూ తపాకీ తలపై పెట్టినప్పటికీ జంకు లేకుండా చావనన్న చస్తాను కానీ ఎర్రజెండాను విడిచి వెళ్లే ప్రసక్తే లేదని తెగేసి చెప్పిన ధీశాలి అయోధ్య అని అన్నారు. ఈ ప్రాంతంలో అనేక భూ పోరాటులు చేపట్టిన పేదకు ఇండ్లు, భూములు పంచారని, ప్రధానంగా బిటిపిఎస్ ఏర్పాటులో కీలక పాత్ర పోషించి యువతకు ఉద్యోగాలు ఇప్పించడంలోనూ,బిటిపిఎస్ ఏర్పాటు వల్ల భూములు కోల్పోయిన నిర్వాసితులకు సముచితమైన పరిహారం ఇప్పించడంలో ఆయన చేసినకృషి తరతాల వరకు మరువలేనిదన్నారు. బూర్గంపాడు నియోజకవర్గం ఉన్నరోజుల నుండి నేటి పినపాక నియోజకవర్గంగారూపాంతరం చెందిన నాటి వరకు ఆయన పార్టీ కోసం చేసిన కృషి మరువలేదని, ఆ నాటి రోజుల్లో సిపిఐ ఎంఎల్ఎలనుగెలిపించడంలో కీలక భూమిక పోషించారని, సింగరేణి ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేసేవారని అన్నారు. ఉమ్మడిఆంధ్రప్రదేశ్లో ఖమ్మం జిల్లా పరిషత్ పైస్ చైర్మన్గా పనిచేసి ఈ ప్రాంతాభివృద్ధికి పాటుపడ్డారని, ఎలాంటి క్లిష్టమైన పరిస్థితులు ఎదురైనా ఎర్రెజండాను కిందపడనివ్వలేదన్నారు. అలాంటి అయోధ్య నేడు ఎర్రజెండా కప్పుకుని అందర్నీ శోక సంద్రములో ముంచి వెళ్లిపోయారని చెప్పారు. భౌతికంగా అయన మన మధ్య లేకున్నప్పటికీ ఆయన చూపిన మార్గంకళ్లముందే కదలాడుతోందని, ఆయన ఆశయాల సాధన కోసం ప్రతీ ఒక్క కార్యకర్త కృషి చేసిన నాడే ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్లని చెప్పారు.

అయోధ్య మృతి చెందారనే విషయాన్ని ఇప్పటికీ నమ్మలేకుండా ఉన్నామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా అన్నారు. ఒకానొక దశలో పాషా కంటతడి ఎదిగిన నేత అయోధ్య అని, ఆయన ఆశయాల సాధన కోసం ప్రతీ ఒక్కరూ పాటుపడాలన్నారు. సిపిఐ జిల్లామహాసభలు అశ్వారావుపేట లో జరిగిన సమయంలో అయోధ్య మాట్లాడిన తీరు అందర్నీ ఆలోచింపజేసిందన్నారు. జిల్లా మూడోమహాసభల్లో అమర వీరుల స్మారక జ్యోతిని అందుకున్నారని గుర్తు చేశారు. ప్రజా సమస్యలపట్ల ఆయనకున్న అవగాహన,వాటి పరిష్కారం దిశగా చేసే కృషి ఎప్పటికీ మరువలేనిదని చెప్పారు. బిటిపిఎస్ ఏర్పాటుకు చేసిన కృషికి, నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి ఎనలేని కృషి చేశారని చెప్పారు. పోడు భూములు సాగుదారులకు పట్టాలిప్పించారని, భూపోరాటాలు చేసి అనేక ఎకరాలు పేదలకు పంచారని, ఈ ప్రాంతంలో పలు గ్రామాలు నిర్మించారని చెప్పుకొచ్చారు.కమ్యూనిస్టు పార్టీ ఓ మంచి నేతను కోల్పోవడం దురదృష్ట కరమని, ఆయన ఆశయాల సాధనకు పాటుపడుతూఆయనచూపిన మార్గాన్ని అనుసరించాలని పిలుపునిచ్చారు. అయోధ్య కుటుంబానికి సిపిఐ ఎల్లవేళలా అండగాఉంటుందని హామీ ఇచ్చారు.

భద్రాచలం ఎంఎల్ఎ డా. తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ సిపిఐ లో మంచి నేతగా గుర్తింపు ఉన్న అయోధ్యలేకపోవడంతో ఆ పార్టీ పోరాటాలని నష్టమే అన్నారు. ఈ ప్రాంతలో ఆయన చేసిన అనేక పోరాటాలు పలు సందర్భాల్లోచర్చకు వస్తుంటాయని, ఆయన పేదల పట్ల చూపించే అప్యాయత. వారి సమస్యల పరిష్కారానికి చూపే కృషి ఎప్పటికీమరువలేనిదన్నారు. అనంతరం బిఆర్ఎస్ పినపాక మాజీ ఎంఎల్ఎ, జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు మాట్లాడుతూపినపాక ప్రాంతంలో ఉధ్యమాల నేతగా ఉన్న ఆయోధ్యలాంటి నాయకుడు మృతి చెందడం బాధాకరని చెప్పారు. 40 సం.లుగా కమ్యూనిస్టు పార్టీనే నమ్ముకుని కడదాకా ఆదే పార్టీలో ఉండి నిబద్దత గల నేతగా గుర్తింపు పొందారన్నారు. పేదప్రజల పక్షాన అనేక పోరాటాలు నిర్వహించి వారి భవిష్యతు బాటలు వేశారన్నారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్యూనియన్ (ఏఐటియూసి) రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ ఈ ప్రాంత సింగరేణి సమస్యల పట్లసానుకూలంగా స్పందిస్తూ కార్మికుల పక్షాన నిలబడి పోరాటాలు నిర్వహించారని, సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేశారని చెప్పారు. ఆయనలేని లోటు సింగరేణి ఓబి కార్మికులకు తీరనిదన్నారు. బొగ్గు ముఠా కార్మికుల పక్షాననిలబడి వారి హక్కులను కాపాడటంలో క్రియాశీలక పాత్ర పోషించారని అన్నారు. జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లుమాట్లాడుతూ పోరాట పటిమను గుర్తు చేశారు. రామానుజవరం మాజీ సర్పంచ్ బాడిస సతీష్ అధ్యక్షతన జరిగినసంతాప సభలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, కాంగ్రెస్ మండలాధ్యక్షులు పిర్నాకి నవీన్,బిఆర్ఎస్ మాజీ జెడ్పిటిసి పోశం నర్సింహారావు, టిడిపి నాయకులు వాసిరెడ్డి చలపతి రావు, వట్టం నారాయణ, సిపిఐనాయకులు ముత్యాల విశ్వనాథం, ముత్యాల విశ్వనాథం, మిర్యాల రంగయ్య, మున్నా లక్ష్మీ కుమారి, కె సారయ్య, సరెడ్డి పుల్లారెడ్డి, కల్లూరి వెంకటేశ్వరరావు, నరాటి ప్రసాద్, ఎస్ డి సలీం, కామటం వెంకటేశ్వరావు, వీశం శెట్టి పూర్ణచంద్రరావు, ఫేహీం, అడుసుమల్లి సాయిబాబు, డి.శంకర్, రావులపల్లి రవి, దుర్గ్యాల సుధాకర్, కిలిమి ఎల్లారెడ్డి, జక్కుల రాజాబాబు, వై రాంగోపాల్, జంగం మోహన్ రావు, సుధాకర్, శ్రీనివాస్, వీరభద్రం, సిద్దెల హుస్సేన్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల దీర్ఘకాలిక సమస్యల పై నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేసిన ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్.





**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఆగస్టు 7 /అక్షరం న్యూస్ -**

: సింగరేణి సంస్థలోని 11 ఏరియాలలో సింగరేణి కార్మికుల దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పై అధినాయకత్వం పిలుపుమేరకు మైన్స్, ఓపెన్ కాస్ట్ మరియు డిపార్ట్మెంట్లలో ఉద్యోగులందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. సింగరేణి సంస్థలోని 11 ఏరియాలలో సింగరేణి కార్మికుల దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పై ఐఎన్టి యుసి సెక్రటరీ జనరల్ శ్రీ జనక్ ప్రసాద్ ఆదేశానుసారం, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ సూచన మేరకు, సత్తుపల్లి లోని జే.వి.ఆర్, ఓపెన్ కాస్ట్,కిష్టారం ఓపెన్ కాస్ట్, మరియు సత్తుపల్లి, సి.హెచ్.పి, పి.వి.కే, 5 షాఫ్ట్ మైన్, జీ.కే, ఓపెన్ కాస్ట్, మరియు డిపార్ట్మెంట్లలు ఏరియా వర్క్ షాప్, ఆర్.సి.హెచ్.పి, సివిల్, ఎస్.ఎన్.పి.సి, జి.వి.టి.సి, జి.ఎం ఆఫీస్, మైన్స్ రెస్క్యూ స్టేషన్, తో సహా ఏరియా లో ఉన్న ఆల్ హెచ్.ఓ.డి, లకు డిమాండ్లతో పొందుపరిచిన మెమొరండం ఐఎన్టియుసి సెంట్రల్ మరియు బ్రాంచ్, ఫిట్ కార్యదర్శి,ఆల్ కమిటీ మెంబర్స్, కార్యకర్తలు,ఉద్యోగులందరూ కలిసి మెమొరండం ఇవ్వడం జరిగింది, అలాగే ప్రతి ఉద్యోగి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేయడం జరిగింది, పి.వి.కే,5 షాఫ్ట్ లో జరిగిన కార్యక్రమంలో రజాక్, మాట్లాడుతూ 11 ఏరియాలలో కార్మికులకున్న సమస్యలను 15 డిమాండ్స్,మెమొరండంలో పొందుపరిచి హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ లకు ఇవ్వడం జరిగింది, అలాగే స్థానికంగా ఉద్యోగులకు ఉన్న సమస్యలను కూడా డిమాండ్స్ లో పొందుపరచడం జరిగింది, ముఖ్యంగా కారుణ్య నియామకాలు ప్రతినెల నిర్వహించాలి, సొంత ఇంటి పథకం కలను, నెరవేర్చేలా తగు చర్యలు తీసుకోవాలి, ఇన్కమ్ టాక్స్ మూడు నుండి నాలుగు నెలల జీతం ఇన్కమ్ టాక్స్ కట్టడంలోనే సరిపోతుంది, పెర్క్స్ మీద ఇన్కమ్ టాక్స్ మాఫీ చేయాలి, భూగర్భ గనులు మూతపడే అవకాశం ఉన్నందున రానున్న రోజులలో కొత్త బొగ్గు బావులని సింగరేణి సంస్థతోనే ఏర్పాటు చేయాలి, సింగరేణి సంస్థలో ఉన్న అన్ని హాస్పిటల్ నందు మెరుగైన వైద్యం చేసేందుకు స్పెషలిస్ట్ వైద్యులను ఏర్పాటు చేయాలి, అన్ని ఏరియాలలో ఉన్న హాస్పిటల్ లను అప్ గ్రేడ్ చేయాలి, హాస్పిటల్స్ నందు నాణ్యమైన మందులు అందుబాటులో ఉండేటట్టు చేయాలి, మెరుగైన క్యాడర్ స్కీమ్ ని విధానాన్ని ప్రవేశపెట్టి, నూతన ప్రమోషన్ పాలసీ ప్రవేశపెట్టాలి,ఎన్నో రోజులుగా ఊరిస్తున్న ఉద్యోగుల మారు పేర్ల సమస్యను త్వరగా పరిష్కరించాలి, 2024-25 సం"లాభాల వాటా వెంటనే ప్రకటించి, 35% శాతం బోనస్ ఉద్యోగులకు త్వరగా ఇచ్చే విధంగా చూడాలి, విజిలెన్స్ లో ఉన్న పెండింగ్ కేసులన్నీ త్వరగా పూర్తి చేయాలి, వివిధ కారణాల వల్ల ఉద్యోగాలు కోల్పోయిన వారికి మరో అవకాశం కల్పించాలి, మహిళా ఉద్యోగులకు టాయిలెట్స్ మరియు రెస్ట్ రూమ్ లో ఏర్పాటు చేయాలి, పైన పేర్కొన్న వివిధ డిమాండ్లను త్వరగా పరిష్కరించాలని డిమాండ్ చేయడమైనది, ఈ కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజు, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ భూటిక రాజేశ్వరరావు, ట్రెజరర్ భీముడు, సెంట్రల్ మరియు బ్రాంచ్ సెక్రటరీలు మేంగాని అశోక్, తీగల క్రాంతి కుమార్,కాసర్ల సమ్మయ్య, పోశం శ్రీనివాస్, విప్లవ్,ఫిట్ కార్యదర్శిలు చిలక రాజయ్య, ఎన్.రామారావు, గోపు కుమారస్వామి, ఎండి సత్తార్ పాష,ఈ.మోహన్ రెడ్డి,జి.బాలాజీ, పి. నాగేశ్వరరావు,కే.నట్రాజ్,డి.శంకర్ బాబు, మల్లికార్జున్, సిహెచ్ సాగర్, కిషోర్, బొద్దుల రవీందర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సంఘవిర ఐమన్స్, బొజ్జ వెంకటస్వామి, కృష్ణ, సాగర్, చందులాల్, జయరాజ్, ఉమేష్, కే కుమార్, జయరాం, హనోక్ రాజ్, రమేష్, వీరభద్రం, సీతారాముడు, త్రిపాటి, భాను కమల్, విజయ్, లెనిన్ బాబు, ప్రసాద్, ఉమర్, కిషోర్, కృష్ణ, నాగుల శంకర్, సంపత్, కే నాగేశ్వరరావు, నజీర్, నవీన్, అన్వర్, హామీద్, వెంకట్ స్వామి, రాజశేఖర్, రెడ్డి, ఈశ్వర్, కాజా పాషా, కొప్పుల కుమార్, సలీం, సందీప్, ప్రభాకర్, నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు, డీలర్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# నేత కార్మిక సంఘం అధ్యక్షులు ఉడుత రాజేశం కి సన్మానము

**-రాజేశంని సన్మానించిన బిజెపి నాయకులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి**



**చొప్పదండి /కరీంనగర్,ఆగస్టు 07 (అక్షరం న్యూస్)**

నేత కార్మిక సంఘం అధ్యక్షులు ఉడుత రాజేశం ను బిజెపి నాయకులు, బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి సన్మానించారు.స్వదేశీ ఉద్యమ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ఖాదీ చేనేత వస్త్రాలనువీలైనంత వాడుతూ చేనేత కళాకారులను ప్రోత్సహించాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు, చొప్పదండి మండల ఎంపిటిసి ఫోరం మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. చొప్పదండి మండలం రాగంపేట గ్రామంలో చేనేత కార్మిక సంఘం సామాజిక భవనంలో జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాజేశంని సన్మానించారు.

# గాంధీ నగర్ అంగన్వాడీ కేంద్రంలో తల్లి పాల వారోత్సవములు



**చొప్పదండి/ కరీంనగర్,ఆగస్టు 07 (అక్షరం న్యూస్ )**

చొప్పదండి పట్టణంలోని గాందీనగర్ 5 వ అంగన్వాడీ కేంద్రంలో గురువారం రోజున తల్లి పాల వారోత్సవములు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది గర్భిణీలకు,, తల్లులకి తల్లి పాల ప్రాముఖ్యత గురించి వివరించారు. అలాగే తల్లి పాల ప్రాముఖ్యత గూర్చి వారికి అవగాహనా కల్పించారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది జీ. శ్రీదేవి,హెల్త్ సూపర్ వైజర్ వెంకటస్వామి,ఆశా కార్యకర్తలు వనజ, పద్మ,అంగన్వాడీ టీచర్ దేవమణి, ఆయా లక్ష్మి, తల్లులు, గర్భిణీలు పాల్గొన్నారు.

# మీసేవ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్



**ఇల్లందు ఆగస్టు 07 (అక్షరం న్యూస్)**

ఇల్లందు పట్టణంలోని మీ -సేవ కేంద్రాలలో ప్రజలకు అందుతున్న సేవల నాణ్యతను పరిశీలించేందుకు గురువారం అదనపు జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీ లో జిల్లా ఈ డిస్టిక్ మేనేజర్ సైదేశ్వర రావు , తెలంగాణ గ్రీవెన్స్ అండ్ ట్రాన్సాక్షన్ సిస్టమ్ (టిజిటిఎస్) జిల్లా మేనేజర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ప్రాథమికంగా మీ-సేవ కేంద్రాలలో నిర్వహణ, శుభ్రత, సాంకేతిక వసతులు, సిబ్బంది ప్రవర్తన, సేవల వేగం వంటి అంశాలను తనిఖీ చేశారు. కేంద్రానికి వచ్చిన ప్రజలు చేస్తున్న దరఖాస్తులు ముఖ్యంగా ఆదాయ ధ్రువపత్రాలు, మౌలిక వృత్తి ధ్రువపత్రాలు, రేషన్ కార్డులు, జనన,మరణ ధ్రువపత్రాలు, వృద్ధాప్య పెన్షన్లకు సంబంధించిన దరఖాస్తులు వాటి స్థితిని వివరంగా పరిశీలించారు. పెండింగ్లో ఉన్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఎందుకు ఆ దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయి..? అని అడిగి తెలుసుకుని, తక్షణమే పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మీ-సేవ ఆపరేటర్లు ప్రభుత్వం నిర్ణయించిన ప్రామాణిక ధరల ప్రకారమే ఫీజులు వసూలు చేయాలని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అధిక రుసుములు వసూలు చేయరాదని, అలా చేస్తే కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ప్రజలను మోసగించకుండా పారదర్శకతతో పనిచేయాలనీ, ప్రతి వినియోగదారుని పట్ల మర్యాదగా వ్యవహరించాలని తెలిపారు. అదనపు కలెక్టర్ పర్యటనలో భాగంగా కేంద్రాలలో వున్న సూచిక బోర్డులు, సేవల జాబితా, సేవలకు సంబంధించి రుసుముల వివరాలు స్పష్టంగా ప్రదర్శించబడుతున్నాయా లేదానేది కూడా తనిఖీ చేశారు. ప్రజలకు సేవలపై అవగాహన కల్పించే విధంగా వివిధ సేవలకు సంబంధించిన రుసుముల వివరాలు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సేవలు అందుబాటులో ఉండటం మాత్రమే కాదు, ప్రజలకు అవి వేగవంతంగా, పారదర్శకంగా, నాణ్యంగా అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. దీనిలో భాగంగా మి-సేవ కేంద్రాల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తాం అన్నారు. ప్రజల ఫిర్యాదులను జాగ్రత్తగా పరిశీలించి, వేగంగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని తెలిపారు.

# బహుళార్థ సాధక మార్కెటింగ్ కేంద్రాలతో ఎలాంటి ప్రయోజనం చేకూరుతుంది..?

**తెలంగాణలో ఈ కేంద్రాలు దీర్ఘకాలింగా పనిచేసేందుకు తీసుకుంటున్న చర్యలు ఏంటి..?**
**లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి**
**లిఖితపూర్వక సమాధానమిచ్చిన కేంద్ర మంత్రి దుర్గాదాస్ ఉయికె**



**ఖమ్మం ఆగస్టు 07 (అక్షరం న్యూస్)**

నూతనంగా 100 గిరిజన బహుళార్థ సాధక మార్కెటింగ్ కేంద్రాల స్థాపన ద్వారా గిరిజన వర్గాలకు ఆర్థికంగా ప్రయోజనం చేకూర్చేందుకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి గురువారం లోక్ సభలో ప్రశ్నించారు. తెలంగాణలో ఈ కేంద్రాలు దీర్ఘకాలికంగా పనిచేసేందుకు అనుసరిస్తున్న ప్రణాళిక ఏంటని అడిగారు. దీనికి కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ సహాయ మంత్రి దుర్గాదాస్ ఊయికె లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.

**గిరిజన వర్గాల సామాజిక, ఆర్థిక అభివృద్ధి కోసం**

గిరిజన బహుళార్థ సాధక మార్కెటింగ్ కేంద్రా( టిఎంఎంసీ)లు ఆచరణలోకి తెచ్చినట్లు కేంద్ర సహాయ మంత్రి తెలిపారు. గిరిజనుల ఉత్పత్తుల విక్రయానికి..మంచి మార్కెటింగ్ కేంద్రంగా ఉండాలని యోచిస్తున్నట్లు తెలిపారు. పంట కోత తర్వాత ఉత్పత్తి నష్టాలను తగ్గించడం, స్థానికంగా లభించే ఉత్పత్తుల వినియోగాన్ని ప్రోత్సహించడం, గిరిజన ఉత్పత్తిదారులకు సమిష్టి మార్కెటింగ్, రైతుల మధ్య మంచి సంబంధాలను ప్రోత్సహిస్తూ నూతన అవకాశాలను కల్పించడం లక్ష్యమని తెలిపారు. మార్కెట్ లింకేజీల ఏర్పాటు ద్వారా తెలంగాణతో సహా ఇలా ముందుకు గిరిజన ఉత్పత్తులకు మెరుగైన ధరలు లభించేలా చూస్తామని కేంద్ర సహాయ మంత్రి తెలిపారు. తెలంగాణతో సహా అన్ని రాష్ట్రాల్లో.. అక్కడి ప్రభుత్వాల సహకారం తీసుకుంటూ దీర్ఘకాలికంగా ప్రభావవంతంగా పనిచేసేలా.. ప్రణాళికతో గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ముందుకు వెళుతున్నట్లు వివరించారు.

# ఆగస్టు 15 నాటికి రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల పరిష్కారానికి కృషి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**సాదా బైనామా దరఖాస్తులకు నోటీసులు జారీ చేయాలి**
**ప్రతి మండలంలో 10 శాతం దరఖాస్తులను ర్యాండంగా చెక్ చేస్తాం**
**కలెక్టరేట్ నుంచి రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల పరిష్కారంపై మండల తహశీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన జిల్లా కలెక్టర్**




**ఖమ్మం ఆగష్టు 07 (అక్షరం న్యూస్)**

ఆగస్టు 15 నాటికి రెవెన్యూ సదస్సుల క్రింద వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి గురువారం రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తహసీల్దార్లు, సంబంధిత రెవెన్యూ అధికారులతో సమీక్షించారు.

రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల ప్రస్తుత స్థితిగతులు, ఎన్ని దరఖాస్తుల పరిశీలన జరిగింది, ఆగస్టు 15 నాటికి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యల గురించి మండలాల వారీగా కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్లో ప్రజల నుంచి 75 వేల దరఖాస్తులు వచ్చాయని, వీటిలో సాదా బైనామా కు సంబంధించి ఉన్న 49 వేల దరఖాస్తులకు వెంటనే నోటీసులు జారీ చేయాలని అన్నారు. సాదా బైనామా మినహాయించి పెండింగ్ ఉన్న దరఖాస్తులను మండలాల వారీగా ప్రస్తుత స్థితిగతులపై నివేదిక అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి దరఖాస్తు సంబంధించి నోటిసుల జారీ పూర్తి చేయాలని, రోజూ మండల స్థాయిలో కొన్ని దరఖాస్తుల పరిష్కారం పూర్తి చేయడం లక్ష్యంగా పెట్టుకోవాలని, ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆగస్టు 15 నాటికి రెవెన్యూ సదస్సు దరఖాస్తుల పరిష్కారం చేయడంలో మంచి పురోగతి సాధించాలని అన్నారు. భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను తిరస్కరించే నేపథ్యంలో దానికి గల కారణాలను స్పష్టంగా తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. దరఖాస్తులను వేగంగా పరిష్కారం చేయాలనే ఉద్దేశంతో ఎక్కడా తప్పులు జరగడానికి వీలు లేదని అన్నారు. ప్రతి మండలంలో 10 శాతం దరఖాస్తులను జిల్లా స్థాయిలో ర్యాండమ్ గా చెక్ చేయడం జరుగుతుందని, భూ భారతి చట్టం నిబంధనలు పాటించని పక్షంలో చర్యలు ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు. భూ భారతి దరఖాస్తులు పరిష్కారం అయ్యే వరకు రెవెన్యూ సిబ్బంది సెలవులు తీసుకోరాదని, ప్రతిరోజు రెవెన్యూ సదస్సులు దరఖాస్తుల పరిష్కారంలో పురోగతి ఉండాలని, ఈ వివరాలు రోజు నోటిఫై చేసిన నమునాలో రిపోర్ట్ చేయాలని అన్నారు.డివిజన్ పరిధిలో వెనకబడిన మండలాలపై రెవెన్యూ డివిజన్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రతి రోజు మండల తహసిల్దార్ లతో సమీక్షించుకుంటూ రెవెన్యూ సదస్సు దరఖాస్తుల పరిష్కారంలో పురోగతి ఉండేలా చూడాలని అన్నారు. సాదా బైనామా దరఖాస్తులలో ముందు నోటీసులు జారీ చేయాలని, అనంతరం నిబంధనల ప్రకారం భూ భారతి చట్టం, సాదా బైనామా గైడ్ లైన్స్ ప్రకారం అర్హత ఉన్న దరఖాస్తులు పక్కన పెట్టుకోవాలని, హై కోర్టు నుంచి ఉత్తర్వులు వచ్చిన తర్వాత ప్రభుత్వ ఆదేశాల మేరకు సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారానికి ఆస్కారం ఉంటుందని అన్నారు. అంతకుముందు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పై అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తహశీల్దార్లతో సమీక్షిస్తూ స్థానిక ఎమ్మెల్యే, మంత్రులు, డిప్యూటీ సీఎం ల సమయం తీసుకొని పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీకి చర్యలు తీసుకోవాలని అన్నారు. లబ్దిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను




ర్యాండమైజేషన్ పద్ధతిలో కేటాయింపు చేయాలని అన్నారు. వివిధ దశలలో పురోగతిలో ఉన్న 655 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఏన్కూరు లో 40 ఇండ్లను లబ్ధిదారులు ఆక్రమించారని, దీనిపై నివేదిక అందించాలని తహశీల్దార్ ను అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఇండిపెండెంట్ గా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పెండింగ్ పనులు ఇందిరమ్మ ఇండ్ల తరహాలో లబ్దిదారుల ద్వారా పూర్తి చేయాలని, ఆసక్తి అర్హత గల లబ్ధిదారులను వారం రోజులలో ఎంపిక చేయాలని ఆదేశించారు. ఈ వీడియో సమావేశంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, జిల్లాలోని తహశీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జల్ జీవన్ మిషన్ స్కీం పర్యవేక్షణ పట్ల శ్రద్ధ వహించాలి

**కేంద్ర జల్ జీవన్ మిషన్ అదనపు కార్యదర్శి కమల్ కిషోర్ సోన్**
**దిశ సమావేశాలు రెగ్యులర్ గా నిర్వహించాలి**
**జల్ జీవన్ మిషన్ పై తెలంగాణ, ఝార?ండ్, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాల జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన కేంద్ర జల్ జీవన్ మిషన్ అదనపు కార్యదర్శి కమల్ కిషోర్ సోన్**



**ఖమ్మం ఆగష్టు 07 (అక్షరం న్యూస్)**

జల్ జీవన్ మిషన్ పథకం క్రింద సృష్టించిన మౌళిక వసతుల కల్పన పనుల పురోగతి నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కేంద్ర జల్ జీవన్ మిషన్ అదనపు కార్యదర్శి కమల్ కిషోర్ సోన్ అన్నారు. జల్ జీవన్ మిషన్ పై తెలంగాణ, ఝార?ండ్, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాల కలెక్టర్లతో గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కేంద్ర జల్ జీవన్ మిషన్ అదనపు కార్యదర్శి కమల్ కిషోర్ సోన్ మాట్లాడుతూలి జల్ జీవన్ మిషన్, స్వచ్ఛ భారత్ మిషన్ పథకాలను పర్యవేక్షించేందుకు డాష్ బోర్డు ఏర్పాటు చేయడం జరిగిందని, దీనికి సంబంధించిన లాగిన్ వివరాలను జిల్లా కలెక్టర్లు తీసుకుని వారి పరిధిలోని పనులను పకడ్బందీగా పర్యవేక్షించాలని అన్నారు. దిశ సమావేశాలు రెగ్యులర్ గా నిర్వహించి జల్ జీవన్ మిషన్, స్వచ్ఛ భారత్ మిషన్ పై సమీక్షలు నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశాల మినెట్స్ కాపీలను ఆన్ లైన్ పోర్టల్ లో నమోదు చేయాలని అన్నారు. త్రాగునీటి సరఫరా సోర్స్ బలోపేతం, సంరక్షణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలకు త్రాగు నీటి సరఫరా వివరాలను అప్ డేట్ చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లా కలెక్టర్, జెడ్పీ సీఈఓ, ఈఈ మిషన్ భగీరథ లాగిన్ క్రియేట్ చేయడం జరిగిందని, గతి శక్తి క్రింద 2,571 కి.మీ. పనులు పూర్తి చేశామని అన్నారు. దిశ సమావేశాలు రెగ్యులర్ గా జరుగుతున్నాయని అన్నారు. త్రాగు నీటి బల్క్ సరఫరా పనులు పూర్తి అయ్యాయని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలో త్రాగు నీటి సరఫరా పనులు కాకపోతే కొత్తగా మంజూరు చేసేందుకు అవకాశం పరిశీలించాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులతో మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు, ఆదర్శ పాఠశాలలో, అంగన్వాడీ కేంద్రాల్లో త్రాగునీటికి సంబంధించి ఎటువంటి పెండింగ్ పనులు ఉన్నా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఎస్ఇ శేఖర్ రెడ్డి, ఇఇ పుష్పలత, వాణిశ్రీ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాను పర్యాటకంలో ఉన్నతంగా తీర్చిదిద్దాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**రోప్ వే ఏర్పాటుతో ఖమ్మం ఖిల్లాకు పూర్వ వైభవం**
**ఖమ్మం ఖిల్లా, జాఫర్ బావి, నేలకొండపల్లి బౌద్ధ స్తూపాన్ని క్షేత్ర స్థాయిలో సందర్శించి పర్యాటక అభివృద్ధి పనుల పరిశీలన చేసిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం ఆగష్టు 07 (అక్షరం న్యూస్)**

ఖమ్మం జిల్లాను పర్యాటకంలో ఉన్నతంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం ఖమ్మం ఖిల్లా, జాఫర్ బావి నేలకొండపల్లి లోని బౌద్ధ స్థూపాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో సందర్శించి చేపట్టాల్సిన పర్యాటక పనులను గురించి పరిశీలన చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం ఖిల్లా మంచి పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. రూ. 29 కోట్ల వ్యయంతో చేపడుతున్న ఖమ్మం ఖిల్లా రోప్ వే నిర్మాణానికి చర్యలు వేగవంతం చేయాలన్నారు. ఇట్టి నిధులలో రూ. 15 కోట్లు ఖమ్మం నగరపాలక సంస్థ, రూ. 14 కోట్లు టిజియుఐడిసి సమకూర్చుతున్నట్లు తెలిపారు. రోప్ వే నిర్మాణానికి స్థల సేకరణ పూర్తి చేసినట్లు, వారం రోజుల్లో పనులు ప్రారంభించాలని కలెక్టర్ అన్నారు. కలకత్తా కు చెందిన కన్వేయర్ అండ్ రోప్ వే సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్మాణ పనులు చేయనున్నట్లు తెలిపారు. జాఫర్ బావి, ఖిల్లా అభివృద్దితో ఖమ్మం పర్యాటక పాంతంగా మారుతుందని అన్నారు. తలపెట్టిన పునరుద్ధరణ పనులు, సుందరీకరణ చేసే ప్రాంతాలతో పర్యాటకులకు ఆహ్లాదకరమైన వాతావరణం లభిస్తుందని తెలిపారు. నేలకొండపల్లి బౌద్ధ స్థూపాన్ని మంత్రివర్యుల ఆదేశాల మేరకు అంతర్జాతీయ ప్రమాణాలతో గొప్ప పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్దనున్నట్లు కలెక్టర్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, బుద్ధవనం ప్రాజెక్ట్ ప్రత్యేక అధికారి మల్లెపల్లి లక్ష్మయ్యతో కలిసి బౌద్ధస్తూపాన్ని సందర్శించారు. చేపట్టిన పనులు, చేపట్టాల్సిన పనుల విషయమై క్షేత్ర స్థాయి పరిశీలన చేశారు. ఇప్పటికే రూ. 2.5 కోట్ల నిధులు మంజూరయ్యాయన్నారు. పర్యాటకుల బసకు విడిది కేంద్రం నిర్మాణం చేసినట్లు తెలిపారు. మ్యూజియం, బౌద్ధ మెడిటేషన్ హాల్, బుద్ధుని జీవిత చరిత్ర తెలిపే శిల్పాలు, మంచి ప్రవేశ ద్వారం డిజైన్ చేయాలన్నారు. మౌళిక వసతుల కల్పన చేయాలన్నారు. రెస్టారెంట్, కన్వెన్షన్ సెంటర్, థీమ్ పార్క్, బాలసముద్రం చెరువులో బోటింగ్ ఏర్పాటుకు ప్రణాళిక చేయాలన్నారు. బౌద్ధ స్థూపానికి బాల సముద్రం చెరువును అనుసంధానం చేసి, అభివృద్ధి చేస్తే ఎక్కువ మంది పర్యాటకులను ఆకర్షించవచ్చున్నారు. ప్రతి కట్టడం బౌద్ధ శైలిని పోలి ఉండేలా చూడాలన్నారు. బౌద్ధ స్థూపం వద్ద ఉన్న స్థలంలో గ్రీనరీతో పాటు, ఎక్కడెక్కడ ఎటువంటి నిర్మాణం చేపట్టాలో మ్యాపు సిద్ధం చేయాలన్నారు. నిర్వహణ, పరిశుభ్రత, రక్షణ చర్యలకు ప్రణాళిక చేయాలన్నారు. హెరిటేజ్ కన్సల్టెంట్ ని సంప్రదించి, బుద్ధవనానికి దీటుగా బౌద్ధస్తూపాన్ని అభివృద్ధి చేయాలన్నారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, జిల్లా పర్యాటక అభివృద్ధి అధికారి సుమన్





వెంకటేశ్వర్లు, పర్యాటక శాఖ డిఇ రామకృష్ణ, ఎన్ఎస్ఎస్ అసోసియేట్ చీఫ్ కన్సల్టెంట్ వెంకటేష్, అధికారులు, తదితరులు ఉన్నారు.

# సత్తుపల్లిలో ఐఎన్టీయూసీ నల్ల బ్యాడ్జి లతో నిరసన

**సమస్యల పరిష్కారానికి ఐఎన్టీయూసీ వినతి పత్రం**









**ఖమ్మం ఆగష్టు 07 (అక్షరం న్యూస్)**

స్థానిక సత్తుపల్లి పట్టణంలో సింగరేణి ఉద్యోగులు సుదీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలపై ఐఎన్టీయుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ సూచనతో గురువారం జే.వి.ఆర్ ఓసి , కిష్టారం ఓసి , జే.వి.ఆర్ సి.హెచ్.పి లలో సత్తుపల్లి బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్ , ఐఎన్టియూసి ఫిట్ కార్యదర్శిలు రామారావు , బాలాజీ , నాగేశ్వరరావు ల ఆధ్వర్యంలో ఉద్యోగులందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేస్తూ ఉద్యోగుల పలు సమస్యలు పరిష్కరించాలని యాజమాన్యానికి వినతి పత్రం అందజేశారు. ఉద్యోగుల ప్రధాన సమస్యలపై బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ మాట్లాడుతూ ఉద్యోగులకు ప్లేడే ఎన్ -1 , 50% పీహెచ్డీల ఎత్తివేత , మెడికల్ బోర్డు పునరుద్ధరణ , సొంత ఇంటి కల , 35 % లాభల వాటా , నూతన బొగ్గు గనులు , పెర్క్స్ పై ఆదాయ పన్ను రాయితీ , మారు పేర్ల మార్పు , ప్రమోషన్ పాలసీలు , ట్రాన్స్ఫర్ పాలసీ పునరుద్ధరణ లాంటి సమస్యల పరిష్కారానికి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో ఐఎన్టీయూసీ కార్మికుల పక్షాన నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటుందని తెలియజేశారు. ఐఎన్టీయూసీ యూనియన్ సంస్థ పరిరక్షణ , కార్మికుల సంక్షేమం , కార్మికుల ఆర్థిక ప్రయోజనాలను కాపాడే విషయంలో , నూతన హక్కుల సాధనలో ఎల్లపుడు కార్మికుల పక్షాన పోరాటం చేస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అశ్వక్ , విశ్వేశ్వరరావు , కోటి , సురేష్ , ఐ.వి రెడ్డి , చంద్రమౌళి , రత్నాకర్ , రఫీ , కిషన్ రావు , రషీద్ , బాలు , పొట్టి కిరణ్ , చంద్రశేఖర్ , వెంకటస్వామి , మురళి , రాజశేఖర్ , కట్ట కృష్ణ , సదానందం , ఏ.రాజేశ్వరరావు , అప్రోచ్ , గుత్తుల నవీన్ , డి.శ్రీనివాస్ , రాజశేఖర్ , జితేందర్ రెడ్డి , యాకూబ్ , నజీర్ , హమీద్ , హనుమంతు , చంద్రగిరి మోహన్ , ఎర్రబెల్లి ఈశ్వర్ , ఈర్ల నగేష్ , దొడ్డపల్లి రమేష్ , బండి రామకృష్ణ , రావుల చంద్రశేఖర్ , గుండె రమేష్ , సంతోష్ , కాల్ మధు , వేణు , భవాని శంకర్ , ఉపేందర్ , అశోక్ , తుమ్మూరు నాగయ్య , దామోదర్ , వెంకట్ రెడ్డి , శ్రీనివాస్ , మహేష్ , ఎల్లం కోరి , సతీష్ రెడ్డి , వినోద్ , అక్బర్ , బాషా , గుడిపల్లి శ్రీనివాస్ , ఆకుల వెంకటేశ్వర్లు , కొమురయ్య , పిచ్చయ్య , ఈ.శ్రీనివాస్ , చంద్రశేఖర్ ఇతర ముఖ్య నాయకులు , కార్యకర్తలు , ఉద్యోగులు పాల్గొన్నారు

# చేనేత రంగం బలోపేతానికి ప్రభుత్వం కృషి

## అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

**ఖమ్మం ఆగష్టు 07 (అక్షరం న్యూస్)**

చేనేత రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు. జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం నిర్వహించిన వేడుకలలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ చేనేత కార్మికులు ఉన్న ప్రాంతంలో తాను చిన్న తనం ఉండడం జరిగిందని, మగ్గం వేయాలంటే చాలా ఓపిక ఉండాలని అన్నారు. రాష్ట్రంలో గద్వాల, నారాయణ పేట, సిరిసిల్ల వంటి ప్రాంతాల్లో మంచి నైపుణ్యత కలిగిన చేనేత కార్మికులు ఉన్నారని, సిరిసిల్ల ప్రాంతంలో అగ్గిపెట్టలో పట్టే చీర తయారు చేసే నాణ్యత గల చేనేత కార్మికులు కూడా ఉన్నారని అన్నారు. మన ముందుతరాలకు కూడా చేనేత వృత్తి పట్ల ఆకర్షితులయ్యేలా చూడాలని, మారుతున్న కాలాన్ని బట్టి సాంకేతికతను అంది పుచ్చుకోవాలని అన్నారు. చేనేత రంగాన్ని బలోపేతం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని అన్నారు. చేనేత రంగం కార్మికులకు సహాయం చేసేందుకు ప్రభుత్వం తెలంగాణ నేతన్న పొదుపు పథకం, తెలంగాణ నేతన్న భద్రత పథకం, తెలంగాణ నేతన్న భరోసా పథకం, తెలంగాణ నేతన్న రుణమాఫీ పథకం వంటి వివిధ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. చేనేత రంగం చెందిన వారికి శిక్షణ అందించి మరింత మెరుగైన ఆదాయం సంపాదించుకునేలా ప్రోత్సహిస్తున్నామని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా చేనేత రంగం ఉందని, ఇది ఒక రకమైన కళ అని అన్నారు. చేనేత చీరలకు మంచి డిమాండ్ ఉంటుందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను వినియోగించుకుంటూ చేనేత కార్మికులు ఆర్థికంగా ఎదగాలని అదనపు కలెక్టర్ సూచించారు. అనంతరం చేనేత కార్మికులకు, నేతన్నలను, చేనేత దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులను అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి శాలువాలతో సత్కరించి, మెమోంటోలు అందజేశారు. ఈ సమావేశంలో చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు యం .విజయలక్ష్మీ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609